చంద్రశేఖర ఫిలిమ్స్

మూగజీవులు

కథ-మాటలు, నిర్మాణం, దర్శకత్వం: జి. వరలక్ష్మి



సుచిత్ర మాసపత్రిక

బకింగ్ హాంపేట పోస్టు
విజయవాడ-2

విడిప్రతి వెల
80 పైసలు

ఏడాది చందా
9-50 రూపాయలు

సంపుటి 5
అక్టోబరు 1967
సంచిక 10

మేనేజింగ్ ఎడిటర్
వి. వి. రాఘవయ్య

ముఖచిత్రం :
లలిత శివజ్యోతి ఫిలింస్ వారి
"రహస్యం" లో
నాగేశ్వరరావు, బి. సరోజాదేవి

ఉత్తరాలు

ఆగస్టు సంచికలో 'స్థానభ్రంశం' కథ ఎంతో బాగుంది. కమలాకాంత్ గారిని అభినందిస్తున్నాను. మధురాంతకం రాజారాం గారి 'మేలు చేసినవాడు' కూడా హృదయంగమంగా వుంది.

వెంకట్ & పోతూరి వెంకట రమణ,
నిజామాబాద్.

'కిశోరప్రాయం' సీరియల్ రచన చక్కగా వుంది. రచయిత్రికి నా అభినందనలు.

—డి. విశ్వనాథరావు, భద్రాచలం

సెప్టెంబరు సంచిక జ్యోతి చాల ఆకర్షణీయంగా వుంది. 'తుమ్మముల్లు', 'ప్రియదర్శిని' కథలు మమ్మల్ని అమితంగా ఆకర్షించాయి. రెండవ బహుమతి పొందిన 'మల్లి నవ్వు' కథ చాల బాగుంది. రచయిత(త్రు)లకు మా కృతజ్ఞతాభినందనలు.

— చల్లా శేషు, సాంబశివరావు,
[illegible]

ఆగస్టు మాసపత్రికలో 'ఋణవిముక్తుడు' కథ చాల బాగుంది. రచయిత జి. విజయకుమార్ గారికి నా ధన్యవాదాలు తెలుపగలరు.

—దావులూరి లక్ష్మణకుమార్, ఖమ్మం

ఆగస్టు 'జ్యోతి'లో 'మరపురాని మనుషులు' చాలా హాయిగా నున్నది. ఇంకా 'పనికిరాని పరిజ్ఞానం', 'ఋణవిముక్తుడు' కథలు చాలా బాగున్నాయి.

— పి. ఆనందరెడ్డి, చిన్నగొట్టిగల్లు

సెప్టెంబరు 'జ్యోతి' చాలా ఆకర్షణీయంగా ఉంది. ముఖ్యంగా 'ప్రియదర్శిని' కథ చాలా బాగుంది. సత్యస్వామిగారు వ్రాసిన బడేగులాం అలీఖాన్‌పై 'రాగరంజని' ఈ నెల జ్యోతిలో విందు వంటిది.

బొప్పుడాల సుదర్శనరావు, నెల్లిపర్తి

ఈ నెల జ్యోతిలో మీరు ప్రచురించిన కథలన్నింటిలో 'కళాఖండం' అద్భుతంగా వుంది. శిల్పి స్థితి, చిత్రకారుని స్థితి చివర చివర చాలా జాలిని గొలిపింది. రచన చక్కగావుంది. విద్యార్థినులు రాసిన కథల్లో మల్లి నవ్వు చాలా బాగుంది. ఈ నెలలో ఆరంభమైన ఆనందరామం గారి సీరియల్ తృప్తిని కలిగించింది.

—ఎన్. సుగుణ, [illegible]

ఆగస్టు సంచికలో కె. వి. రామచంద్రమూర్తిగారు వ్రాసిన 'నాలో నేను' హాస్య వ్యాసము చాలా బాగున్నది.


— టి. సత్యనారాయణరావు,
మంచిర్యాల.

రాజకీయాలు

బ్రహ్మానందరెడ్డిగారు అదృష్ట వంతుడు. గాలివాటు ఆయనకు అనుకూలంగా వుంది. నీటివాలు కూడా ఆయనకే అనుకూలంగా వుంది. ఆయన పడవ కాలర్లాగా తెరచాప ఎత్తుకుని ఝామ్మని ప్రయాణం చేస్తోంది.

పడవనిండా జనం కిక్కిరిసి వున్నారు. దాన్ని బోల్తా కొట్టిద్దామని ప్రతిపక్షాలు ప్రయత్నించి చతికిల పడ్డాయి. పడవలోపల్నించి కొందరు బెజ్జాలు కొట్టడానికి చేసిన ప్రయత్నాలూ వృధా అయిపోయాయి. ఆయనకి ఇప్పటో బెంగతీరిపోయినట్టే. హాయిగా గుండెలపై చేతులు వేసుకుని నిద్రపోవచ్చు.

ప్రతిపక్షాలన్నీ కలిసి అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాయి. దానికి అనుకూలంగా 59 వోట్లు మాత్రమే పడ్డాయి. వ్యతిరేకంగా 139 వోట్లు పడ్డా... ఎట్టి మెజారిటీతో అవిశ్వాస తీర్మానం బ్రహ్మానంద రెడ్డిగారిమీద విశ్వాస తీర్మానంగా మారిపోయింది.



ముఖ్యమంత్రి

కాంగ్రెసు పార్టీలో అయోధ్య, సయోధ్య వర్గాలున్నాయి. సయోధ్య వర్గం ఈ మధ్య బ్రహ్మానందరెడ్డి వర్గానికి వ్యతిరేకంగా జిల్లాలలో పెద్ద ఎత్తున ప్రచారం సాగించింది. ముఖ్యమంత్రి గ్రూపు అక్రమాలు చేస్తున్నదంటూ విమర్శించింది. వ్యతిరేక సాక్ష్యం ప్రోగు చేయడానికి చాలా తంటాలు పడింది.

ఇదంతా చూసి, సయోధ్య వర్గాన్ని చీల

దీయడానికి ఇదే సమయం అని ప్రతిపక్షాలు భావించాయి. ప్రభుత్వాన్ని స్థాపించగలమని అవి అనుకొని వుండవుగాని, మొత్తంమీద అధికార పక్షంలో చీలికలు తీసుకురావడానికి మంచి సమయం వచ్చిందని భావించి వుంటాయి. వాటికి మంచి సాకుగా భూమిశిస్తు హెచ్చింపు బిల్లు ఒకటి దొరికింది. అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

కాని, తీరా జరిగిందేమిటంటే సయోధ్యవర్గం ఇంత హంగామా చేసి, చివరికి కిక్కురుమనకుండా తమ పార్టీ నాయకునిపై విధేయతనే ప్రకటించింది. తమకు తగినంత బలం లేదు; దక్షతగల నాయకత్వం లేదు. బయటపడి, వేరుపడి సాధించగల ఘనకార్యం లేదు; మధ్యప్రదేశ్, యు పి, హరియానాలలో మోస్తరుగా కాంగ్రెసేతర ప్రభుత్వ స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఆంధ్రప్రదేశ్‌లో ఇవాళ లేదు. అసలు సయోధ్యవర్గం కాంగ్రెసునుంచి విడిపోవాలని కోరడంలేదు కూడా. కాంగ్రెసులోనే వుండి వీలైతే అధికారంలోకి రావాలనే మాత్రమే ఆ వర్గం ఆలోచన అయివుంటుంది. బ్రహ్మానందరెడ్డి బలాన్ని చెనకడం సాధ్యం కానప్పుడు వృధాగా బయటపడడం దేనికి? అందుకే సమయం రాగానే మారు మాట్లాడకుండా సయోధ్యవర్గం బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్నే బలపరచి వూరుకుంది.

పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ, కొంతమంది ఇండిపెండెంట్లు కూడా ప్రభుత్వానికే అనుకూలంగా వోటు చేశారు. తీర్మాన ప్రతిపాదనకు చేతులెత్తిన వంతమంది కూడా తీర్మానానికి అనుకూలంగా వోటు వేయలేదు. తీర్మానం వీగిపోక ఏమవుతుంది?

బ్రహ్మానందరెడ్డిగారు అదృష్టవంతుడే కాదు; రాజకీయ చాకచక్యంలో చాణక్యుడు కూడా. అదనపు భూమిశిస్తు సమస్యమీద వ్యతిరేకత రెచ్చగొట్టదలచిన ప్రతిపక్షాలు పెద్దగా సాధించిందిలేదు. బిల్లుమీద అసెంబ్లీలో హోరాహోరీగా చర్చలు జరిగాయి. కాని, వాటిని ప్రభుత్వం గొప్ప చాతుర్యంతో ఎదుర్కొన్నది. మొదట బిల్లులో ప్రతిపాదించిన పన్నులో కొన్ని రాయితీలిచ్చి, దానిపై ప్రాతికూల్యం తీవ్రతను తగ్గించి వేయగలిగింది. మొదట అనుకున్న ప్రకారమైతే సుమారు అయిదు కోట్ల రూపాయల అదనపు రాబడి వుండేది. రాయితీలు, మినహాయింపుల మూలంగా చివరికి తమకు లభించే అదనపు ఆదాయం రెండున్నరకోట్ల రూపాయలు లేవని రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రా

ప్రకటించారు అంటే సగానికి సగం పన్ను భారాన్ని తగ్గించారన్నమాట. ప్రభుత్వం ప్రజల శ్రేయస్సును విస్మరించలేదని చాటుకోవడానికి ఇంతకంటె మంచి ఎత్తు ఏముంటుంది?

బోధన భాషల గొడవ

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా తన మానాన తన పని చేసుకుపోతుంటే అనవసరంగా మంత్రి పదవి ఇచ్చి కదిలించారని డాక్టర్ త్రిగుణసేన్ విద్యామంత్రి కాబోతూ చాలా బాధపడ్డారు. ఇప్పుడు చూస్తే, నిజమే, ఆయన్ని అనవసరంగా కదిలించారని, వైస్ ఛాన్సలర్‌గా వుండనిస్తేనే బావుండేదని అనిపిస్తుంది.

ఆయన విద్యా శాఖలోకి వచ్చి రాగానే, అంతకుముందు శ్రీ చాగ్లా విద్యామంత్రిగా అవలంబించిన విధానాన్ని ఒక్కసారిగా తలకిందులు చేశారు. విదేశాంగ మంత్రిగా వుంటున్న శ్రీ చాగ్లా మంత్రివర్గం నుంచి రాజీనామా ఇచ్చి తప్పుకునేలా చేశారు.

ఇప్పుడు సెకండరీ దశ వరకు దేశమంతటా విద్యాబోధన ప్రాంతీయ భాషలలో జరుగుతున్నది. దీన్ని విశ్వవిద్యాలయ స్థాయికి కూడా విస్తరించాలన్నది ఒక విధానం. అంటే ఇంగ్లీషును బోధనా భాషగా తొలగించి, దాని స్థానంలో ప్రాంతీయ భాషలను నిలపెట్టాలని సంకల్పం. దీనివల్ల పర భాష అయిన ఇంగ్లీషుకు స్వస్తి చెప్పడం జరుగుతుంది; రాష్ట్రాల పరిపాలన రాష్ట్ర భాషలలోను, కేంద్రం పరిపాలన అధికార భాష అయిన హిందీలోను జరగడానికి దోహదం కలుగుతుంది; ప్రాంతీయ భాషల వికాసానికి ప్రోత్సాహం కలుగుతుంది. విద్యార్థులు ఇన్ని భాషలు నేర్చుకోవలసిన అవసరం లేకుండా, మాతృ భాషలోనే ఉన్నత విద్యను నేర్చుకోవడం జరుగుతుంది. దానివల్ల వాళ్ళ విద్యాస్థాయి కూడా పెరుగుతుంది. ఇవన్నీ ఆలోచించి బోధనా భాషను మార్చాలన్న సంకల్పం విద్యావేత్తలకు, ప్రభుత్వాలకు కలిగింది.

మంచిదే. పైన పేర్కొన్నవన్నీ సత్ప్రయోజనాలే. ఈ మార్పు జరగడం అవసరమే. కాదనడానికి వీలు లేదు. ఎవరి మాతృభాషలో వారు విద్యాభ్యాసం చేయడం మంచిదే. ఎల్లకాలం ఇంగ్లీషును అట్టే పెట్టాలనడం మంచిదికాదు. నిజమే.

కాని, ఈమార్పు ఎంతవ్యవధిలో జరగాలి? అన్న విషయం దగ్గరే వచ్చినపేచీ అంతా.

ఎన్నికలకుముందు విద్యా మంత్రిగావున్న శ్రీచాగ్లా ఈమార్పు నెమ్మదిమీద జరగాలన్నారు ఇంగ్లీషును వెంటనే తొలగించడం వాంఛనీయం

కాదన్నారు తొలగిస్తే నష్టపోయేది మనమే అన్నారు

డాక్టర్ త్రిగుణసేన్ మంత్రి కావడంతో ఈ విధానం మారిపోయింది. ఇంగ్లీషు, హిందీ, ప్రాంతీయ భాష — ఈ మూడింటితో కూడిన త్రిభాషా విధానానికి స్వస్తి చెప్పారు. రెండు భాషలు నేర్చుకుంటే చాలునన్నారు. అక్కడితో ఆగక ఇంగ్లీషు స్థానంలో ప్రాంతీయ భాషలలో ఉన్నత విద్యాబోధన అయిదేళ్ళలో ప్రారంభం కావాలన్నారు. శ్రీ చాగ్లా రాజీనామా చేశాక తాను అలా అనలేదని, అసలు ప్రభుత్వం ఈ మార్పుకు వ్యవధిని నిర్ణయించలేదని ఉబాయించారు. పార్లమెంటు సభ్యులచేత, రాష్ట్రాల విద్యామంత్రులచేత బోధన మార్పుకు అనుకూలంగా నిర్ణయింప చేయించారు. తరవాత సైన్స్ శాస్త్రవేత్తలను కూడా సమావేశం చేశారు. శాస్త్రజ్ఞులు ఆయన మొహమాటానికి పూర్తిగా లొంగిపోకుండా అటూ ఇటూ కాని అభిప్రాయానికి వచ్చారు. పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలోను, సాంకేతిక విద్యలలోను ఇంగ్లీషు కొనసాగాలని, మిగతా విషయాలలో మార్పు కూడా ఎన్నాళ్ళలో జరగాలన్నది ఆయా విశ్వవిద్యాలయాలకే వదలాలని, బొంబాయి, ఢిల్లీ లాంటి పెద్ద నగరాలలో ఇంగ్లీషులో కూడా విద్యాబోధన సాగాలని అభిప్రాయాలు వెలిబుచ్చారు.

మొత్తంమీద ఈ బోధన భాష సమస్య ఒక పెద్ద గొడవగా, గందరగోళంగా తయారైంది. ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా చెబుతున్నారు. ప్రధాని ఇందిరాగాంధి త్రిభాషా విధానం వుండాల్సిందే అంటారు. విద్యామంత్రి ద్విభాషా విధానం కావాలంటారు. మార్పుకు ఎక్కువ వ్యవధి వుండాలని ఒకరు, అక్కరలేదని ఇంకొకరు.

శ్రీ చాగ్లా రాజీనామా ఇచ్చాక డాక్టర్ త్రిగుణసేన్ తాను తనకు ముందున్న గందరగోళాన్ని పరిష్కరించి నిర్దుష్ట, నిర్దిష్ట విధానాన్ని

ప్రవేశ పెట్టాలని గొప్పగా చెప్పుకుంటున్నారు నిజానికి గందరగోళం ప్రవేశపెట్టిన ఒకే వ్యక్తి ఎవరైనా వుంటే డాక్టర్ త్రిగుణసేన్ మహాశయుడే.

అయిదేళ్ళలో కాదు, పదేళ్ళలో అయినా ఇంగ్లీషును తొలగించి, ప్రాంతీయ భాషల్ని ఎలా ప్రవేశ పెడతారు? హిస్టరీలాంటి విషయాల్లో పరవాలేదుగాని, వైజ్ఞానిక, సాంకేతిక విషయాలను, ఇంజనీరింగ్, వైద్యంలాంటి వాటిని, హ్యాండర్ మేథమేటిక్స్, హైయర్ ఫిజిక్స్, కెమిస్ట్రీ లాంటి వాటిని, బయాలజీలాంటి శాస్త్రాన్ని, ఆయా శాస్త్రాన్ని ప్రాంతీయ భాషలలో బోధించడానికి తగిన స్తోమత, వసతులు మనకున్నాయా? మన భాషలు అందుకు పక్వంగా వున్నాయా? రెలెటివిటీ లాంటి— ఇంగ్లీషులోనే ఒక పట్టాన తిన్నగా కొరుకుడు పడని సిద్ధాంతాన్ని— తెలుగులో ఎలా బోధిస్తారు? ఎలా నేర్చుకుంటారు? ఇలాంటి సబ్జక్టులలో మౌలికమైన ఆలోచన, పరిశోధన ఇంగ్లీషు సహాయం లేకుండా ఎలా సాధ్యం అవుతుంది? అనేక వైజ్ఞానిక, సాంకేతిక విషయాల మీద రోజురోజుకు కొత్త గ్రంథాలు వస్తున్నాయి. కొత్త పరిశోధనా ఫలితాలు వెలువడుతున్నాయి. కొత్త సిద్ధాంతాలు ప్రకటింపబడుతున్నాయి ఇవన్నీ అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషులో లభ్యమవుతున్నాయి. వాటి నన్నిటిని మన విద్యార్థులు తెలుసుకోవడం అవసరం కదా? వాటిని పదహారు భాషలలోకి ఎప్పటికప్పుడు తర్జుమా చేయడం మన తరమా? ప్రచురించడం మనకు సాధ్యమా?

బహుశా, డాక్టర్ త్రిగుణసేన్ గారు, రాష్ట్ర విద్యామంత్రులు, ఇంకా ఇంగ్లీషు మోహాలంటుకున్న పెద్దలు మన విశ్వవిద్యాలయ విద్యార్థులు పాఠ్యపుస్తకాలు కాసినీ మాతృభాషలో చదువుకుని, పరీక్షల్లో ఇచ్చే కాసిని ప్రశ్నలకి సమాధానాలు రాసి, నూటికి నలభయ్యో యాభయ్యో మార్కులు తెచ్చుకుని డిగ్రీలు సంపాదించుకుని ఉద్యోగాల్లో చేరిపోయి, కాలక్షేపం చేస్తే సరిపోతుందనుకుంటున్నారేమో.

కాని, నిజంగా దేశాభివృద్ధిని, శ్రేయస్సును, ఔన్నత్యాన్ని కోరే వారెవ్వరు ఇందుకు ఒప్పుకోరు. విద్య పరమార్థం డిగ్రీలు పొందడం, ఉద్యోగాలు సంపాదించటం కాదు. ముఖ్యంగా సాంకేతిక విద్య, వైజ్ఞానిక శాస్త్ర విద్య పరమార్థం ఇది కాదు. ఇదే అయినట్టయితే, మనం ఎప్పటికీ వెనకబడే వుంటాము. పాశ్చాత్య దేశాలు ఎప్పటికీ ముందే వుంటాయి. పాశ్చాత్య దేశాలు ఆయా శాస్త్రాలలో సాధిం

చిన అభివృద్ధిని మనం అందుకొనడం, చేతనైతే యింకాముందుకు పోవడం మన ఆశయం కావాలి.

ఇదంతా, డాక్టర్ త్రిగుణసేన్ పథకంవల్ల జరిగే పనికాదు.

రోజు రోజుకి పెరిగిపోతున్న విజ్ఞానం ప్రాంతీయ భాషలలో ఎప్పటికప్పుడు లభ్యం అయ్యేట్టు చేయడం ఇప్పటిలో మనకు అసాధ్యం. అసలు మనకు సరియైన పారిభాషిక పదాలే లేవు. వీటిని ఇంగ్లీషునుంచి ఎరువు తెచ్చుకోవలసిందే. విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన 'థాట్'ను (ఈ ముక్కకు మాకు సరియైన తెలుగు పదం స్ఫురించకలేక, మన్నించాలి) వ్యక్తం చేయడానికి ప్రాంతీయ భాషల పదజాలం చాలదు. పదజాలాన్ని కూడా ఇంగ్లీషు నుంచి తెచ్చుకోవలసిందే. బహుశా కొన్ని క్రియముక్కలు, సర్వనామాల్లాంటివి ఏవో కొన్నిమాత్రమే ప్రాంతీయ భాషలలో వాడడం వీలవుతుంది. చివరికి ఇదంతా మణిప్రవాళ భాష పంపిణీలో తయారవుతుంది. ఈ భాషలో తయారైన పాఠ్యగ్రంథాలు, వగైరా ఏమాత్రం నిర్దుష్టంగా వుంటాయో చెప్పలేము. మూడో తరగతి పుస్తకాన్నికూడా సక్రమంగా అచ్చువేసి పంపిణీ చేయలేని మన ప్రభుత్వాలు సాంకేతిక గ్రంథాలను, వందలాది పేజీల బృహద్గ్రంథాలను అతి క్లిష్టమైన పరిభాషలో తయారు చేయించగలవా? నిన్న మొన్నటిదాకా తొమ్మిదో తరగతి పుస్తకానికి దేనికో యావత్తు ఆంధ్రదేశం నానాయాతన పడింది. ఇక ఉన్నత విద్యా పాఠ్యగ్రంథాలను ఈ ప్రభుత్వాలు ఎలా తయారు చేయిస్తాయి? అయిదేళ్లలోనా? పదేళ్లలోనా? ఏ ధైర్యంతో అవి ప్రగల్భాలు పలుకుతున్నాయో తెలియదు

ప్రభుత్వాలు వేలు పెట్టిన ప్రతిదీ భ్రష్టు పట్టిపోతున్నది అఖరికి జాతీయం చేసిన బస్సుల్నిగాని, రైళ్ళను గాని తిన్నగానడపటం కూడా మన ప్రభుత్వాలకు చేతకాని పని. అయి

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి

(17-3-1907 — 20-9-1967)



రాష్ట్ర రాజకీయాలలో మూడు దశాబ్దాలనుంచి ముఖ్యమైన పాత్ర శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారిది. 1936 నుంచి 1960 వరకు నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌గా వ్యవహరిస్తూ జిల్లా రాజకీయాలను తన గుప్పిటిలో పట్టుకుని తిరుగులేని ప్రజా నాయకత్వం చెల్లించుకున్నారు.

1960 జనవరిలో శ్రీ సంజీవయ్య మంత్రి వర్గంలో సభ్యుడుగా చేరి జూన్‌లో రాజీనామా ఇచ్చారు. 1962లో తిరిగి శ్రీ సంజీవరెడ్డి మంత్రి వర్గంలో సభ్యులై తర్వాత శ్రీ బ్రహ్మానంద రెడ్డి మంత్రి వర్గంలో కూడా సభ్యుడిగా అవసాన కాలం వరకు వున్నారు.

సెప్టెంబరు 20 వ తేదీన ఆయన మృతికి సంతాపం వెలిబుచ్చుతూ ఏ ప్రముఖుడు ప్రకటన చేసినా, అన్నిటిలో ఒకటేమాట — శ్రీ ఎ. సి. నిర్మొగమాటి అని. ఈ నిర్మొగమాటమే ఆయనను ఎప్పుడూ ఏదో వివాదంలోకి దింపేది. వివాదం లేకుండా ఆయన లేడు. శ్రీ సంజీవయ్యతో, ఆ తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డితో ఆయన విభేదాలు రాష్ట్ర కాంగ్రెసులో ఎన్నో తుఫానులకు కారణాలయ్యాయి. అయినా, ఆయన మృతివార్త వినగానే అందరు ఏకగ్రీవంగా అన్నమాట — ఆయన ఎంత నిర్మొగమాటియో అంత నిష్కల్మషుడు, సహృదయుడు. రాష్ట్ర రాజకీయాలలో ఆయన లేని లోటు ఎన్నటికీ తీరదు.

పోతోంది. వాటికి చేతనైనదల్లా, పబ్బాపుగా సాగిస్తున్నదల్లా, రాజకీయ చదరంగం మాత్రమే. అధికారాన్ని అంటి పెట్టుకోడానికి వున్న మార్గాలను అన్వేషించడం మాత్రమే. వాటి చూపు ఇప్పుడు ఉన్నత విద్యమీద పడింది. దాన్నికూడా భ్రష్టు పట్టిస్తేగాని వాటికి నిద్రపట్టదు.

ఇంకొక్క విషయం కూడా ముఖ్యమైనది వుంది. ఇంగ్లీషు ఇప్పుడు ఒకే ఒక లింక్ భాషగా వుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇంజనీరింగ్ పట్టభద్రుడైన తెలుగువాడు ఢిల్లీలోనో, మరోచోటునో ఇంజనీరింగ్ పట్టభద్రుడైన మరో భాష వాడితో సంప్రతించడానికి ఈనాడు ఇంగ్లీషు పనికి వస్తోంది. పదేళ్ళ తరవాత తెలుగులో ఇంజనీరింగ్ చదువుకున్నవాడు మరోభాషలో చదువుకున్నవాడితో ఏ భాషలో మాట్లాడతాడు? హిందీలోనా? ఏ హిందీలో? హిందీలో కూడా బోలెడు హిందీలున్నాయి! పోనీ ఏదో హిందీ నేర్చుకోవలసిందే గదా? వచ్చీరాని హిందీలో వాళ్ళిద్దరు ఏం మాట్లాడుకుంటారు? పైగా, తెలుగువాడు ఎంతబాగా హిందీ నేర్చుకున్నా హిందీ మాతృభాషగాగల వాడితో పోటీ చేయలేడుగదా? ఉద్యోగాల విషయంలో తెలుగువాడికి అన్యాయం జరగదా? అనుసంధానభాష హిందీ అయితే, హిందీ మాతృభాష అయినవారు దేశాన్ని జేబులో వేసుకోరా? తెలుగువాడు తెలుగుదేశాన్ని వదిలి మరో చోట ఉద్యోగం సంపాదించుకోడానికి వీలుంటుందా? వీలులేకపోతే, దేశ సమైక్యం, ఏక జాతీయత అనేమాటలకి మచ్చుకైనా అర్థం మిగులుతుందా?

అసలా వుంచి, హిందీ మాకు అక్కర లేదు అని తమిళనాడు వారు తెగవేసి చెబుతున్నారు. హిందీ వారు ఇంగ్లీషు వద్దంటున్నారు. కాగా, తమిళ ఇంజనీరు, హిందీ ఇంజనీరు పదేళ్ళ తరవాత, పోనీ ఇరవై ఏళ్ళ తరవాత ఏ భాషలో మాట్లాడుకుంటారు?

అయ్యా, త్రిగుణసేన్ గారూ! గందరగోళం సృష్టించటంలో తమ ప్రజ్ఞా ప్రాభవాలకు జోహార్.

□□□

రచయితల పాట్లు

ఇది రాసే ముందు చిన్న, పెద్ద రచయితలకు ఒకమనవి సవినయం గా చేసుకుంటున్నాను: ఈ రచన కేవలం వినోదం కోసమేనని, ఎవ రినీ కించ పరుద్దామనే ఉద్దేశం ఇసుమంతైనా లేదని.

రచయిత (అందులో అప్పుడప్పుడే పైకి వస్తున్న యువవర్ధిష్ణు రచయిత) మనసు ఒక్కోసారి ఎలా ఉంటుందో ఆలోచిస్తాను.

ఎవరైనా తనలో ఏదైనా ప్రత్యేకత ఉన్నప్పుడు, అది అందరిచేతా గుర్తింపబడాలని అనుకుంటాడు. సహజం! అయితే, ఎలా గుర్తింప బడాలో కొందరికి తెలియదు. రచయిత విషయంలో— ఎలా గుర్తింప బడాలి ? అనేదానికి నేను కొన్ని చిట్కాలిస్తాను.

మామూలుగా ప్రతివాడూ రైలులోనో, బస్సులోనో ప్రయాణం చేయవలసి వస్తుంది. తప్పదు. అప్పుడు నలుగురి మధ్యా కూర్చోనకా తప్పదు. సాధారణంగా రైలులోనే కొత్తకొత్త పరిచయాలు సంభవిస్తుంటాయి.

రైలులోనే అనుకోండి- కూర్చున్నా కొంతసేపటివరకూ మౌనం వహించాలి. అక్కడే [illegible] ఉన్న



సర్కిళ్ళలో సంభాషణలు ఏ రీతిగా సాగుతున్నాయో గమనించాలి. దేశ సమస్యలు, లేకపోతే కుటుంబపరిస్థితులు, ఇంకా లేకపోతే సొంతదుఃఖాలు, ఇలాంటివి విని విని సహించలేక పోతారు మీరు. ఇంత పెద్ద సాహిత్యాభిలాషి ప్రక్కనున్నాడే అని గుర్తించలేదని అపోహ పడుతుంటారు. అప్పుడు వాళ్ళ సంభాషణని చాకచక్యంగా సాహిత్యం మీదకి మళ్ళించాలి. వీలైతే (జ్ఞాపకముంటే) మీరెప్పుడో చదివిన నాలుగు పద్యాలు సందర్భానుసారంగా వాళ్ళకి వినిపించాలి.

'దేశం మరీ పాడయిపోతోందండీ' అంటారెవరో.

'ఒకపని చేయాలండీ దేశాన్ని మంచి స్థితిలో ఉంచాలంటే'

ఇలా సాగిపోతూంటుంది వాళ్ళ సంభాషణ. అప్పుడు మధ్యలో మీరు అందుకోవాలి. 'అప్పను గానండి. ఫలానా పుస్తకంలో ఫలానా రచయిత ఇదే పరిస్థితిని గురించి ఇలా రాశాడండీ' అంటూ చెప్పుకురావాలి. ఇక్కడ చిన్న తిరకాసుంది.

మీ మాటలు విన్నట్టే విని మళ్ళీ సొంత సంభాషణల్లోకి జారుకునే ప్రమాదం ఉంది. అధైర్యపడవద్దు. మరోక్కసారి మళ్ళీమళ్ళీ ప్రయత్నించండి. చివరికి, హృదయమున్న ఏ మానవుడైనా 'మీరేం చేస్తుంటారు?' అని అడగక మానడు. 'సాహిత్య సేవ



కాదు కదా?' అని అడగక మానరు. అప్పుడు మీరు నిజం చెప్పేయాలి.

'ఓహో! అలాగా! అయితే తమరు కవులన్నమాట! మేము జాగ్రత్తగా మాట్లాడుకోవాలన్నమాట' అంటూ ఒకరంటే మిగతా జనమంతా గలగలా నవ్వేస్తుంటే మీకెలా ఉంటుంది? ఆ తరువాతి క్షణం నుండీ వాళ్ళ సంభాషణ మీరు వినకూడదు. వినకుండా ఏదో సీరియస్‌గా ఆలోచిస్తున్నట్లు మొహం పెట్టాలి. ఒకటి రెండు సార్లు గట్టిగా పొడిదగ్గు దగ్గి మళ్ళీ ఆలోచనల్లోకి జారిపోవాలి. అర్జంటుగా బ్యాగ్‌లోంచి కాగితంగానీ, డైరీగానీ తీసి దాన్లో ఏదో రాసి, చదివి పడేయాలి. ఇదంతా చూసి ప్రక్కనున్న వాళ్ళు నవ్వుతూ అంటారు 'ఏం సార్! కథకి ప్లాటా?'

'ఏదో.'

'కొంపతీసి మా మీద కాదు కదా? అమ్మో బాబోయ్.'

ఇలా ప్రయాణం చేసిన ఆ కొద్ది కాలమూ వాళ్ళ దగ్గర హీరో అయి కూర్చుంటారు.


ఆ నెలే మీ కథ పడుతుంది. రైలోనో, బస్సులోనో ప్రయాణం చేస్తుంటారు. మిమ్మల్నెవరూ గుర్తించరు. వెంటనే పెట్టెలోంచి మీ కథ పడ్డ మాగజీన్ తీయండి. విషయసూచికలో మీ పేరు ఎదురుగా టిక్కుగానీ, అండర్‌లైన్‌గానీ చేయాలి. ఆ పేజీలోనే పై భాగాన మీ పేరు రాయాలి. రాసి ఊపిరి పీల్చుకుని ఎదురుగా అందరికీ కనబడేట్టు పెట్టాలి. అప్పుడు ఊసుపోకకి ఎవరో ఒకరు దాన్ని తీసుకోనక మానరు. బోల్డ్‌గా పేజీ మీద ఉన్న అక్షరాలూ టిక్కు పెట్టబడి ఉన్న పేరూ వెంటనే చూపు కానుతాయి. అక్కడినించి ఆ రైలు డబ్బా మీదే!

మీరు ప్రయాణం చేస్తుంటారు. ఎవరూ పట్టించుకోరు మిమ్మల్ని. బాధ పడకండి. ఇక్కడ మంచి టాలెంట్ ఉపయోగించాలి. మీ చుట్టూ ఉన్న అంతమంది ప్రయాణీకుల్లో ఒక్కరైనా ఆర్టిస్టు, లేకపోతే కళాభిమాని ఉండకపోడు. వాళ్ళిద్దరిలోనూ ఎవరూ కాకపోతే కనీసం వారి చేతుల్లో ఏదో ఒక పుస్తకం వుండకపోదు. ఆ పుస్తకం అడిగి పుచ్చుకోండి. ఆ పుస్తకం మీద దాని స్వంతదారు తాలూకు పేరు తప్పకుండా ఉంటుంది. అది చూస్తూనే అడగండి 'మీరు ఆర్టిస్టా?' అని. ఆ పేరు వంకర టింకరగా ఉన్నా సరే! సందేహించవద్దు.

'ఏం?' అంటాడు నవ్వుతూ.

'ఏం లేదూ. అక్షరాల పొందిక అలా ఉంటేని.'

'లేదండీ, నేను ఆర్టిస్టుని కాను. అయినా అలా ఎందుకడిగారూ?'



"ఎందుకని అడిగానంటే, ఒక సారి నేను ప్రయాణం చేస్తుంటే ఒకరు నా పుస్తకం మీద నా చేతి వ్రాతను చూసి 'మీరు రచయితలా' అని అడిగాడు. నేను మొదట ఆశ్చర్యపోయాను. 'మీకెలా తెలుసూ' అని.

"ఏమిటీ? మీరు రచయితలా?" ఆశ్చర్యపోతూ అడుగుతాడు.

"అసలు" ఈ ఆశ్చర్యార్థకం మీద మీకా ఆసక్తి లేనట్టు అనాలి. 'ముందు వినండి. నేను ఆశ్చర్యపోయాను. మీకెలా తెలుసురా అని. అప్పుడడిగేను. నేను రచయితనని మీకెలా తెలుసునని. నా చేతి వ్రాత చూస్తే అతనికి అర్థమయిందట.

అలాగే, నేనూ ఊహించబోయి పప్పులో కాలేశానన్న మాట!" హాయిగా నవ్వింది.

అతను తన డబ్బుతో మీరు కాఫీ తాగిందాకా ఊరుకుంటే ఒట్టు. మీ ఆ ప్రశ్న తీసుకుని మిమ్మల్ని ఉత్తరాలు రాయమని చివరి క్షణం దాకా కోరకపోతే ఒట్టున్నర! అతని వల్ల మరో ఊరికి మీ పేరు మోగకపోతే రెండొట్లు!!

సిటీ బస్సులో ప్రయాణం చేస్తుంటారు. యాదృచ్ఛికంగా మీ స్నేహితుడొకరు మీకు కొంచెం దూరంలో ఉంటాడు. సరే, మీ కథ ఆ వీక్లీలోనో, ఆ మంత్లీలోనో వస్తుంది.

మీరు నుంచున్న చోటునుండి కేక పెట్టండి.

"గురూ... ఈ నెల పత్రిక చూశావా?"

"లేదు... ఏం"

"నా కథ పడిందేమోనని".

"నీ కథ పడిందా?"

అందరూ మీ వేపు ఒక్కసారైనా చూడకపోరు. రచయితల పేర్లు తెలుసుకోవాలని ఉత్సాహమున్న వాళ్ళు, మీ పేరు అడిగి తెలుసుకోడానికి అహంభావం అడ్డొస్తే, ఆ పత్రికలోని కథ చూసి మీ పేరు ఊహించుకునేందుకు ప్రయత్నిస్తారు.

మీరూ మరెవరికో ఎదురౌతుంటారు. మొత్తంమీద మీ ఇద్దరికీ మాటలు కలుస్తాయి. మీ మీ పేర్లు అడిగి తెలుసుకుంటారు. మీ పేరు చెప్పినా సరే, అతను మిమ్మల్ని గుర్తించే స్థితిలో లేడనుకోండి. అప్పుడో చిట్కా.

"మీ పేరేమి టన్నారూ?"

"రామస్వామి."

"రామస్వామా?"

"రామస్వామే. ఏం?"

"అయితే మీ ఇనిషియల్సు?"

ఇనిషియల్స్ చెప్తాడతను.

"గుడ్! మీరే నన్నమాట" ఉత్సాహంగా అనండి.

"ఏమిటీ?" ఆశ్చర్యపోతాడు.

"మీరేనన్నమాట. ఉత్తరాల శీర్షికలో నా కథకి విమర్శ రాసింది!"

"నే నెప్పుడూ రాయలేదే?



మీరు కథలు రాస్తుంటా రన్నమాట! మీ పేరేమి టన్నారూ?' అంటూ మొదలెడతాడు.

ఈ చిట్కాలు ప్రయోగార్థం మీ ముందు ఉంచుతున్నాను.

సరే! నా గురించి అందరితో చెబుతారుగా!

— జి. కె. ప్రసన్న

సత్యం సత్యం

పవని నిర్మల ప్రభావతి

"శుద్ధ సాత్వికమంటే ఏమిటండీ శర్మగారూ? శాస్త్రీ శుద్ధబుద్ధావతారాలంటూ ఎలాటివారిని ఉదహరిస్తారో చెప్పండి!" అంది హిస్టరీ లెక్చరర్ విజయ, క్రీగంట, మూలగా కుర్చీలో కూర్చుని, ఏదో ఇంగ్లీషు నవల చదువుతున్న సైకాలజీ లెక్చరర్ సత్యనారాయణరావు కేసి చూస్తూ.

తెలుగు లెక్చరర్ శర్మ మహదానందంతో గొంతుసవరించుకున్నాడు! విజయలాంటి అందాలరాశి తనను పిలిచి ఓ ప్రశ్న వెయ్యటమే గొప్ప కాదామరి? 'అసలు ఈ సృష్టి సత్వ, రజ స్తమో గుణాలని మూడు గుణాల కలయికండీ! శుద్ధ సత్వం అంటే...' పాఠం చెప్పుకుపోతున్న, కాదు చెప్పుకుపోతున్న శర్మమాటల్ని అడ్డొస్తూ విజయ కిలకిల నవ్వింది... 'శుద్ధ సత్వాలు, శుద్ధ స్ఫటికాలూ నాకవసరంలేదండీ... బుద్ధావతారాలకు అర్థం కావాలి!'

ఆమె మాటలలో [illegible] ప్రయోగం, [illegible] సత్యనారాయణలో చలనం లేదు. సరిగదా, మెల్లిగా పుస్తకం మూసి వెయిటింగ్ రూం మూలనున్న బుక్ షెల్ఫ్‌లో పెట్టి, నిశ్శబ్దంగా బయటికి నడిచాడు...

'బుద్ధావతారాలంటే... ఇదే

గా నేడు బుద్ధులవతరించారు వరంటే మన దేశంలో...' మాటల కోసం తడుముకుంటున్న శర్మ కేసి జాలిగా చూసి, టక్కు టక్కు చేతికి తను కుని "నాకిప్పుడు కావుంది శర్మ



మాంబయ టేస్తున్నా లేకుండా గా. ఆయనగారి వెంపుకలా అష్ట మానా బుద్ధావతారం... అంటూ గొలవేస్తావ్? ఏమనుకుంటారు?" ఎదురుగా వచ్చిన జానకి శర్మ గారి సుహాసిని మందలించింది

గారూ! మరో మారు పుట్టాలి బుద్ధా వతారాలకు మీరు చెప్పే అర్థాలు!" అంది విజయ వెయిటింగ్ రూం లోపలికి వస్తూ...

[illegible] విజయా?

విజయ కిలకిల నవ్వింది. అలా నవ్వినప్పుడు, అందంగా ఉన్న కన్నె సిగలోని పువ్వులు గలగల లాడాలని ఆమె అభీష్టం. 'అంతే మాత్రం ఏమనుకుంటారు?' [illegible]

కంతటి నిర్లిప్తంగానూ వుండిపోలేదు!' అంది.

'చాలదూ! మరీ అటు కాయితనం. పాపం! సత్యనారాయణ గారు వెల్ మానర్డ్ జంటిల్ మన్. శేఖర్, శర్మ, రమణ గార్లలా పని వున్నా లేకున్నా పదిమార్లు విష్ చెయ్యలేదనా?' సుహాసిని సుతారంగా కోప్పడింది.

ఒకే కాలేజీలో చదువుపూర్తిచేసి, ఒకే కాలేజిలో లెక్చరర్స్‌గా చేరిన విజయ, సుహాసినిల మధ్య చనువూ, స్నేహమూ, సమపాళ్ళలో వున్నాయి. 'విష్ చెయ్యకుంటే పీడాపోయె. కనీసం కళ్ళెత్తి కూడా చూడడేం, మనుషుల వేపు? ఋష్యశృంగమహామునిలా శుద్ధసాత్విక...'

'ఎవరినండోయ్? హిస్టరీ లెక్చరర్ గారు అచ్చ తెలుగులో దీవిస్తున్నారు శుద్ధ సాత్విక... అంటూ?' దూసుకువచ్చిన శేఖర్ మాటలకు, త్రుళ్ళిపడింది విజయ.

'మిమ్మల్ని కాదు లెండి!' సుతారంగా నవ్వినా, సుహాసిని కళ్ళల్లో, కించిత్తుకోపరేఖలు తళుక్కుమన్నట్టు తోచి, ముఖం చిన్నబుచ్చుకున్నాడు శేఖర్.

'ఇందాక శర్మగారేదో సత్వరజస్తమోగుణాలంటూ వర్ణించారు లెండి.. ఇంతకూ బయాలజీ లెక్చరర్ గారికిప్పుడు క్లాసు లేదా ఏమిటి?'

విజయ నవ్వింది ఆ నవ్వులో, ఆ కాంతివంతమైన కళ్ళల్లో, ఆమె అందంతాలూకు మెరుపు మిణుగురులు శేఖర్ కళ్ళను అకట్టివేశాయి!

'ఇంతకూ నన్నే గుణంతో పోల్చారు?'

సమాధానం చెప్పకుండా చిరునవ్వు నవ్వింది విజయ. శేఖర్ కు మైకం కమ్మినట్టయింది క్షణకాలం.

'సెకండవర్‌లో నీకు వర్క్ అయిపోతుందన్నావుగా? మరో అరగంటలో నేనూ వస్తాను. వెయిటింగ్ రూంలో వుంటావా నాకోసం? ఇద్దరం కలిసే వెడదాం?' అంది సుహాసిని.

శేఖర్ వెళ్ళిపోయాడు.

'అలాగే...' ఏదో చెప్పబోతున్న విజయ ఠక్కున ఆగిపోయింది. సత్యనారాయణ గబగబ వస్తూ, క్షణకాలం తలెత్తి చూసి, తిరిగి పెద్ద పెద్ద అంగలేసుకుంటూ వెళ్ళిపోయాడు తన క్లాస్ వేపు!

'ఇంకానయం! ఢీకొట్టుకున్నాడు కాదు మహానుభావుడు' అక్కసుగా అంది విజయ.

'నువ్వు కొట్టినా ఏమీ అనుకోడు!' సుహాసిని నవ్వింది!

'ఆ! బుద్ధావతారంగారికంత సరసం కూడానా?' విసురుగా క్లాసు వేపు నడిచింది విజయ.

అవర్ అయ్యాక, వంటరిగా వెయిటింగ్ రూంలో కూర్చున్న విజయకు తీరని అశాంతిగా వుంది ఎందుకో!

తన అందం మగవారికి మత్తెక్కిస్తుందని తనకు తెలుసు. తన అలంకరణ వారికి మతులు పోగొడ్తుందనీ తనకు తెలుసు. అసలు తన అందాన్ని సుసంస్కృతంగా ఎక్స్‌పోజ్ చేసి, తన చుట్టూరా వారు భ్రమరాల్లా తిరుగుతుంటే, తనకెందుకో తగని ఆనందం కలుగుతుంది.

తన పలుకుల కోసం పడిగాపులు పడుంటాడు మేథ్స్ లెక్చరర్ రమణ. తన చిరునవ్వు 'జీవితాంతం దాచుకుంటా'నన్నట్లు ప్రాధేయపడే చూపులతో చూస్తాడు కృష్ణమూర్తి. ఏదో ఓ నెపంతో రోజుకు పదిసార్లయినా పలకరించి తృప్తి పడతాడు శేఖరం. ఇక శర్మ సరేసరి.. తన ముందు మతిపోయిన వాడిలా కంగారు పడిపోతాడు.

[illegible]ంది, అందగాళ్ళయిన యువకులైన లెక్చరర్స్ అంతా తన నీడ కోసం ప్రాకులాడుతుంటే, వీరందరినీ మించిన అందమూ, పర్సనాలిటీ వున్న సత్యనారాయణకు తనంటే ఖాతరు లేదేమిటి? తనను పలకరించకుంటే మానె, కనీసం తన ఉనికిని కూడా గుర్తించనంతటి నిర్లిప్తంగా వుంటాడెందుచేత? కనీసం ఆసక్తిగానయినా చూడడేం?

తన అందం, అలంకరణ, ఆకర్షణ అతగాడిలో ఏలాంటి సంచలనాన్నీ కలిగించటంలేదా?

అతగాణ్ణి రెచ్చగొట్టాలనే, తను తరచూ 'సాత్విక సాధుపుంగవుడనీ, శుద్ధ బుద్ధావతారమనీ... ఎన్నో విసురు విసురుతూనే వుంటోంది! తనను కాదన్నట్టు దులపరించుకుపోతాడేం?

'అరె మీరిక్కడున్నారా? ఏమిటలా వున్నారు? ఒంట్లో బాగోలేదా?' గాలిదుమారంలా దూసుకు వచ్చిన శేఖర్ కేసి చిరాగ్గా చూసింది విజయ.

'నా వర్క్ అయిపోయింది. సుహాసిని కోసం వెయిట్ చేస్తున్నాను. మరో అరగంటలో వస్తుందాను!'

'ఐ.సి. ఐయామ్ సో సారీ... నాకు క్లాసుంది!' ఇంత చక్కటి అవకాశం చెయిజారిపోతున్నందుకు, ఆ బాధంతా మాటలలో, ముఖంలో వ్యక్తపరచి, వెళ్ళాడు శేఖర్.

'ఖర శేఖరం!' లోలోపల విసుక్కుంది. స్క్వేర్ వాచీలో తిరుగుతున్న సెకండ్ల ముల్లుకేసి చూసుకుంటూ, రూంలో మూలగా వున్న బుక్ షెల్ఫ్ దగ్గరకు నడిచింది.

గోడవారగా నిల్చుని, ఇంగ్లీషు నవల పేజీలు తిరగేస్తున్న తనని, హఠాత్తుగా బలిష్టమైన రెండు

శాసనపత్రంతో బంధించి మోసాలనిపిస్తు-
ఉంటా, పెదవులతో పెదవులు నొక్కి. ఏమిటో ఏవరో, క్షణకాలం అర్థం కాలేదు విజయకు. ఎవరో త్రోసినట్టు కుర్చీలో కూలబడ్డా, కళ్ళు తెరిచి ఆశ్చర్యపడింది. సత్యనారాయణ! చిలిపిగా నవ్వుతూ, కర్చీఫ్‌తో ముఖం తుడుచుకుంటున్నాడు! 'పరోక్షంగా పేరు వినేకంటే, శుభలేఖలు అచ్చువేయిస్తే, నేకాదన్నానా?' అతి మెల్లిగా అన్నాడు.

'ఏమిటీ వాగుడు? ప్రిన్సిపాల్ గారికి రిపోర్టిస్తాను!' కోపంతో బుసలు కొట్టింది...

'నో అబ్జక్షన్!' నిర్భయంగా గాడు... అదే చిలిపితనం ప్రతిఫలిస్తోంది అతగాడి కళ్ళలో. బయట వరండాలో ఎవరిదో అడుగుల సవ్వడి..

గబుక్కున గది బయటకి అడుగు పెడుతూ 'ఐ యాం వెరీ సారీ! మీరిక్కడున్నారని నాకు తెలియదు!' గబగబ వెళ్ళిపోయాడు.

'మను స్మృతి శాస్త్రాలు... వేదురుగ్రంథాలు వరుసగా తిరగేస్తారండీ సత్యనారాయణగారు. మనస్తత్వ శాస్త్రం కాదేలు... సోషియాలజీ అంటూ వరుసగదున్నారు!' పెన్ను ఉత్తరం వేళానుకుని వెనగ్గా ఉన్న సంప్రదాయ కృష్ణమూర్తి.

విజయ పలకలేదు.

'అదేం? ఆలా చూస్తున్నావ్?' గాఢంగా అతగాడు ఎదుట ఉన్నట్లే కూర్చుంటూ.

'తల నొప్పి' మెల్లిగా అంది.

'ఓహో! సారిడాన్ వేసుకుంటారా? ఇలా ఏ అవసరం వస్తుందేమోనని ఎప్పుడూ జేబులో వేసుకు తిరుగుతుంటాను' అంటూ ప్యాంటు జేబులోంచి సారిడాన్ తీసి, విజయముందు టేబిల్ మీద పెట్టాడు, తగ నవ్వుకుంటూ.

'ఇంకా నయం గొంతుకలోకి వస్తున్నాడు కాదు' లోలోపల విసుక్కుని 'నో థాంక్స్' అంటూ విసురుగా బయటకి వచ్చేసింది విజయ. ప్రిన్సిపాల్ గారికి రిపోర్టిస్తే... ఆయన గారు, సత్యనారాయణను పిలిచి చీవాట్లు వేస్తే... అతగాడి ముఖం ఎలా వుంటుందో చూడాలి.' అలోచిస్తూ ప్రిన్సిపాల్ రూంలో అడుగు పెట్టిన విజయకు, అప్పుడే ఆగదిలోంచి బయటకొస్తున్న సత్యనారాయణ అనుమానాస్పదంగా తల వంచుకు వెళ్తుంటే, ప్రతీకారం ఆశ్చర్యం భగ్నమైంది...

'విజయలక్ష్మిగారా? రండి!' సాదరంగా ఆహ్వానించారు ప్రిన్సిపాల్.

'ఆశ్చర్యం సత్యనారాయణగారి ప్రవర్తనం చూస్తే తెలుస్తుంది!' అంటూ ప్రారంభించింది. కాని తన మాట పూర్తి కాకుండానే

'ఏపత్ని గురించి మీరు చెబుతున్నారు? సత్యనారాయణగారిని గురించా? తప్పు... తప్పు. మరెవ్వరూ ఇలా మాట్లాడకండి. ఆయనను గురించి! ఆయనకు లేడీ స్టూడెంట్సు ఎందరో... ఆయనగారి గురించి [illegible] ఇప్పుడే... మీ ఈ కాలేజీ ఎంతో మంది! [illegible] ప్రతిక్రియతో చేసి, మిమ్మల్ని మీరు కించ పరుచుకోకండి!'

[illegible] శాంతంగా ఎదురైన చిరాకుతో, తలవంచుకుని బయటికి వచ్చిన విజయకు సుహాసిని ఎదురైంది. 'ఇక్కడున్నావా? నేను ఇంటికి [illegible] వెళ్ళిపోయావేమోనని వెతుకుతున్నాను. బుద్ధావతారం గారు మాత్రం అక్కడే ఏదో చదువుతున్నారు' విజయ మాట్లాడకపోవటం, సుహాసినికి ఆశ్చర్యం కలిగించింది.

● ● ●

కుతూహలంతో విద్యార్థులందరూ చూసి, మూర్ఛపోయారంతా! తెలుసుకున్నాక, శేఖర్ ఆశ్చర్యంగా అన్నాడు 'ఇదేం వింతండీ మిస్టర్ రమణా? బుద్ధావతారం, శుద్ధావతారం అంటూనే, అతగాణ్ణి పెళ్ళి చేసుకుందీవిడ?'

'అదే నాకు అర్థంగావటం లేదు. మాట్లాడే తీరువా లేదు, పర్సనాలిటీ చమత్కారమూ లేదు... నాలాంటి వాళ్ళలా వుంటే అతగాడితో [illegible]'

అతన్ని తనతో పోల్చుకున్నా, తనని పెళ్ళాడటానికి ఒప్పుకొందా? అనే ఆశ్చర్యం నిండివుంది రమణగొంతులో.

'అసలీ తమాషా ఎలా జరిగిందో అంతుపట్టడం లేదు...' ఆలోచనలో పడ్డాడు శేఖర్. తను తెలుసుకోలేని నడిపిన ప్రేమకథ, ఆమెకి సహితం [illegible] ఆలోచనలో తిరగవేస్తూ...'

ఆ సమయంలో... ఇంటిదగ్గర...

సత్యనారాయణగదిలోకి 'సత్యంగారూ.' అంటూ నవ్వుతూ అడుగుపెట్టిన విజయను, సరిగా చూడలేకపోయాడు సత్యనారాయణ.

'[illegible] కొత్తగా సాధించుకొంటూ, శ్రీ ధ్వనిలను చూస్తున్నాను...' అంది అల్లరిగా నవ్వుతో తలవంచుకొన్న విజయ, చెదిరిన ముంగురుల్ని సరిచేసుకుంటూ.

సత్యనారాయణ మౌనంగా నవ్వాడు. ఆ నవ్వులో 'నాకు తెలుసోయ్ నీ రహస్యం. అతిగా పెంకితనాలు... నా అందాన్ని ఆరాధిస్తూ, నా ప్రేమకోసం ప్రాణాలైనా ఇవ్వగల వాళ్ళు, నాకు [illegible] [illegible] అంతా మోజుపడ్డారు! కానీ నిన్నొక్కర్తివే, నా [illegible] గురించకుండా మూలిగే మౌనం, తృప్తికోసం నాకు తగిన ప్రేమ. నాకు [illegible] అవాలని... ఊహాలోకాల తేలిపోయేవారు... అవునా?' అని ఇంకా పదును పెడుతున్న విజయ, పక్షి [illegible] దొంగలా తలవంచుకుంది.

□□□

గోమతి

ద్వివేదుల విశాలాక్షి

కలత నిద్రలో భయంకరంగా కేక పెట్టి లేచింది గోమతి. ఒడలంతా చెమటతో స్నానమైపోయింది. గుండె దడదడలాడిపోయింది. రెండు చేతులతో భయంగా కళ్ళు మూసుకొంది.

'ఏం గోమతీ! అలా కేక పెట్టావు? పీడకల గాని వచ్చిందా?' పక్కకి తిరిగి పడుకొని నిద్రకంఠంతో ఆమె భర్త అనునయంగా అన్నాడు. ఆప్యాయంగా దగ్గరికి తీసుకొన్నాడు. అంతలోనే నిద్రలోకి జారిపోయాడు.

కళ్ళపైనుండి చేతులు తీసి చూసింది గోమతి. వేకువ ఝాము వెన్నెల పల్చగా, పచ్చగా ఆ ప్రదేశమంతా పరచుకొని ఉంది. గోమతికి తిరిగి నిద్రపోవాలనిపించలేదు. తలుపు తెరచుకొని వీధి వరండాలోకి వచ్చింది.

నిద్రాముద్రితమైన ఆ నగరంలో, ఒక మారుమూల వీధిలో, నాలుగు స్తంభాలున్న ఇంటి అరుగుమీద నిలబడి, నడివయసు గాంభీర్యం సడలి, ముదిమిలోని శాంతి భావాన్ని అందుకొంటున్న ఆ రాత్రిని ఆమె వింతగా చూసింది.

నిర్మల తారాకాంతిలో [illegible] మన్న తామస [illegible] ఉంది ప్రకృతి. వెన్నెలనిండిన ఆకాశం ఇంటికి ముస్తాబు చేసి [illegible] గని [illegible] ఉంది. రాత్రిని దారి తప్పకోమని [illegible] న్న సూర్యరథ చోదకుని అదలింపుల్లా [illegible] మొదలు [illegible].

దూరంగా ఎవరింటిదో గోడ గడియారం నాలుగు గంటలు కొట్టింది. ఇంకా నాలుగే అయింది. ఈ రాత్రికి కూడా తనలాగే నిద్ర పట్టలేదేమో, అప్పుడే లేచి కూర్చుంది — అనుకొంది గోమతి.

అంతలో ఎవరిదో కమ్మని కంఠం ఆ నిశ్శబ్దాన్ని చీల్చుకొంటూ వినబడింది. మాటలోనే మాణిక్యాలు జాలువారుతున్నట్లు, కిలకిల [illegible]

నవ్వు ఆ మాటని అనుసరించి వచ్చింది.

గోమతి ఆ నవ్వు వస్తున్న దిక్కుకి ఆశగా చూసింది. ఆ చిరువెన్నెల వెలుగులో ఒక చిన్నారి ఆ వీధిన వస్తున్నాది. పాదాలపైకి జీరాడేలా పావడా కట్టింది. జాకెట్టు చేతులకి, మెడ దగ్గర కుట్టిన అద్దాలు ఆ వెలుగులో తళుకు తళుకున మెరుస్తున్నాయి. లూజుగా వేసుకొన్న రెండు జడలలో అందంగా పూలమాలలు అమరిపోయాయి.

కొత్త సీరియల్

ఆ పిల్లకి ఇటు అటు ఇద్దరు పిల్లలు; పొట్టి నిక్కరు, పొట్టి చేతుల బుష్కోట్లు, అల్లరి చిల్లరిగా కళ్ళలోకి పడుతున్న జుట్టు; అందులో ఒక కుర్రాడు నడకలో వెనక పడుతున్నాడు. ఆ అమ్మాయి ఆ పిల్లడిని తొందర పెడుతున్నాది.

"ఊహూ... నేను రాను. అక్కడ చాలమంది అమ్మాయిలు ఉంటారు."

"ఉంటేనేం? నేనున్నాను కదా. నిన్నేమనకుండా చూస్తాగా" అంది ఆ పిల్ల అభయమిస్తూ.

"అసలు దీనికి అబ్బాయిలు రాకూడదుట. ఇది అమ్మాయిల నోము" రెండో పిల్లడు వ్యాఖ్యానించేడు.

"అలాగని ఎవరు చెప్పేరేం?" ఆ పిల్ల ముదలకించింది.

"మా నాన్నమ్మ చెప్పింది. ఆడపిల్లలు అందమైన చిన్న మొగుడు రావాలని ఈ నోము చేస్తారుట."

"మరి మగపిల్లలకి అందమైన చిన్న పెళ్ళాం అక్కరలేదేం?" ఆ పిల్ల కొంటెగా చూస్తూ ప్రశ్నించింది.

"నాకు నీలాంటి పెళ్ళాం కావాలి" ముందుకు వెనకాడిన కుర్రాడు ఉత్సాహంగా అన్నాడు.

అంతలోనే సిగ్గుతో ముఖం దించుకొన్నాడు.

"అట్లతద్దోయ్ — ఆరట్లోయ్" పక్కవీధిలోంచి పిల్లల సందడి వినిపించింది.

"అదిగో పద్మావాళ్ళు అప్పుడే లేచిపోయేరు. త్వరగా పదండి" అంటూ ఆ పిల్ల ఇద్దరు అబ్బాయిల చేతులు పట్టుకొని పరుగు తీసింది.

"అట్లతద్దోయ్ - ఆరట్లోయ్. ముద్దపప్పోయ్ — మూడట్లోయ్" వారి ముగ్గురి కంఠాలు ఉత్సాహంగా ఆ వీధి మలుపు తిరిగే వరకు గోమతికి వినిపిస్తూనే ఉన్నాయి

2

గోమతి మనసులో జ్ఞాపకాల తంత్రులు కదిలేయి — జీవనగానం



గానం తనదే కమ్మని శ్రుతిలో ఆలాపన అందుకొంది. ఆ ఆలాపనకి అనువైన సంగతుల్ని అందిస్తున్నాది గోమతి మనసు.

చిన్నారి గోమతి కథానాయికగా జీవిత రంగంలో అడుగుపెట్టిన నాటి కథ ఇది. అప్పటికి గోమతి ఏడేళ్ళ పిల్ల. చిన్న పరికిణీ కుచ్చెళ్ళు కాళ్ళలో పడుతుంటే పైకి ఎత్తిపట్టుకొని, చిలకలా సింగారించుకొని, కిలకిల నవ్వుతూ ఆ నాలుగిళ్ళలోగిలిలో పరుగులు తీసేది.

అందాలు చిందే ఆ చిన్నారిని చూస్తే ఆ ఇళ్ళలో ఉన్నవాళ్ళకందరికీ ముద్దు. ముఖ్యంగా ఆడపిల్లలు లేని ఇంటి యజమానురాలు రంగమ్మకి గోమతి అంటే ఎంతో అభిమానం.

రంగమ్మ కొడుకు గోవిందు. గోమతి చిన్ననాటి చెలికాడు. గోవిందు గోమతికన్నా మూడు సంవత్సరాలు పెద్దయినా, ఆటపాటలో

కాని తెలివితేటల్లోగాని ఆ పెద్దతనం కన్పించేది కాదు.

గోమతి అన్నమాటలకల్లా అవునంటూ తల ఊపుతూ ఆ పిల్ల తన కన్నులలో తిరగడమే గోవిందుకిష్టం. తన పెద్దరికాన్ని గోమతి ముందు చూపించుకోవాలనే కోరిక ఆ పిల్లడికి ఎప్పుడూ కలిగేకాదు.

గోవిందుకన్న తను చిన్న అయినా ఎంతో పెద్దదానిలా ఆ పిల్లడికి అనుక్షణంరక్షణ కల్పిస్తూ కంటికి రెప్ప అన్నట్లు కాచుకు వస్తుండేది గోమతి. తోటి పిల్లలతో వారెంత పెద్దవారైనాసరే గోవిందు కోసం దెబ్బలాడడానికి వెరచేదికాదు.

రంగమ్మకి గోమతి మీద అభిమానం పెరగడానికి ఒక విధంగా అది కూడా కారణమే. అమాయకుడైన తన కొడుక్కి గోమతి అంత రక్షకురాలుగా ఉంటే మిగిలిన పిల్లల చేతుల్లో గోవిందు దెబ్బలు తినడం తప్పుతుందని ఆమె అభిప్రాయం.



ఒకసారి గోవిందు చేసిన ఏదో తుంటరి పనిని తన మీద వేసుకొని క్లాసులో మేష్టరుచేత ఆ పిల్లడికి బదులుగా తాను దెబ్బలు తింది

గోమతి. ఇంటికి వచ్చిన తరువాత గోవిందు తల్లితో ఆ విషయం చెప్పేడు.

'వాడి కోసం నువ్వెందుకు దెబ్బలు తిన్నావు? ఇదెక్కడి అనుబంధమే నా తల్లీ' అంటూ ఆ పిల్లని అనురాగంగా అక్కున చేర్చుకొంది రంగమ్మ.

'మరి మేమిద్దరం జట్టుకదా అత్తయ్యా! గోవిందు నా నేస్తం' అంది గోమతి ఆ వివరణ చాలా అన్నట్టు చూస్తూ.

రంగమ్మ గూటిలో డబ్బా తీసి ఇద్దరి చేతుల్లో పిప్పరమెంట్లు పెట్టింది. తన చేతిలోని పిప్పరమెంట్లని లెక్కించి 'నావి పది' అన్నాడు గోవిందు.

'నావీ కూడా పదే. అత్తయ్య ఎప్పుడూ ఇద్దరికీ సమంగానే ఇస్తుంది' అంది గోమతి.

తన వాటిలోంచి మూడు తీసి గోమతి చేతిలో పెట్టేడు గోవిందు.

'నా కెందుకిస్తున్నావు? నాకు పది ఉన్నాయి కదా' అంది గోమతి.

'మరి బడిలో నా వంతు నువ్వు దెబ్బలు తిన్నావు కదూ, అందుకు' అన్నాడు గోవిందు కందిన ఆ పిల్ల చేతుల వంక జాలిగా చూస్తూ.

'దెబ్బల నొప్పి ఈ మూడు పిప్పరమెంటువల్ల పోతుందేమిటి?'

గోమతి చిన్నగా నవ్వింది. ఆ రోజు క్లాసులో అంతమంది పిల్లలముందు గోవిందుకోసం ఆమె పొందిన అవమానం ఆ పిప్పరమెంట్లవల్ల తీరేది కాదు. కాని అంతకన్న మిన్నగా తన కృతజ్ఞత ఎలా చూపించాలో గోవిందుకి తెలియదు. ఆ మూడు పిప్పరమెంట్లు తింటే నొప్పి తగ్గుతుందా? అంతసుకింపి, ఆ చర్య వెనుక దాగి ఉన్న అభిమానాన్ని గురించి ఆలోచించే శక్తి గోమతికి లేదు.

3

రంగమ్మ ఇచ్చిన పిప్పరమెంటుని ఆ బుగ్గా ఈ బుగ్గా పెట్టుకొని బుజానికి పుస్తకాల సంచి తగిల్చుకొని, కళ్ళలో పడుతున్న జుట్టును పైకి తీసుకొంటూ ఇంటిలో అడుగు పెట్టింది గోమతి.

ఎదురుగా వాలుకుర్చీలో తండ్రిని చూసేసరికి ఆ పిల్లకి పట్టలేనంత ఆనందం పొంగుకొంటూ వచ్చింది. విసురుగా వచ్చి 'నాన్నా' అంటూ మెడని కౌగలించుకొంది.

ఆప్యాయంగా కూతురు ముంగురులు సవరిస్తూ 'ఇంత సేపు ఎక్కడ తిరుగుతున్నావమ్మా?' అన్నాడు రామనాథం.

'రంగమ్మ అత్తగారి ఇంట్లో ఉన్నాను నాన్నా! గోవిందు నేనూ

చింతగింజలు ఆడుకొంటున్నాయి" ఉత్సాహంగా చెప్పింది గోమతి.

"గోవిందు మగపిల్లడు కదా! వాడిచేత గచ్చకాయలు, చింతగింజలు ఆడిస్తే బడిలో పిల్లలు వాడిని చూసి ఉడికించరూ?"

"నేను ఆడించలేదు నాన్నా! గోవిందు తనే ఆడుతానంటాడు."

"అవును. నువ్వు ఆడమంటావు. మరి వాడికి ఆడక తీరుతుందా?"

"నేను ఆడమంటే మాత్రం గోవిందు ఎందుకు ఆడాలి? తను బిళ్ళాకర్ర ఆడమంటే నేను ఆడుతానేమిటి?"

ఆ ప్రశ్నకి రామనాథం జవాబు చెప్పలేకపోయాడు. గోమతి మాటని మీరరాని ఆజ్ఞగా గోవిందు ఎందుకు భావిస్తాడు? ఆ పిల్లవాని అంతగా అదుపులో పెట్టగల శక్తిని గోమతి ఎలా సంపాదించుకొందో ఎవరికైనా చెప్పడం కష్టమైన పనే. గోవిందుకి ఈ విషయాలేమీ పట్టవు. గోమతి

శ్రీ బుచ్చిబాబు

[14-6-1916 — 20-9-1967]



పాతికేళ్ళుగా పాఠక లోకానికి అభిమానపాత్రుడైన రచయిత శ్రీ బుచ్చిబాబు అకాలమృతి ఆంధ్ర సాహిత్యానికి మాయని గాయం. ఎమిలీ బ్రాంటీలాగ ఒకే నవల "చివరకు మిగిలేది" వ్రాసి నవలా రచయితగా ఆయన పేరు తెచ్చుకున్నాడు. ఆయనకీర్తి చివరకుమిగిలేది కూడా ఆనవల్నే.

అయినా, ఆయన ఎన్నో గొప్ప కథలు, గొప్ప నాటికలు వ్రాశారు.

ఆయనది ఒక విలక్షణ వచనశైలి. జీవితం మీద ఒక విలక్షణ దృక్పథం. ఆంగ్ల సాహిత్యంలో నిష్ణాతుడు. ఇంగ్లీషులో కవిత్వం వ్రాసేవారు. షేక్స్పియర్‌పై వ్రాసిన పరిశోధన గ్రంథానికి ఆంధ్రసాహిత్య అకాడమీ బహుమతి పొందారు. చిత్రకారుడు కూడా. యువతరంపై గొప్ప ప్రభావం ప్రసరించిన రచయితగా ఆయనను పేర్కొనాలి

అంటే తనకి ఇష్టం అందుకే ఆ పిల్ల ఏమి చెప్పినా చేస్తాడు. గోవిందు, తన జట్టు. అందుకే తనతో చింతగింజలు ఆడుతాడు అంటుంది గోమతి.

వంటింటిలోంచి తల్లి "గోపాలం" అని పిల్చిన పిలుపు విన్నది గోమతి. తమ ఇంటికి ఎవరైనా చుట్టాలు వచ్చేరా? నాలుగు రోజులనాడు ఊరికి వెళ్ళిన తండ్రి. ఎవరినైనా వెంటబెట్టుకు వచ్చేడా!

క్షణకాలం కుతూహలంగా అటువైపు చూసింది.

నాలుగు రోజులై నాన్న ఇంట్లో లేడన్న విషయం గుర్తుకి రాగానే రాత్రిపూట అమ్మ తనకి కథలు చెప్పమంటే విసుక్కొంటూ కేకలు వేయడం గోమతికి మనసులోకి వచ్చింది.

"మరేం నాన్నా! నువ్వు ఊర్లో లేనప్పుడు అమ్మ ఒక్క కథ కూడా చెప్పలేదు" ఏడుపు కంఠంతో తండ్రికి ఫిర్యాదు చేసింది.

"పోనీలే. నేను తిరిగి వచ్చేసేను కదా! ఇంక రోజూ చెప్తాలే."

గోమతి ఆశగా తండ్రి కళ్ళలోకి చూసి "ఇప్పుడు చెప్పు నాన్నా" అంది ముద్దుగా.

దూర ప్రయాణం చేసి అలసి వచ్చేడు రామనాథం. అందులో ఆ రోజు అతడు తలకి ఎత్తుకొన బరువు తక్కువది కాదు. తలచి మాత్రంతే అందులోని సోషక బాధకాలు ఒక్కొక్కటిగా వెలికి వస్తున్నాయి. పది సంవత్సరాలనాడు ఏ సంఘ భయంతో అతడు తన ప్రేమానురాగాన్ని క్రూరంగా కాళ్ళతో అణగదొక్కి, సంఘంలో గౌరవనీయుడు, మంచివాడు అన ప్రతిపత్తిని నిల్పుకొన్నాడో ఆ సంఘం ఈ నాటికీ చెక్కు చెదరకుండా అలాగే ఉంది. అందులో ఆవగింజ అంతయినా మార్పు రాలేదు ఆ నాటికి ఈ నాటికి వచ్చిన మార్పు ఏదైనా ఉంటే అంటే, అది మనిషిలోని నిజాయితీ సన్నగిల్లడం వరకే

ఆనాడు తాము నమ్మిన సిద్ధాంతాలని మంచి అయినా, చెడు అయినా బాహాటంగా చెప్పి చేసేవారు ఈనాడు నోటితో అనే మాటకి చేతితో చేసే పనికి పొంతన కుదరడంలేదు. మాటలతో సంఘంలో మార్పు రావాలంటూనే, తమ చేతలతో చెరిపి వేస్తున్నారు. అలవాటు పడిన ఆలోచనల్ని వదలలేక పోతున్నారు. అచ్చివచ్చిన మార్గాన్ని విడువలేక పోతున్నారు.

పది సంవత్సరాల్లో పరిస్థితులు అంతగా మారలేదు. కాని పరిసరాలు మారేయి. ఆనాడు పట్టు పట్టిన తండ్రి ఈనాడు లేడు ఆ కారణంగానే నెట్టుకు పోగలడన్న

ధైర్యంతో గోపాలం బాధ్యతని చేతి లోకి తీసుకొన్నాడు

తండ్రి తన ప్రశ్నకి జవాబు చెప్పకుండా అలా ఉండిపోవడం గోమతికి విసుగు కలిగించింది. "కథ చెప్పమంటే మాట్లాడకుండా నిద్ర పోతున్నావు ఏమిటి నాన్నా" అంటూ అతన్ని కుదిపింది.

"ఎటూ కాని వేళ ఇప్పుడు కథ లేమిటమ్మా? రాత్రిపూట చెప్పుకో వాలి కాని" అన్నాడు రామనాథం.

"ఫో... నాన్నా. నువ్వు ఎప్పుడూ అలాగే అంటావు. రాత్రి అన్నం తిన గానే నేను నిద్రపోతానని, మరి అప్పుడు కథ చెప్పడం తప్పిపోతుం దని" – గోమతి కోపంగా మూతి బిగించి దూరంగాపోయి నిల్చుంది.

"మాడుతల్లి! ఇలా రా మరి. అంతలోనే కోపం తెచ్చుకొంటే ఎలా? దగ్గర కొస్తే నీకో మంచి సంగతి చెప్తాను..."

"ఏం చెప్తావేం? ఇప్పుడు వెళ్ళి పాఠాలు రాసుకో. తరువాత కథ చెప్తాను అంటావు. అసలే నా చేతులు నొప్పెడుతుంటే..."

"ఏం ఎందుకు నొప్పెడుతున్నాయి? ఎక్కడైనా పడ్డావా?" తండ్రి ఆత్రంగా అడిగేడు.

కోపంలో నోరుజారి ఆ మాట యితే అనేసింది కాని గోవిందుకి బగులుగా తను మేష్టరుచేత బెత్తం దెబ్బలుతిన్న విషయం తండ్రితో చెప్పడానికి గోమతి ఇష్టపడలేదు మరి కారణం ఏదో ఒకటి చెప్పాలి కదా, "పలక్కి రెండు వైపుల ఎక్కాలు రాయాలంటే చేతులు నొప్పెట్టవేం?" అంది.

"అబ్బో. రెండువైపులా ఎక్కాలే? చాలా కష్టమైనపనే" అన్నాడు రామనాథం ఆశ్చర్యంగా ముఖం పెట్టి.

"అంతేకాదు నాన్నా! తా గుణింతం కూడా" – ఎంత కష్టమైన పనో నువ్వే ఆలోచించు అన్నట్టు చూసింది గోమతి.

తాగుణింతం వ్రాస్తుంటే గోమతికి ప్లీడరుగారి భార్య పరుగు పెడుతూ వస్తున్నట్టు ఉంటుంది దానిని వల్లెవేస్తుంటే తను, గోవిందు దొంగతనంగా వారి పెరట్లో మామిడి పిందెలు, జామికాయలు కోస్తుంటే, ఆమె చూసి తిట్టిన తిట్లు గుర్తుకొస్తాయి. అందుకే ఆ గుణింతం అంటే ఆ పిల్లకి అంత ఒళ్ళుమంట.

"రెండో క్లాసులోకి వచ్చేవు ఇంకా గుణింతా లేమిటమ్మా" అన్నాడు రామనాథం.

"నీకు తెలియదు నాన్నా! మా మేష్టరుగారికి గుణింతాలు అంటే ఎంతో ఇష్టం. ఆయన దగ్గర గుణింతాలు నేర్చుకొన్న వాళ్ళు

చాలా పెద్దవాళ్ళు అయేరుట. ఏదో పునాదిట, అది దిట్టంగా ఉండాలిట. మరి దానికి గుణింతాలు బాగా రావాలిట. అన్నిటిలోకి మా మేష్టరు గారికి ఠాగుణింతం అంటే మరీ ఇష్టం. ఎందుకో తెలుసా నాన్నా? ఠ అక్షరం మేష్టరుగారి పొడుం కాయ లాగ ఉంటుంది. అందుకని" మాట పూర్తి చేసేస్తూ గోమతి ఫక్కున నవ్వింది.

కూతురి చివరి మాటతో తనూ చిన్నగా నవ్వి "పిచ్చి పిల్లా" అంటూ దగ్గరికి తీసుకొన్నాడు రామనాథం.

పక్కగదిలోంచి ఎవరో అబ్బాయి రావడంచూసి గోమతి తన కోపాన్ని మరచిపోయి కుతూహలంగా ఆ పిల్లడిని చూస్తూ "ఎవరు నాన్నా! మనింటికి చుట్టాలు వచ్చేరా?" అంటూ ప్రశ్నించింది.

"ఆ... ఆ మాట చెప్పాలనే నేను పిలిస్తే ఠాగుణింతం గురించి చెప్తూ మరపున పెట్టేసేవు. ఈ పిల్లాడు నీకు బావ అవుతాడు. పేరు గోపాలం. ఒరే... గోపాలం! ఇలారా ... ఇదిగో మా గోమతి. మీ అత్తకూతురు. ఇంక మీరిద్దరూ జట్టుగా ఉంటూ చక్కగా చదువుకోవాలి. తెలిసిందా?

"మాడు తల్లీ. ఇంక బావ మన ఇంట్లోనే ఉంటాడు. నువ్వు బావతో దెబ్బలాటలు పెట్టుక కూడదు బావెంతో మంచివాడు ఇకనూ బుద్ధిగా ఉండాల అన్నాడు రామనాథం వారిద్దరికీ పరిచయంచేస్తూ.


పది నిముషాల సేపు పిల్లలిద్దరూ ఒకర్ని ఒకరు పరీక్షగా చూసుకొన్నారు. అంతలో ఏదో అర్థమైనట్టు చిన్నగా నవ్వుకొన్నారు అంతేనా అని ప్రశ్నించుకొన్నట్టు కళ్ళతో సౌంజ్ఞలు చేసుకొన్నారు.


"నువ్వు, నేను జట్టు" అఖరికి తేలిన సారాంశం అది.

లేడిపిల్లలా గోమతి చెంగున పరుగు తీసింది. తమతో ఇంకొక జట్టుదారు కలసిన సంగతి గోవిందుతో చెప్పింది. అతి ఉత్సాహంగా ఆ పిల్లడి రూపురేఖలు వర్ణించి చెప్పింది. "ఇంకా ఎప్పుడూ మా ఇంట్లోనే ఉంటాడుట. మనం ముగ్గురం కలసి హాయిగా ఆడుకో వచ్చు" అంది.

గోపాలం స్నేహాన్ని, గోవిందు గోమతి అంత ఉత్సాహంగా అందుకోలేక పోయేడు. గోమతి తన్ను ఎడబెట్టి బావతో చేరిపోతుందేమో అని భయపడ్డాడు. ఆ పిల్లడి భయాన్ని కళ్ళలోంచే గ్రహించింది గోమతి. అభయమిస్తున్నట్టు అతడి భుజం మీద చెయ్యి వేసి "మనిద్దరం జట్టు గోవిందూ! గోపాలాన్ని మన జట్టులో చేర్చుకొందాం" అంది

జీవితబీమా
మీ కుటుంబాన్ని
సంరక్షిస్తుంది





పిల్లల్ని వివిధమైన లోటూ రాకుండా పెంచాలని ప్రతి తండ్రి ఆశించడం సహజం మీరు నోచుకోక పోయినా మీ అబ్బాయికి పెద్ద చదువులు చెప్పించాలి అమ్మాయికి ఘనంగా వివాహం జరిపించాలి మీకూ మీ భార్యకూ వార్ధక్యంలో కూడా జీవితం సాఫీగా జరిగిపోవాలి

వీటన్నిటికి జీవిత బీమా హామీ ఇస్తుంది మీరున్నా లేకపోయినా మీ కుటుంబాన్ని సంరక్షిస్తుంది నేడే మీ బీమా ఏజంటుని కలుసుకోండి మీ భావి జీవితం సుఖమయంగా వుండేందుకు అనువైన పాలసీ గురించి సలహా ఇస్తాడు

జీవిత బీమా
సాటిలేనిది

4

మరునాడు గోమతితోపాటు గోపాలంకూడా స్కూలుకి వెళ్ళేడు. "ఈ రోజుకి గోమతి క్లాసులో కూర్చో. రేపువచ్చి నిన్నుఏ క్లాసులో చేర్చుకొంటారో మేష్టరుగారిని కనుక్కొంటాను" అన్నాడు రామనాథం.

గోమతి భుజానికి పుస్తకాలసంచి తగుల్చుకొని, గోవిందుకి ఒకచెయ్యి గోపాలానికి ఒక చెయ్యి అందించి ఠీవిగా నడుస్తూ స్కూలులోకి వచ్చింది. ఒకటో క్లాసు మేష్టరు గోమతినిచూసి "ఓహో ఇంకో తోకని సంపాదించేవే" అన్నాడు. బుగ్గ చిదిమి ముద్దు పెట్టుకుంటూ "ఎవరేమిటి ?" అని ప్రశ్నించేడు.

"మా బావ. మా ఇంట్లోనే ఉంటాడు. మన స్కూల్లోనే చదువుకొంటాడు." ఎంతో ఉత్సాహంగా జవాబు చెప్పింది గోమతి.

"మరింకేం. ఇప్పటినుంచే వేలు చుట్టు తిప్పుకొంటున్నావు" అన్నాడు అతడు నవ్వుతూ.

అతడిమాట గోమతికి అర్థం కాలేదు. "వస్తాంమండీ మేష్టరుగారూ. ఇంకా మా బావకి మనస్కూలంతా తిప్పి చూపించాలి" అంటూముందుకి దారితీసింది.

మూలలనుంచీ తమ స్కూలు అంతా బావకి తిప్పి చూపించింది గోమతి. గోపాలం అంతవరకు మంచి స్కూళ్ళు చాలా చూసేడు. అయినా గోమతి ఎటు తిప్పితే అటల్లా తిరిగేడు. నాగస్వరంవిన్న పాములా ఆ పిల్ల మాటల్ని తన్మయతతో విన్నాడు అతడు అదివరకు చదివిన స్కూలులో కూడా చాలమంది ఆడపిల్లలు ఉండేవారు. వాళ్ళుకూడా గోమతిలాగా నోరు ముయ్యకుండా ఏ[illegible] ఒకటి మాట్లాడేవారు. కాని, వాళ్ళ మాటలు గోపాలానికి ఇంత ఇష్టంగా ఉండేవికావు. చివరకి తన మెప్పుని దాచుకోలేక "నువ్వు ఎంతో తమాషాగా మాట్లాడుతావు గోమతీ" అన్నాడు.

పచ్చిదానిమ్మ గింజల్లాంటి తెల్లని పళ్ళని కనపరుస్తూ కిలకిల నవ్వింది గోమతి. గోమతి మాటలకన్న ఆ పిల్ల నవ్వు ఇంకా బాగుంది అనుకొన్నాడు గోపాలం. ఆ మాట తిరిగి చెప్పాలంటే ఆ పిల్లడికి సిగ్గు వేసింది.

ఆ రోజు గోమతి దృష్టి అంతా గోపాలంవేపు కేంద్రీకరించబడడం గోవిందు సహించలేక పోయేడు "ఇంక పద గోమతీ! క్లాసుకి వేళ అయిపోతున్నాది" అంటూ తొందర చేసేడు.

"ఉండు. మన తోటపని కూడా బావకి చూపనీ" అంటూ స్కూలు వెనుక వైపుకి దారి తీసింది గోమతి

అక్కడ చిన్న చిన్న మళ్ళలో ఆకు కూరలు, బెండ, టమాటో, మిరప మొక్కలు ఉన్నాయి.

'ఇదిగో బావా! ఈ టమాటా మొక్క నాది. ఇది గోవిందుది. ఎవరిది బాగుంది' అంటూ ప్రశ్నించింది.

నిజానికి గోవిందు మొక్క ఏపుగా, పెద్ద ఆకులతో నిండుగా ఉంది. గోమతి మొక్క పొడుగు పెరిగినా ఆకులు ముడుచుకుపోతూ పీలగా ఉంది. కాని గోపాలం అప్రయత్నంగా 'నీదే బాగుంది' అన్నాడు. ఆ మాట అన్నాక అబద్ధం ఎందుకు చెప్పేనా అనుకొన్నాడు. అలా అన్నందుకు గోవిందుకు కోపం వస్తుందేమో అని భయపడ్డాడు.

కాని, గోవిందు ముఖంలో అటువంటి చిహ్నాలు లేవు. పైగా ఆ మాట విన్నందుకు ఆనందించినట్లు ముఖం ప్రసన్నంగా ఉంది.

[సశేషం]

ప్రముఖుల నవ్వులు



స్వామి వివేకానంద చాలా వినోద ప్రియులు. భగవంతునిపై విశ్వాసం లేనివారు తనతో తర్కానికి వచ్చి



నప్పుడు వారిని నిరుత్తరులుగా చేయ డానికి ఉత్సాహపడేవారు.

ఒకరోజు కొందరితో ధర్మచర్చ చేస్తూ కూర్చున్నారు. అప్పుడే జయ పూర్‌నుంచి ప్రసిద్ధి పొందిన పండిత్ సూర్యనారాయణ వచ్చాడు. మాట లలో "నేను వేదాంతిని. దేవుని అవ తారాలలోగాని, అవతార పురుషు లలోగాని, నాకు నమ్మకం లేదు. మన మందరమూ పరబ్రహ్మలమే. అయినప్పుడు నాకు, ఇతర అవతారా లకు భేదమేముంది?" అన్నాడు పండితుడు.

"మీ మాట నిజం. హిందువులు మత్స్య, కూర్మ, వరాహ అవతారా లలో కూడా నమ్మకం కలిగినవారు. మిమ్మల్ని పంది అవతారమన్నా మీకు కోపం రాదుకదా? దయచేసి మీరే అవతారమో చెప్పండి" వివేకా నంద ఈ విధంగా అనగానే అక్క డున్నవారంతా నవ్వారు.

పండితుడు సిగ్గు పడ్డాడు.

●

ప్రసిద్ధి పొందిన హాలీవుడ్ అభి నేత్రి ఇంగ్రిడ్ బర్గ్‌మన్ అభరణాలు



ఎన్నోసార్లు దొంగిలించబడ్డాయి ఒక రాత్రి ఆమె బయటకు వెళ్ళే సమయంలో తన విలువైన నెక్లెసును టేబిల్ మీద ఒక ఉత్తరంతో పాటు ఉంచింది ఆ ఉత్తరంలో ఇలా రాసింది,

"ఇది అసలు నెక్లెస్ కాదు నకిలీది అసలు నెక్లెసు బ్యాంకిలోని సేఫ్ డిపాజిట్ వాల్టులో ఉంది"

ఇంటికి తిరిగి రాగా - టేబిల్ మీద నెక్లెస్ మాయమైంది అక్కడొక ఉత్తరముంది

"ధన్యవాదాలు నాకు ఈ నకిలీ నెక్లెసే కావాలి నేను అసలు దొంగను కాను నకిలీ దొంగను. అసలు దొంగ సెలవుపై ఉన్నాడు"

●

పాబ్లో పికాసో క్యూబిస్టు చిత్రాలు, ఒక చిత్రప్రదర్శనశాలలో ప్రదర్శింపబడుతున్నాయి అతని చిత్రాలు ప్రేక్షకులను అమితంగా ఆకర్షించాయి ఒక చిత్రం ముందు నిల్చుని ప్రేక్షకులు దాన్నిగురించి తెగ పొగుడుతున్నారు ఇంతలో పికాసో అక్కడకు వచ్చి ఆ చిత్రాన్ని తలక్రిందులుగా ఉంచాడు ఎందుకంటే వారంతవరకు చూస్తున్నది తలక్రిందుల చిత్రం

— సి నాగేశ్వరరావు.

రాగ రంజని

సైగల్‌ను స్మరించిన తరవాత పంకజ్ మల్లిక్‌ను ప్రస్తావించకుండా ఊరుకోవడం సాధ్యమా?

నా సైగల్ వ్యాసం చదివి పాఠకులు "జ్యోతి"కి వ్రాసిన ప్రశంసా లేఖలు చూసిన తరవాత, సైగల్‌పై ఈ నాటికీ వున్న అభిమానాన్ని నే నెలా తక్కువ అంచనా వేశానా అని ఆశ్చర్యం కలుగుతోంది.

ముఖ్యంగా మద్రాసు నుంచి శ్రీ టి. కె. సంతానం అనే పాఠకుడు "జ్యోతి" చిరునామాకు నాకు వ్రాసిన ఇరవై అయిదు పేజీల సుదీర్ఘ లేఖ నన్ను మరీ ఉక్కిరి బిక్కిరి చేసింది. ఆ లేఖలో వారు తాము కలకత్తాలో వుండగా ఒకసారి పంకజ్ మల్లిక్‌ను కలుసుకున్నట్లు, తాము కోరగా ప్రత్యేకంగా ఒక పాట హార్మోనియం వాయిస్తూ వినిపించినట్లు వ్రాశారు.

సంతానం గారి వలె పంకజ్ మల్లిక్‌ను కలుసుకునే అవకాశం నాకు కలగలేదు గాని, మద్రాసులో పదేళ్ళ క్రితం కాబోలు పంకజ్ పాట కచేరీ చేసినప్పుడు ప్రత్యక్షంగా వినడం తటస్థించింది. కచేరీ తర్వాత ఆయన్ని స్వయంగా కలుసుకోవడం పడలేదుగాని, కలుసుకోవడానికి వెడుతున్న ఒక స్నేహితుడితో "సైగల్‌ను గురించి పంకజ్ ఏమంటారో కనుక్కో"మని చెప్పి పంపాను ఆ మిత్రుడితో పంకజ్ అన్న ఒక వాక్యం ఇప్పటికీ నాకు బాగా జ్ఞాపకం: "సైగల్‌తో నేను జీవించాను" అన్నారట ఆయన.

పంకజ్ మల్లిక్ పేరు తలుచుకుంటే ఒకనాడు మన చలన చిత్ర రంగాన్ని జాజ్వల్యంగా ప్రకాశింపజేసిన న్యూ థియే



సంగీతశిల్పి పంకజ్ మల్లిక్

టర్స్ సంస్థ జ్ఞాపకం వస్తుంది బొంబే టాకీస్, ప్రభాత్, రంజిత్, మినర్వా మొదలైన సమకాలిక సంస్థలెన్నో వుండేవి కాని, అన్నిటికి మకుటాయమానం న్యూ థియేటర్స్. దాని సారథి బి. ఎన్. సర్కార్ కాగా, దానిలో దేవకీబోస్, నితిన్ బోస్, పి. సి. బారువా వంటి గొప్ప దర్శకులుండేవారు. పంకజ్ మల్లిక్, ఆర్. సి. బోరల్, తిమిర్‌బరన్, కమల్‌దాస్ గుప్త వంటి వారు సంగీత దర్శకులు. సైగల్, పహారీ సన్యాల్, కన్నన్‌బాల, జమున, లీలా దేశాయి, ఉమా శశి, పృథ్వీరాజ్, జగదీశ్, అంధ గాయకుడు కె. సి. డే. వంటివారు నటవర్గం. బిమల్‌రాయ్, నితిన్ బోస్ వంటి కెమెరామెన్. కెదార్ శర్మ వంటి గేయ రచయితలు ...

సినిమా సాంకేతిక విషయాల మీద ఆధారపడిన కళ కావడంవల్ల ఎంత గొప్ప చిత్రమైనా, కొన్నేళ్లలో పాతబడిపోతుంది. అందుచేత సాంకేతిక విషయాలలో న్యూ థియేటర్సు చిత్రాలను ఈనాటి వాటితో పోల్చకూడదుగాని, కథలలో, దర్శకత్వ ప్రతిభలో, భావనలో, చిత్రణలో, నిజాయితీలో తప్పకుండా పోల్చవచ్చు. పోల్చితే,

ఈనాటి పెక్కు చిత్రాల కంటె అవి ఎంతో ఎత్తున కనబడతాయి ఆ కోవకి చెందిన విద్యాపతి, చండీదాసు, దేవదాసు, కపాలకుండల, నర్తకి, జిందగి, ప్రెసిడెంట్, స్ట్రీట్ సింగర్, దుష్మన్, ధర్తీమాత, లగన్, జవాబ్ మొదలైనవి ఏనాటికీ గొప్ప చిత్రాలే.

ఆ సంస్థ చరిత్రతో ముడిపడిన సంగీత దర్శకుడు, గాయకుడు పంకజ్ మల్లిక్. 1933-45 మధ్య కాలంలో సైగల్ పేరుతోపాటు పంకజ్ మల్లిక్ పేరు దేశమంతా మారుమ్రోగేది. 'కపాల కుండల' చిత్రంలో అతడొక చిన్న వేషం వేసి, ఒక నర్తకి నృత్యానికి పాడిన పాట 'పియా మిలన్‌కో జానా' అనాటి యువక లోకాన్ని ఉర్రూతలూగించింది.

పంకజ్ కుమార్ మల్లిక్ ప్రధానంగా సంగీత శిల్పి. శిల్పం మీదనే అతనికి దృష్టి ఎక్కువనిపిస్తుంది. ఏ పాటుని తీసుకున్నా దాన్ని ఒక అద్భుత శిల్పఖండంలాగ చెక్కి చెక్కి, నగిషీలుపెట్టి వదిలిపెడతాడు. అతని గొప్ప పాటలలో తాజ్‌మహల్‌లో లాగ ఒక గొప్ప సిమెట్రీ, పర్‌ఫెక్షన్, ఫినిష్ వుంటాయి. చరణానికి చరణానికి, చరణంలో పాదానికి పాదానికి బ్యాలన్స్ వుంటుంది. ఒక పాదం హెచ్చుస్థాయిలో, మరొకటి తగ్గుస్థాయిలో. ఆ రెండిటి మధ్య

స్థాయిలో మరొకపాదం, తిరిగి ఆ మధ్య స్థాయిలో ఇంకొక పాదం— ఇలాగ ఒక సుందరమైన కల్పన తయారవుతుంది.

అతని ఆర్కెస్ట్రేషన్ విలక్షణంగా వుంటుంది. బ్యాక్ గ్రౌండ్ వాద్యాలు పాట ఫణితిని అనుసరించి వుండడం మామూలు పద్ధతి. కాని, పంకజ్ మల్లిక్ వాద్య దర్శకత్వం పాట ఫణితితో సంబంధం లేకుండా, ఒక విధంగా పాటకు కౌంటర్ పాయింట్ లాగ వుంటుంది. కేవలం బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌ను విడదీస్తే కొత్త పాట తయారవుతుం దని పిస్తుంది.

ముఖ్యంగా నృత్య గీతాలకు మ్యూజిక్‌ను కూర్చడంలో పంకజ్‌కు అతడే సాటి. "పియా మిలన్‌కో జానా" నృత్య గీతమే. అలాగే "నర్తకి" చిత్రంలో "మద్ భరీ" మరొక నృత్య గీతం. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌కు పాట ఫణితికి దాదాపు సంబంధమే లేదు. దేనిదారి దానిదిగా వుంటుంది. అయినా, ఆ రెండూ కలిసి ఒక గొప్ప సంగీత ఖండాన్ని సృష్టించాయి. ఆ పాటలో అతడు కల్పించిన మోస్తరు మధుర ధ్వనులను నేను మళ్ళీ ఎక్కడా వినలేదు. సుమారు 30 ఏళ్ళ క్రిందట అన్ని వాద్యాలను అంత ప్రతిభతో వాడడం గొప్ప విశేషం "ముక్తి" చిత్రంలో "షరాబీ సోచ్‌నక్ మత్ వాలీ" అనేది ఇంకొక నృత్య గీతం. దాని ఆర్కెస్ట్రేషన్ కూడా అలాంటిదే.

ఎంత వరకు నిజమో తెలియదు గాని, బెంగాలీలకు శాస్త్రీయసంగీతం — హిందుస్తానీ, కర్నాటక సంప్రదాయంలాగ — పెద్దగాలేదని చెబుతారు! వారిది ఎక్కువగా భజన సంప్రదాయానికి, జానపద రీతులకు సంబంధించిన సంగీతమట. దాన్ని ఆధునికం చేసిన వారిలో, అంతే కొంత పాశ్చాత్య సంగీతపు ఛాయలను కూడా ప్రవేశ పెట్టినవారిలో రవీంద్రనాథ్ టాగోరును, ఆయన ఒక సోదరుడిని పేర్కొంటూరు ఏమైనా బెంగాలీ సంగీతం తరహా వేరు. ఆ సంగీతానికి మరింత మెరుగులు పెట్టిన వారిలో పంకజ్ మల్లిక్ ముఖ్యుడనికూడా చెబుతారు. అతని సంగీతంలో బెంగాలీ సాంప్రదాయక ధోరణి, కొంత పాశ్చాత్య ప్రభావం కూడా కనిపిస్తుంది. అయితే, ఈనాటి రాక్ ఎన్ రోల్ ఇమిటేషన్లలా కాకుండా, ఆ రెంటిని మేళవించడంలో నే అతని నేర్పు కనబడుతుంది. "ప్రాణ్ చాహె నైనన చాహె" అనేది అతని గొప్ప పాటల్లో ఒకటి కాదు గాని, దానికి అతడు పూర్తిగా పాశ్చాత్య ధోరణిలో కూర్చిన మ్యూజిక్ అతని అర్టిస్ట్రీకి మచ్చుతునక.

"మంజిల్" చిత్రంలో గావుసు "సుందర నారీ ప్రీతమ్ ప్యారీ" అనే పాట పాడేనాటికి అతడు విన్నవాడై వుండాలి. అతి మధురమైన అతని పాటలలో అదొకటి. ఆ తరవాత పాటలలో కనబడే అతని మేనరిజమ్స్ ఆ పాటలో చాలా తక్కువగా కనబడతాయి.

"కపాలకుండల" లోదే "యూదర్‌భరే", "నర్తకి"లో "ఏకాన్ అజ్ ఆయా", "ముక్తి"లో "కోన్ దేశ్ హై జానా" మరికొన్ని గొప్ప పాటలు.

ఆర్. సి. బోరల్, పంకజ్ మలిక్, వీరిద్దరే న్యూ థియేటర్స్ చిత్రాలకి ఎక్కువగా మ్యూజిక్ ఇచ్చేవారు. వీరిద్దరిలో బోరల్ కంటె పంకజ్ చిత్రాలు ఒక్క పిసరు ఎక్కువేమో. బోరల్ సంగీత రచనలో పంకజ్‌కు తీసిపోడుగాని, పంకజ్ స్వయంగా గాయకుడు కావడం అతని కీర్తిని ఇనుమడింపజేసింది.

పంకజ్ కొన్ని చిత్రాలలో స్వయంగా నటించాడు కూడా. అతడు హీరోగా నటించిన చిత్రం "డాక్టర్." ఆ చిత్రంలో ఆ పాత్ర కోసమే అతడు పుట్టాడో, ఆ పాత్ర అతని కోసమే పుట్టిందో అనిపించే విధంగా పంకజ్ నటించాడు. అందులో అతడు పాడిన అరు పాటలు — ముఖ్యంగా "చలే పవన్‌కీ చాల్", "ఆయిబహార్ ఆజ్", "గుజర్‌గయా" ఆ రోజుల్లో దేశమంతా విరగబడి విన్నది.

అది 1942లోనో 43లోనో వచ్చినట్టు గుర్తు. అదిఅతనికీర్తికిపరాకాష్ఠ. ఆ తర్వాతకూడా అతడు చాలా చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించాడు గాని, క్రమంగా అతని పేరు మరుగున పడసాగింది. కొన్నాళ్ళకు సైగల్ బొంబాయినుంచి తిరిగివచ్చి న్యూథియేటర్స్‌వారి "మై సిస్టర్"లో నటించాడు. దానికి మళ్ళీ పంకజ్ సంగీతం ఇచ్చాడు. ఆ చిత్రంలోని రెండు పాటలను —"దో నైనా", "ఛుపో నా"— సైగల్‌తో పోటీ కోసమా అన్నట్టు తాను విడిగా రికార్డు లిచ్చాడు.

పంకజ్ సినిమా పాటలొక ఎత్తు; సంగీత దర్శకత్వం ఒక ఎత్తు, విడి రికార్డులొక ఎత్తు. సినిమాలలోకి రాకముందే అతడు గొప్ప గాయకుడుగా పేరు కెక్కాడు. "రవీంద్ర సంగీత్"ను పాప్యులర్ చేసినవాళ్ళలో అతడు ముఖ్యుడు. బెంగాలీ సంగీతం ఇష్టమైన వాళ్ళకు అవి బాగానే వుంటాయి. నాకు చాలా నచ్చిన పాటలు—

"తుమికి కేబల్ ఛబీ" (టాగోర్), "మరణేర్ తోర్ ఎలో పాషే" "జెదిన్ తోమార్" అనేవి.

ఇవికాక హిందీ పాటలు చాలా వున్నాయి "నాకర ఇత్‌నప్యార్"

'ప్రేమ్ జేల్ వహ్తాతేన పత్తే', 'మై నేఆజ్ పియా పెహూతోంగా ప్యాలా', 'ఏ రాతే ఏ మౌసమ్' 'యాదాయె కెన ఆయే తుమ్హారీ' 'తేరెమందిర్ కా హూ దీపక్' మొదలైనవి. మొత్తం పంకజ్ మలిక్ పాటలన్నిటిలో ఉత్తమోత్తమమైన ఒక్కదాన్ని పేర్కొనవలసివస్తే నేను నిస్సంకోచంగా 'ఏ రాతే ఏ మౌసమ్ ఏ హసనా' ఉదహరిస్తాను.

పంకజ్ పాట నిర్మాణంలో మరొక విశేషాన్ని ఇక్కడ పేర్కొనాలి. ఒక గీతంలో నాలుగు చరణాలుంటే, అన్నిటికీ అన్ని వేరు వేరు ఫణితులు అతడు కూర్చేవాడు. ఆ కాలంలో చాలమంది సంగీత దర్శకులు అదే పద్ధతి అనుసరించేవారు. ఈ పద్ధతి మారిపోయి, పాటలో అన్ని చరణాలకు ఒకే ఫణితిని ఇవ్వడం నౌషాద్‌తోనే ఎక్కువగా వాడుకలోకి వచ్చిందనుకుంటాను. ఉదాహరణకు 'రతన్'లో 'రుమ్‌ఝుమ్ బరసే బాచల్ వా' అనేపాటలో అన్ని చరణాలకు ఒకటే ఫణితి. తరువాత సంగీతదర్శకులంతా ఈ పద్ధతిలోనే ట్యూన్లు కడుతున్నారు. వారిమీద నాకు గౌరవం లేదని కాదు. అయినా, నాకు మొదటి పద్ధతిలో ఎక్కువ సంగీత శిల్పం కనిపిస్తుంది.

ఈ రోజుల్లో కాలేజీ విద్యార్థుల్లో ఎందరు ఆంధ్రా రఫీలు, తలత్‌లు, ముఖేష్‌లు, లతాలు, గీతాలు ఉన్నారో నాకు తెలియదు. మా చిన్నతనంలో మాత్రం దాదాపు ప్రతి కాలేజీలోను ఒక ఆంధ్రా సైగల్, ఆంధ్రా పంకజ్ మల్లిక్ ఉండేవాడు. ఒక సైగల్ కాలేజీ విద్య పూర్తి చేసుకుని పోగానే కొద్దిరోజుల్లో మరొకడు తయారయేవాడు. సైగల్, పంకజ్‌ల సంగీతం మీద ఆ రోజుల్లో మోజు అలాంటిది. నా మటుకు నేను ఒక చిన్న సైజు పంకజ్‌గా కొందరు మిత్రుల మధ్య చెలామణీ అయ్యేవాణ్ణి. 1945లో కలకత్తా వెళ్ళి పంకజ్ దగ్గర కొన్నాళ్ళు సంగీత శుశ్రూష చేయాలని నేను వేసుకున్న ఒక పథకం కేవలం కలగా, తీరని కోరికగానే మిగిలిపోవడం వల్ల ఆంధ్రదేశం ఒక గొప్పగాయకుని నష్టపోయిందని చెప్పే అహంభావం నాకులేదుగాని, వ్యక్తిగతంగా నా దృష్టిలో అది నా దురదృష్టమనుకుంటూవుంటాను.

క్రమంగా చలన చిత్రాల నిర్మాణ పద్ధతుల్లో, సంగీత ధోరణుల్లో ప్రజల అభిరుచుల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. న్యూ థియేటర్స్ సంస్థతోపాటు పంకజ్ మల్లిక్ కూడా మరుగున పడిపోయాడు. ఆయన ఏం చేస్తున్నాడో ఇప్పుడు?

—సవ్యసాచి

□□□

పొట్టి కథలు

ఒక ఆసామీ కాఫీ హోటలుకు వెళ్ళి సర్వరును ఇడ్లీ పట్టుకు తమ్మన్నాడు. సర్వరు తెచ్చాడు.

ఆయన సర్వరును పిలిచి "ఇడ్లీ వాసనగా వుందేమయ్యా? నిన్నటిదా, ఏమిటి?" అన్నాడు జబర్దస్తీగా.

"నిన్న ఆదివారం కదండీ; మా హోటలుకు సెలవు" అన్నాడు తాపీగా సర్వరు.

●

బిచ్చగాడు :— ధర్మం బాబూ.

పెద్ద మనిషి:— వెళ్ళు, వెళ్లు.

బిచ్చగాడు :— ఒక పాతగుడ్డ ఇప్పించండి.

పెద్దమనిషి :— లేదు.

బిచ్చగాడు :— కాస్త అన్నమయినా పెట్టించండి.

పెద్దమనిషి :— అన్నం లేదు.

బిచ్చగాడు :— ఒక పైసా అయినా ఇవ్వండి.

పెద్దమనిషి :— నా దగ్గర పైసా గూడా లేదు.

బిచ్చగాడు :— అయితే నాతో రండి. మనిద్దరం కలిసి అడుక్కుందాం.

— టి. విష్ణుమూర్తి,
హైదరాబాదు

●

అప్పారావు :— సుబ్బారావ్! నీకో శుభవార్త చెప్తాగాని, ఓ అయిదు రూపాయలు అప్పిద్దూ.

సుబ్బారావు :— సారీ! అప్పారావ్. ఉంటే నీ కివ్వడానికేం? ఇంతకీ ఆ శుభవార్త ఏమిటి?

అప్పారావు :— "ఆ! ఏముంది! నీకు మనియార్డరొచ్చింది.

పరీక్షహాలులో ఓ విద్యార్థి ప్రక్కవాణ్ణి టైం అడుగుతున్నాడు. దాన్ని గమనించిన టీచర్ మహాశయుడు కోపంగా ఆ విద్యార్థి దగ్గర

కొచ్చి ఏమి అడుగుతున్నావని గదమాయించాడు.

'టైం అడిగాను' అని విద్యార్థి సమాధానం.

'మీకేది కావాలన్నా నన్నడగాలి కాని, ప్రక్కవాళ్ళ నడక్కూడదు. తెలిసిందా?' వాచరు మందలింపు.

దానికా విద్యార్థి తపీమని 'నాకి లెక్క రావటంలేదు. చెప్పండి' అన్నాడు.

— పెదప్రోలు రామకృష్ణస్వామి,
వరంగల్.

●

ఒక ఇల్లాలు బంధువులతో కబుర్లు చెబుతూ 'మా ఆయన నిజంగా దేవుడి వంటి వారనుకో. నోట్లో నాలిక లేదు' అంది.

'ఉందో లేదో ఎవరు చూశారు? నువ్వు ఆయన్ని అసలు నోరు తెరవనిస్తేగా!' అంది ఆవిడ చెల్లెలు.

జి. వి. కె. మూర్తి,
విజయవాడ.

●

ఒక బీద రచయిత ఒకగొప్ప సినిమా నిర్మాతకు ఉత్తరం రాశాడు: తను ఒక నాటకంరాసినట్టు, అది సినిమాకు బాగా పనికొస్తుందని, అవకాశమిస్తే ఒకసారి స్వయంగా వచ్చి వినిపించగలనని

కొత్త కథలకోసం వేటాడుతున్న నిర్మాత వెంటనే రమ్మని రాశాడు. రచయిత వస్తానన్న టైముకి డైరెక్టరును కూడా పిలిచాడు నిర్మాత.

రచయిత వచ్చాడు. నిర్మాతను, డైరెక్టరును, ఖరీదైన సోఫాలు, హంగామా అంతా చూసి గజగజ వణికిపోతూ ఒక సోఫాలో ఒదిగొదిగి కూర్చున్నాడు. పైగా అతనికి బ్రహ్మాండమైన నత్తి. ఎలాగైతేనేం కష్టపడి నాటకమంతా చదివి నిర్మాతకి వినిపించాడు.

అంతా విన్నాక నిర్మాత 'సరే, మీరు ఆ పక్కగదిలో కూర్చోండి. మళ్ళీ పిలుస్తాను' అన్నాడు.

అతడు వెళ్ళిపోయాక నిర్మాత ఎగిరి గంతేశాడు. 'ఈ నాటకం తీసుకుందాం. కొత్తరకం ట్రీట్‌మెంట్. ష్యూర్ హిట్!' అన్నాడు.

'ఏముందీ ఇందులో కొత్తదనం' అన్నాడు డైరెక్టరు.

'భలే వాడివయ్యా! బోలెడు న్యూనెస్! చూడు. ఆడ, మగ ప్రతిపాత్రకి రచయిత నత్తిపెట్టాడు. నత్తితో మాట్లాడని పాత్ర ఒక్కటీ లేదు. జనం విరగబడి నవ్వలేక చస్తారనుకో' అన్నాడు నిర్మాత.

—ఎస్. వి. ఆర్., విజయవాడ.

□□□

రవణ అప్పటికే అయిదుసార్లు తలుపు తట్టాడు కమల తలుపు తెరవనూలేదు. 'లోపలనుండి వస్తున్నా' అన్న జవాబు యివ్వనూ లేదు.

ఒకవేళ నిద్రపోతోందేమో!... అయినా, సాయంత్రం ఆరుగంటలకు నిద్రేవిటి? రవణ మొదట్లో విసుక్కున్నా, వెంటనే నవ్వుకున్నాడు. కొండలమీదుగా వచ్చే చల్లగాలిలో మిళితమైన రకరకాల పువ్వుల క్రొంగొత్త పరిమళంలా ఆ నవ్వు

దగ్గర స్టూలుమీద కూర్చుని కొండల బారినుండి తప్పి బయటపడ్డ నీటి ప్రవాహం వంక కాబోలు చూస్తోంది!

అలా తనుకూడా గండం గడిచి బయట పడాలనా?

చలిగాలి వంటికి పడదని ఎన్నో సార్లు హెచ్చరించినా వినిపించుకోదు.

కిటికీ తలుపులు తెరచి వుంచింది

ఆమెను నిందించి లాభం లేదు.

వచ్చిన కొత్తలో తను కూడా

అనురాగానికి అవధులు

ఘుమఘుమ లాడింది... అవును మరి. కమల నిద్రపోవడానికి వేళా పాళా వుండదు. ప్రస్తుతం ఆమె శరీరస్థితి అలాంటిది. అతను చరచర మెట్లుదిగి కిటికీ దగ్గరకు వచ్చాడు. నేలమట్టానికి ఎగువగా ఇల్లుకట్టబడి వుండటం వలన కిటికీలోంచి తొంగి చూడటం కుదరదు. అందుకని, వారగా వున్న బండరాయిమీద బ్యాలన్సుచేస్తూ నిలబడి కిటికీ వూచ అందుకుని, లోపలకు పరీక్షగా చూశాడు...

ఊహూ... కమల నిద్రపోవటం లేదు ఎదురుగావున్న మరోకిటికీ

అలాగే మైమరచి, గంటల తరబడి ప్రకృతి నిజస్వరూపాన్ని దర్శిస్తూ అమృతానందం అనుభవించేవాడు

ఉద్యోగం దొరకగానే, హెడ్ ఆఫీసులోకాని, సైట్ దగ్గరకాని పని చేయవచ్చన్నారు.

పట్నపురొదకు దూరంగా వుంటానన్నాడు.

రెండు నిముషాలు గడిచినా ఆమె ఏకాగ్రతలో ఎలాంటి కదలిక కనపడలేదు.

పక్షిలా 'కిచకిచ' మన్నాడు. ఆవులా అంబా అన్నాడు

కమలవులిక్కిపడి అటూ యిటూ బెదురుగా చూసింది.

అతను కిటికీకింద దాక్కున్నాడు. ఒంటరిగా వుండటమంటే ఆమెకు వల్లమాలిన భయమట... అందుకని మరింత ఏడిపిద్దామని—

తలుపు తట్టగానే తెరిచింది... ఆ వెనక విరుచుకు పడింది.

'మీరా?... అసలే ఒక్కర్తెనూ యింట్లో బిక్కుబిక్కుమని ఇదవుతుంటే అగ్గిలో ఆజ్యంలా మీరు...'

మాటలు పూర్తి చేయనీయకుండా ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. కొత్త పెళ్ళికూతురులాగ సిగ్గుపడింది.

"ఇంతకూ అబ్బాయేమంటాడు? ఇంకా ఎంతకాలం ఆగమంటాడు?"

"అబ్బాయి నెవరన్నారు?... అమ్మాయే!" అంటూ అందరి ఇల్లాళ్ళకు మల్లే చొక్కా బొత్తాలు సరిచేసింది.

రమణ చటుక్కున ఆమెను వదలి రెండడుగులు ముందుకు వేసి వెనక్కి తిరిగి ఆమె కేసి చూశాడు. అందాన్ని దూరంనుండి చూసి ఆస్వాదించటం ఓ ప్రత్యేకమైన అనుభవమంటాడు.

అతనిలా అనుకుంటాడు...

అమ్మాయిలందరూ వాలు జడలు వేయటం ఆమెదగ్గర్నుండే నేర్చుకోవాలి.

నోరు విప్పకుండా ఎన్నో ప్రశ్నలకు చిత్రంగా జవాబిచ్చే అలాంటి కళ్ళు ఎక్కడో కోటికొకటి కనిపిస్తాయి... వెన్నెలను స్నోలా రాసుకున్న ముఖం— చూడగానే ముద్దు పెట్టుకోవాలనిపించే అందమైన ముక్కు, పెదిమల్ని చూసి సిగ్గుతో తలవంచుకునే గులాబీ పూలు—

అలా వూహిస్తూ తన్మయత్వం చెందాడు.

అతను బట్టలు మార్చుకుని, పీకి అందుకునేలోగా కమల వేడి వేడి కాఫీ అతని ముందుంచింది.

"కమలా!... మళ్ళీ ఎందుకో బాధపడుతున్నావు. కంటికి రెప్పలా పువ్వుల్లో పెట్టి పూజించినా, అప్పుడప్పుడు దిగులు పడుతున్నావ్.. ఈ ఒంటరితనం ఇంకా మూడు నెలలే — ఆ తరువాత నే నెవరో కూడా నీకు గుర్తుండను. వాడితో ఆడుకోవటం-నవ్వటం... అమ్మో అప్పుడే చిరునవ్వు మొలకెత్తేస్తోంది!... వాణ్ణి రకరకాలుగా సింగారించి మురిసిపోవటం.. అదుగో! మళ్ళీ దిగులు మొదలు!"

ఆర్. యం. చిదంబరం



"అదికాదండీ! నాదొక్క మనవి. మీరు వింటానంటే విన్నవించుకుంటాను –" అంది నవ్వటానికి యత్నిస్తూ.

"సరే! వింటాన్నానుకని అనుగ్రహిస్తావనలేవుసుమా!..."

"అదే!... ఆ మాటే! రెండు నెలల క్రితం నాలుగు సార్లన్నాను –

"నిన్నటి మాటే నాకు జ్ఞాపకం వుండదు ... అలాంటప్పుడు–"

"అదేనండీ ... పురిటికి మా యింటికి పంపమని" అంది భయం భయంగా.

రవణముఖం ఒక్కసారి ఎర్ర బడింది. కళ్ళల్లో వున్న చిలిపితనం ఒక్కసారిగామాయమై, ఆ స్థానంలో కాఠిన్యం తలెత్తింది.

రవణ ఆమెను ఓ సారి "ఎక్స్‌రే" లా చూసి నవ్వుకున్నాడు. పాపం! ఆరునెలల గర్భవతి. తను వుదయం తొమ్మిదింటికి వెడితే సాయంత్రం ఆరుగంటలకు వస్తాడు. చుట్టుపట్ల కబుర్లతో కాలక్షేపం చేసేందు కెవరూ లేరు. అలా ఒంటరితనంతో పెనవేసుకున్న కమలమీద కన్నెర్ర ఋతరామూ న్యాయంకాదు. అందు కని శాంతించాడు.

"నా రెండు కళ్ళకంటె నువ్వు నాకు ముఖ్యం–నిన్ను నేనెలా అర్థం చెసుకున్నానో అలాగే నువ్వుకూడా నన్నర్థం చేసుకోడానికిప్రయత్నించు. ఎన్నోసార్లు మీ యింటి ప్రసక్తి తేవద్దన్నాను. కాని నువ్వు విని పించుకోవటం లేదు. నాకేదైనా తలవంపుజరిగితే అదినీకు మాత్రం వర్తించదా ?... మీనాన్ననన్నెన్ని విధాల మోసం చేశాడో కూడా తెలుసుండీ పుట్టింటికి వెడతాననటం పొగబాటు. వందోసారివివరిస్తున్నా అక్కడమాత్రం అదనంగా జరిగే దేవిటి ? మోస్ట్ మోడరన్ నర్సింగ్ హోంలోనీకు సీటుసంపాదించాను

అనురాగంతో ఆదరించేందుకు నేను సరేసరి. సాయపడేందుకు ధైర్యం చెప్పేందుకు అత్తయ్యవుంది ఇంకా ఏంకావాలి ? మా వయ్య కారు, ఇరవైనాలుగు గంటలూ నీ ఆర్డరు కోసం వేచి వుంటుంది. కనుక ఆ తలపులకు తలుపులు మూసెయి నా బంగారు రాణివి ..."

కమల ఏం చేస్తుంది ? ఎలా వివరిస్తుంది? తొలి కానుపు పుట్టింటో జరగాలని ప్రతి తల్లి వాంఛిస్తుంది. ఆ అనుభూతి అందులోవుండే తియ్యదనం, తృప్తి ఆత్మీయత మగవారికెలా అర్థమవు తాయి? తలిదండ్రులు బద్ధవైరులైనా ఈ ఒక్క సందర్భంలో దేవతలు – వారిపంచన వుండటం కంటె కావల సిన దేమీలేదు. పుట్టిల్లు గుడిసైనా– అది పల్లెటూరైనా ఫరవాలేదు కమల ఈ అభిలాష అతనికి వివరించి అంగీకరించమని ప్రాధేయ పడింది

"సరే!... తయారుగా వుండు రేపు బండిలో వెళ్ళవచ్చు" అని పేపర్లో పడ్డాడు.

ఆ మాటల వెనకవున్న నిజంతెలి సిన కమల ఇంక ఆ ప్రసక్తి మానుకుంది.

ఆ నాటి అంగ్ల పత్రికఅందుకని,

"ఏవండీ!... ఇక్కడ, ఈ మాటకు అర్థం బోధపడటం లేదండి" అని వేలెట్టి చూపింది.

ఎలా తెలుస్తుంది? నాకిచ్చిన మాటను మీ నాన్న కాపాడివుంటే ఇలా అడిగేదానివి కావు..." అంటూ ఏదో అనబోయాడు.

కమల రెండు చేతులనూ చెవులు మూసుకుని "ఇంక చాలు ... ఆ పురాణ పఠనం వద్దు" అంది.

> భార్య: 'మన పెళ్ళయి ఇవాళ్టికి రెండేళ్లు. ఇవ్వాళ ఏం చేద్దాం?'
>
> భర్త: రెండు నిమిషాలు మౌనంగా నిలబడదాం.

రవణనవ్వి "నీకు వినటానికి విచిత్రంగా వుందేమోకాని, నాకు మాత్రం ఎన్నిసార్లు పఠించినా పసందుగానే వుంటుంది" అన్నాడు.

కమల వంటింట్లోకి నడచింది.

రవణ ఆలోచనలో పడ్డాడు.

తనకుమాత్రం కమలను పుట్టింటికి తోలి కాన్పుకు పంపాలని లేదూ? కొండంత ఆశవుంది కాని, ఆ మనిషి— ఆ మామగాడు తనని జిత్తులమారి నక్కలా మోసగించాడు. "నీ కూతుర్ని నువ్వే ఇంట్లో వుంచుకో" అని తను కసిరి కొట్టవచ్చు—కాని ఆ అయస్కాంతం లాంటి కళ్లు "ఏవండీ!... మరి!" అంటూ నవ్వుతూ ఎప్పుడూ తనను పిచ్చివాణ్ణి చేస్తాయి. వాటిని వదలి ఎలా జీవించటం?

ప్రధానం జరిగే ముందు మావయ్య షరతు పెట్టాడు. 'అబ్బాయి పెద్ద చదువులు చదువుకున్నాడు. అమ్మాయింకా మెట్రిక్ చదువుతోంది. మీరేమో పెళ్ళికి తొందర పడుతున్నారు అతను కూడా తొందర పడుతున్నట్టు కనిపిస్తున్నాడు. ఈ కాలంలో కనీసం స్కూలు ఫైనలైనా ప్యాసవటం ఎంత అత్యవసరమో నేను వివరించ నక్కర్లేదు. రేపో మాపో దురదృష్టం కొలదీ ఏదైనా...'

"ఈ శుభసమయంలో అవేం మాటలండీ?" అని ఎవరో విసుక్కున్నారు.

"నిజాన్ని నిజంగానే చెప్పాలి స్వామీ!... తమ కాళ్ళమీద నిలబడవలసి వచ్చినప్పుడు ఎం. ఏ. అయ్యాడా దిక్కులేనప్పుడు, ఉత్త స్కూలు ఫైనలెంత మాత్రం?

అందుకని పెళ్ళయ్యాక, అమ్మాయి చదువు పూర్తి చేయించవలసిందే! ఏరా?... ఏమంటావ్? అంతదాకా ఒంటరిగా వుండగలవా?" అని మామయ్య కన్నుగీటి నవ్వాడు. వయసు మళ్ళినా, చిలిపితనం పోలేదు మామకి.

"మీరన్నది అక్షరాలా నిజం మామయ్యా! రేపు పెద్దపెద్ద పార్టీలకు వెడితే, పెళ్ళాం ఏం చదువుకుందంటే ఏం చెప్పను?" అన్నాడు ధైర్యంగా.

"తప్పకుండా పూర్తి చేస్తుంది. ఆ మాత్రం నాకు తెలియదూ?... అ కాక అమ్మాయి స్కూల్లో ఫస్టు. అ ంటిప్పుడు, ఈ నాలుగు నెలల కాలం, ఇంతదాకా భద్రంగా దాచిన రత్నాన్ని సముద్రంలోకి విసిరివేయగలనా?" అన్నాడు కమల తండ్రి.

అందరూ "సరే" నని ముందుకు నడిచారు.

మొదటి రాత్రి.

అవీ ఇవీ — అన్నీ మాట్లాడుకున్నాక, రమణ అసలు ప్రశ్నను లేవదీశాడు.

"స్కూలుకు ఎన్ని రోజులు సెలవు పెట్టావు?"

"చాలా... చా... లా రోజులు" అని పెద్ద దీర్ఘం తీసింది.

"అంటే?..." అర్థంకాక అడిగాడు.

"అంటే... అంటే... ఇంక నేను

చదవ దలచుకోలేదు. అంతే స్కూలుకు వెళ్లను.

"అంతే ... అంతే ... స్కూలు ఫైనలు పూర్తి చేయనన్నమాట? అవునా?..."

"ఎందుకు చేయను? మీరు గురుత్వం వహిస్తే..."

రమణకు వళ్లు మండింది. ఇందులో ఏదో కుట్ర వున్నట్టు మసగ్గా కనిపించింది. ఆమె భుజాలు రెండూ ఒక్కసారి కదిపి, ముఖం పైకెత్తి "డొంక తిరుగుడుగా సమాధానం చెప్పకు ... ఉన్న మాట రివ్వునపోయే తుపాకీ గుండులా సూటిగా చెప్పు" అని గదమాయించాడు.

"పెళ్ళయ్యాక చదువుకోటం నాకు సిగ్గుగా వుందండీ... అందరూ ఏడిపిస్తారు. సెలక్షను పరీక్షలు దగ్గర కొస్తున్నాయి. ఏ సబ్జక్టులో నైనా ఫెయిలయితే ఉడికిస్తారు. అందుకని..."

"అందుకని, నన్ను ఏప్రిల్ ఫూల్‌ని చేశారన్నమాట! అదంతా పనికిరాదు. నువ్వు చదివి తీరాల్సిందే!" అన్నాడు.

కమల నవ్వి వూరుకోటంతో అతని మనసు కొంచెం తేలిక పడింది.

ఆ మర్నాడు మామగారితో ఈ ప్రసక్తి తెచ్చాడు.

"పెళ్ళయ్యాక ఎవరైనా చదువుకుంటారంటయ్యా?" అని ఆయన నవ్వేసి వూరుకున్నాడు. రమణ కుతకుత లాడుతూ ఈ కేసుకు ముఖ్య సాక్షైన మావయ్య వంక చూశాడు. ఆయన మరింత గట్టిగా నవ్వి "మీ మామగారి మాటలు నిజమేనోయ్! ... అయినా నీ పెళ్ళానికింకా చదువెందుకోయ్?... ఉద్యోగాలు చేస్తుందా యేమిటి? నువ్వు పెళ్ళి పెడాకులు లేకుండా అలా వూళ్ళో తిరుగుతావేమోనని అలా నటించి, ఒప్పించి మెడ వంచాను. అంతే" అన్నారు.

రమణ మొదట్లో తెల్లబోయి, తరువాత కమలను మరీ బాధ పెట్టటం ఇష్టంలేక తన కోరికను చెరిపేశాడు.

ఆ ఉదంతం అంతటితో అంతమైనా బాగుండేది.

నెల రోజులు పోయాక, కమల–పాపం, వెర్రిబాగుల్ది – అమాయకురాలు – నిజాన్ని బయటపెట్టింది.

"నువ్వు చదువుకుంటే ఎంత బాగుండేది! స్కూలు ఫైనలు ప్యాసవగానే అభినందిస్తూ టెలిగ్రాం ఇవ్వాలని, బహుమతిగా వాచీ పంపాలని ఎన్నో కలలు కన్నాను. అన్నీ అడియాసలయ్యాయి" అని వాపోయాడు.

"నన్నేం చెయ్యమంటారు

చెప్పండి? నేను చదువుకుంటా ననే అన్నాను. నాన్న వద్దని మండి పడ్డారు. పెళ్లయ్యాక చదవటం తప్పటు...'

"మరి చదువుకోటం సిగ్గన్నావు?..."

కమల కిలకిల నవ్వింది. రవణకు అర్థమైంది.

కుర్చీలోంచి అమాంతం లేచి ఆకాశమంత ఎత్తున ఎగిరిపడ్డాడు.

"ఏవిటేవిటి?... అలాగా?... అదా సంగతి! ... ఇన్నేళ్ళొచ్చినా అబద్ధం ఆడారన్నమాట- గ్లాస్కో పంచె - సిల్కు లాల్చీ - జరీ కండువా - రాళ్ల వుంగరం - అన్నీ పెద్దమనిషిలా బయటి వేషాలు - లోపలంతా విషం - నన్ను వెర్రి వెధవకింద జమకట్టారు. నా జీవితాశయాన్ని భస్మం చేశారు. ఆయన్ని వూరికే వదలను. సరైన సందర్భం దొరకగానే దెబ్బకు దెబ్బ తీస్తాను చూడు... నన్ను గురించి మీనాన్నకింకా పూర్తిగా తెలియదు" అని చిందులు తొక్కాడు.

నోరు జారి నిజం బయటపడ్డందుకు కమల గజగజలాడింది. తన్ను తాను నిందించుకుంది. తనకు దైవ సమానమైన నాన్నను ఎంతెంత మాటలన్నారు?

బుద్ధి చెబుదా మనుకున్నా రవ [illegible] [illegible] శం దొరకలేదు అసలు అం[illegible] అవకాశం లేదుగా! [illegible]పుడు ఏదో కుంటిసాకు [illegible]లను పుట్టింటికి పంపి, తిరి[illegible]రాకుండా, రా[illegible] [illegible]ద్దా మనుకున్నాడు.. [illegible]మనస్కాంతం లాంటి [illegible]...

[illegible] ఇన్ని చదువులూ [illegible] ఇంతటి నాగరికతను, [illegible] వంటు పూసుకుని, ఓ [illegible] విషయానికి ముగ్ధకు ఇంత[illegible]గుణమైన శిక్ష విధిం[illegible]

"[illegible]కాలం, ఖర్మ కలిస [illegible]" అని శాంతపడ్డాడు

[illegible] దగ్గర చివాట్లు తిన్న [illegible], ఎదురు తిరగలేక, తత్[illegible]క్కలమీద పిరుచుకు [illegible] [illegible]దను దొరికినప్పుడల్లా [illegible] [illegible]ప్పి పొడిచేవాడు. ఆమె [illegible]టుమాటుగా కన్నీళ్లు [illegible] కాలక్రమాన, ఆ చెవిని [illegible] [illegible]విని వదలటం మొదలు [illegible]. ఇష్టం వున్నప్పుడు విన [illegible] [illegible]నప్పుడు మానటాని, [illegible] బటన్ వుంటే, రవణ [illegible]రంభించేసరికి, టుక్కున [illegible]క్కేసి, అంతా విం[illegible] [illegible]చేది.

[illegible] అవకాశం వచ్చినట్టు [illegible]

> మీ నాన్నగారి తుది వాక్యాలు తూచా తప్పకుండా పాటించడం నీ విధి. ఆయన మరణిస్తూ ఏమన్నారో నేను కూడా తెలుసుకోవచ్చా?"
>
> "ఆయన మరణిస్తూ కూడా ఏం అనలేదు. మా అమ్మ పక్కనే ఉంది."

మామగారి షష్టిపూర్తి మహోత్సవం దగ్గిరకొచ్చింది. కూతుర్ని, అల్లుణ్ణి ఆదరంగా ఆహ్వానిస్తూ వుత్తరం రాశారు. కమల ఎంతో వుబలాటపడింది. నాన్నకూ, అమ్మకూ ఎలాంటి బట్టలు పెట్టాలో వివరించింది. వెండి తలకాయ చేతికర్ర కొంటే మరీ బాగుంటుందని అభిప్రాయ పడింది.

రమణ అంతా విని, చిరునవ్వు నవ్వి "సారీ!...నువ్వు వెళ్ళటానికి వీల్లేదు" అన్నాడు.

కమల గుండె గతుక్కుమంది. భర్త గుండె రాతి గుండెఅని తెలిసినా, ఇంతటి గట్టి బండరాయని వూహించలేదు. ధైర్యాన్నంతా కూడగట్టుకుని ఏదో అనబోయింది.

"లాభంలేదు...వాద ప్రతివాదనలకు తావులేదు. అందుకు నేనంగీకరించను. నా నిర్ణయం మారదు" అని దారం తెంచినట్టు పుటుక్కున తుంచి వేశాడు. తనకు సెలవు దొరకదని, 'అందుచేత రావటం కుదరదని రాసేయమన్నాడు. అంతటితో ఆగక, ఆమె వుత్తరాన్ని ఒకటికి రెండుసార్లు చదువుకుని, స్వహస్తంతో కవరంటించి పోస్టు చేశాడు

ఆయన ఎలాగైనా రమ్మని బతిమాలుతాడని చాక్లేటు కోసం లొట్టలు వేస్తున్న చిన్న పిల్లాడిలా ఎదురుచూస్తూ కూర్చున్నాడు నాలుగోనాడు ఇలా జవాబు వచ్చింది :

"నీకు సెలవు దొరకదని అమ్మాయి రాసింది...పోనీలే. బలవంతంమీద సెలవు మంజూరు చేయించుకుని రావటం మంచిది కాదు, మీ రిక్కడున్నట్లు భావించుకుని తృప్తిపడగలను—"


ఆ వుత్తరం చదువుకున్నాక రమణ ఏం చేశాడో నాట్యాచార్యుడే నిర్ణయించాలి.

సరే—అవకాశం రానే వచ్చింది కమల గర్భవతైందని తెలిశాక, మంచి రోజు చూసి తీసికెడతామని, తరువాత సీమంతానికి ముహూర్తం పెట్టవచ్చని కమల తండ్రి వుత్తరం రాశాడు

ఉత్తరం అందింది ఆయన

నన్ను పురిటికి పుట్టింటికి పంపరట— వారు ఎంత ప్రాకులాడినా ప్రయోజనం వుండదు. నా భాగ్యం అంతే—' అని కమలచేత రాయించాడు. ఆ తరువాత ఆయన స్వయంగా వచ్చి అల్లుడి మనసు మార్చాలని ప్రయత్నించాడు. కాని రవణ అందు కవకాశం యివ్వకుండా, ఏదో పని వుందని మరో వూరు వెళ్ళి, ఆయన వెళ్ళాక తిరిగి వచ్చాడు.

అల్లుడితో సంధి చేసుకోటానికి ప్రయత్నించి ఓడిపోయిన కమల తండ్రి, దండెత్తి వచ్చినప్పుడు చూసుకుందామని వూరుకున్నారు.



రెండు పెద్ద రాజ్యాలు ఢీ కొంటే మధ్య చిన్న రాజ్యం నలిగినట్టు కమల ఆ ఇద్దరిమధ్యా సతమతమైంది. వీలైనప్పుడల్లా, తన కోరికకు అతని తలకాయ అట్నుంచి యిటు అడ్డంగా ఆడటం మాని, నిలువునా ఆడుతుందేమోనని ఎత్తులు వేస్తూనే వుంది. కాని, అవన్నీ ఎత్తున వుండిపోయి నేలకు రానే లేదు.

రవణ ఆలోచనలకు స్వస్తి చెప్పి, తను చేస్తున్న పని మంచిదో కాదోనని, సకారణంగా, సవిస్తరంగా తర్జన భర్జనలు చేసుకుని "రైట్" అని తృప్తిగా నిట్టూర్చేసరికి, వంటింట్లోంచి వుల్లిపాయల ఘుమ ఘుమ ముక్కుపుటాల్ని తాకిచి బయటకు పరుగెత్తింది. రంగం మారిందని, తిన్నగా ఆ సువాసన వచ్చిన దిక్కుగా కదిలాడు.

● ● ●

రాత్రి తొమ్మిదిన్నర —

రవణ ఆనాటి విశేషాలు చెప్పుకు పోతున్నాడు. కమల వింటున్నట్టు వూంకొడుతోంది. అతనికి ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో పని — వంతెనలు — ఆనకట్టలు అవీ ఎక్కడ కడుతుంటే అక్కడకు పోవాలి. పట్నంలో వుంటే. ఇరుగు పొరుగు [illegible]

ప్పుడనుకున్నా, వాళ్ళు వున్నవీ లేనివీ కూరిపోసి "బ్రెయిన్ వాష్" చేసి కమలను మార్చేసి, తన పథకాన్ని ఎల్లకాలంలో శాశ్వతంగా సమాధి చేస్తారన్న భయంతో ఆ ప్రయత్నం మానుకున్నాడు. ఉదయంనుండీ, సాయంత్రం వరకు పాలమనిషి — పనిమనిషి — కూరగాయలమ్మే ఓ ముసలాడు — కొందరు దారిన పోయే దానయ్యలు తప్పించి ఎవరూ కనిపించరు. రెండు ఫర్లాంగుల దూరంలో వున్న సరళ మాత్రం వారానికోసారి వచ్చిపోతుంది. ఆమె చిన్నన మర్నాడు కమల "కర్టెసీ కాల్" చేస్తుంది. అందుచేత తన ఏకచ్ఛత్రాధిపత్యానికి ఎలాంటి అవాంతరమూ లేదు.

రమణ తన దారిన తాను వుత్సాహంగా సాగుతున్నాడు.

కమల ఊహాగానంలో పడింది.

అమ్మ తన్నుచూసి గర్వంగా, ఆనందంగా నవ్వుతుంటుంది. అప్పుడు మరి — మరి మూడు నెలల్లో ఆమె "అమ్మమ్మ" అవుతుంది. నాన్న మధ్య మధ్య తనకు వంట్లో ఎలా ఉన్నదీ కనుక్కుంటాడు. తమ్ముళ్ళో అందరూ "మేనల్లుడా ? ... మేనకోడలా ?" అనడుగుతారు. వేలెడు వెర్రి వెంగళ్ళాయుడు. వాడేం సమాధానం చెప్పగలడు ?... ఇద్దరూ కావాలంటాడు గామోలు

ఇరుగు పొరుగునవున్న స్నేహితురాండ్రంతా తమాషాగా మాట్లాడి మురిపిస్తుంటారు. ఆయన దగ్గర్నుండి వారానికి, కనీసం రెండు ఉత్తరాలైనా వస్తాయి. ఎడబాటు దుస్సహమని ... పుట్టబోయే పాపాయి గురించి ... ఇంకా ఎన్నో సంగతులు.

"కమలా !... ఇప్పుడు నే నేం చెప్పాను ? ..." అని వున్నట్టుండి అడిగాడు రమణ.

"మరి ... మరి... ఆ వంతెన కట్టడం ఎంత కష్టమైందో — ప్రమాదకరమైందో వివరిస్తున్నారు" అంది తెల్లబోతూ.

అసలు ఆయన వాగుడు ఎవరు విన్నారు ? ప్రస్తుతం తను పుట్టింట్లో నాన్నతో కాలక్షేపం చేస్తుంటే !

"అంటే, నువ్వు నా మాటలు వినటం లేదన్నమాట. వింటున్నట్టు నటిస్తున్నావ్ ! నేను మాట్లాడేది వంతెన గురించి కాదు. షేక్స్పియర్ సృష్టించిన హామ్లెట్ పాత్ర గురించి..."

"క్షమించండి ... నిజంగా నేను ఏదీ వినలేదు ... ఎందుకంటే మరి ... మరి ... ఈ సమయంలో మా ఇంట్లో వుంటే ఎలా వుంటుం దాని ఆలోచిస్తున్నాను."

"అదుగో ! మళ్ళీ మొదలు పెట్టావు. రేపే బండెక్కించేస్తాను" అన్నాడు కోపంగా

"బాగానే వుంది — ఏదో సరదా కంటే మీ కోపమూ — మీరూ" అంటూ అతని చేతులు తన చేతుల్లోకి తీసుకుంది. రవణ చల్లబడ్డాడు.

'అరెరె! ... అసలు విషయం చెప్పటం మర్చిపోయాను. అత్తయ్య దగ్గర్నుండి మధ్యాహ్నం ఉత్తరం వచ్చింది" అంటూ కవరు అందించింది. రవణ చదువుకుని "హారి భగవంతుడా!" అన్నాడు. పక్కింటావిడ కాశీ వెడుతోందట — అవకాశం జారవిడవలేక తనూ వెడుతోందట. అంతటితో ఆగక 'కమలను పురిటికి పుట్టింటికి పంపేయి నాయనా!" అని బోడి సలహా కూడా యిచ్చింది. మరోసారి ఉత్తరం చదువుకుని ధుమధుమలాడాడు. అత్తయ్యకు తనంటే ప్రాణం. తలిదండ్రులు పోయాక, ఆమె తన్ను పెంచి పెద్ద చేసింది. అతని సర్వస్వం అత్తయ్య. తన్ను అర్థం చేసుకునే శక్తి ఆమెకు తప్పించి మరెవరికీ లేదు. అలాంటి అత్తయ్యేనా ఇలా చెంపపెట్టులా రాసింది? ... అంతు కనుక్కుంటాను.

'ఇప్పుడేం చేస్తారు?' అనడిగింది కమల.

"ఓటమి అనేది నా జీవితంలో లేదు అత్తయ్యను కాశీ వెళ్ళనిస్తా ననుకుంటున్నావా? అది కలలోని మాట రేపుదయం బండికే వెళ్ళి అంతా సరి చేస్తాను" ఓ నిర్ణయానికి వచ్చాక, గుర్రుపెడుతూ రవణ నిద్రలో పడ్డాడు.

కమల నిద్రరాక, అటూ ఇటూ పొర్లి చివరకు కన్ను మూసింది.

● ● ●

ఆయన యింకా ఇంటికి తిరిగి రాలేదు.

ఉన్నట్టుండి నెప్పులు మొదలయ్యాయి. కమల గజగజ లాడింది ఇంట్లో ఎవరూ లేరు. 'మెటర్నిటీ హోం' ఎక్కడ వున్నది ఆమెకు తెలియదు. ప్రకృతి నిశ్శబ్దంగా, ఖాళీగా వుంది ... ఎలా? ... ఇప్పుడేం చేయటం? తలిదండ్రుల దగ్గర వుంటే ఈ బెడద వుండదు. ఒకవేళ కనలేక తను చచ్చిపోతే? ఆరింటికిగ్గాని ఆయన రాడు. కాలు గాలిన పిల్లిలా అటూ ఇటూ తిరిగింది. నెప్పులు ఎక్కువయ్యాయి. పనిమనిషి ఫర్లాంగు దూరంలో గుడిసెలో వుంటోంది ఎలా కబురు పంపటం? ఎవరూ కనపడరేం?

ఎవరో చిన్న కుర్రాడు ఆవుల వెంట పోతున్నాడు.

అతన్ని పిలిచి ఫలానా పనిమనిషిని వెంటనే తీసుకు రమ్మంది దారిలో ఏదైనా బండి ఎదరైతే

తీసుకు రమ్మంది జ...

బాధ అంతకంతకూ ఎక్కువవు తూంది. తనకు ఆయుస్సు మూడింది. అందుకే, ఎవరూ దిక్కులేని ఈ నిర్జన ప్రదేశంలో వుండవలసి వచ్చింది. పదినిమిషాలు ఎదురు చూసింది. పనిమనిషి రాలేదు. ఆ కుర్రాడు తన మాటలు ఎప్పుడో మర్చివుంటాడు. రెండు మైళ్ళ దూరంలో ఓ నర్సింగ్ హోం వుందని ఆయనప్పుడన్నట్టు జ్ఞాపకం. ఒంటరిగా బయలు దేరింది. ఎంత దూరం నడిచిందో ఆమెకు తెలియదు. కళ్ళు చీకట్లు కమ్ముతున్నాయి. ప్రసవ వేదన ఇంత భయంకరంగా వుంటుందా? ... కాలికి ఓ బండ రాయి తగిలింది ... కింద పడింది. తల కొట్టుకుపోయి రక్తం చిమ్మింది ... అంతా చీకటి.

కమల కెవ్వున కేక వేసింది.

రమణ వులిక్కి పడి లేచి కూర్చున్నాడు.

కళ్ళు తెరచి అటూ ఇటూ వెర్రిగా చూసింది.

కమలా! ... ఏమైంది? ఏమైనా పాడు కల వచ్చిందా?"

అవునండి. నాకెంతో భయంగా వుంది" అంటూ అంతా వివరించింది.

మనం ఏదనుకుంటామో, అదే కలగా వస్తుందంటారు. ... అందుకే పూహాగానాలు చేయవద్దన్నాను అంటూ ఆమె ముంగురులు సరి చేశాడు.

ఆ మర్నాడుదయం.

"ఇంజనీయర్‌తో చెప్పి సెలవు తీసుకుని, అత్తయ్యఊరెడుతున్నాను. రేపు సాయంత్రానికి వస్తాను. అందు చేత నిన్నటి పీడకలను పిస్తోలుతో కాల్చి చంపేయి" అంటూ అరుగు దిగాడు.

గణ గణ మంటూ ఇంటిముందు బండి ఆగింది.

ఒకవేళ అత్తయ్య తన తప్పిదం తెలుసుకుని, క్షమాపణ చెప్పుకోటా నికి బయలుదేరి వచ్చిందేమోనని కొంచెం సంబర పడ్డాడుకూడా. బండి లోంచి దిగిన ఆ ఇరవై అయిదేళ్ళ అమ్మాయిని చూసి వులిక్కి పడి "పద్మ! ... కమలా! ... పద్మొచ్చింది" అని అరిచాడు.

"ఏం సార్. మీకు కవల పిల్లలు పుట్టారుటగా? ఆడపిల్లల్లా, మగ పిల్లలా?"

"ఒక ఆడ, ఒక మగ. ఉహూ. కాదు; ఒక మగపిల్లడు, ఒక ఆడపిల్ల అనుకుంటాను."

"మంచి సమయంలో వచ్చావ్ రా! రా" అంటూ కమల ఆహ్వానించింది.

పద్మ సూట్ కేసు తీసుకుని, బండి వాడికి బాడుగ ఇచ్చేసి, మౌనంగా ఇంట్లోకి వెళ్ళింది. దంపతులిద్దరూ ఆశ్చర్యపోయారు. సముద్రమైనా కదలికమాని నిశ్చలంగా వుండగలదేమో కాని, పద్మమాత్రం నోరు మూసుకోదు. (ఒక్క నిద్రపోయే అప్పుడు తప్ప) సరదాగా లేడిలా గెంతులేస్తూ ఆనందాన్ని వెదజల్లుతుంది. పెళ్ళయ్యాక మరింత అల్లరిగా తయారైంది. బావ కూడా అలాంటివాడే కనక ఇద్దరికీ ఈడూ జోడూ బాగా కుదిరింది.

"ఉత్తరం ముక్కైనా రాయకుండా హఠాత్తుగా దిగావు?" అన్నాడు రవణ లోపలికివస్తూ.

పద్మ జవాబు చెప్పలేదు. కారు మబ్బులా ముఖంనిండా విషాదం అలుముకుంది. రవణ ఏదో జరిగి



వుంటుందని వూహించాడు ఒకవేళ అలా మగలమధ్య మనస్పర్థ కొంచెచ్చ కాని బావ చాలా మంచివాడు. పద్మను పల్లెత్తుమాటకూడా అనడు... కాని ...ఏమో మనుష్యుల మనసులు ఎప్పుడెలా మారతాయో ఎవరికి తెలుసు ? ప్రస్తుతం ఆమె నేమీ అడగకూడదని, మెల్లిగా నిజం తెలుసుకోవాలని నిర్ణయించుకున్నాడు. పద్మ స్నానానికి వెళ్ళగానే, కమల వంటింట్లోంచి పరుగెత్తుకొచ్చింది.

"అత్తయ్య మనసు మార్చటం సంగతి తరువాత చూసుకుందాం. ఏదో రాద్ధాంతం జరిగినట్టుంది. అందుచేత మీరు పనికి వెళ్ళవద్దు. పద్మ మనసు, పద్మంలా సున్నితమైంది. తొందరపడి తెలివి తక్కువ ప్రశ్న లేవీ వేయకండి."

రవణ అర్థమైనట్టు తల నిలువునా ఆడించాడు.

కాఫీ ముగించి పద్మ ముందు గదిలో కూర్చుంది.

"బావను తీసుకు రాలేక పోయావా ?" అన్నాడు రవణ.

"అదొక్కటే నా బ్రతుక్కి తక్కువ."

రవణ గతుక్కుమన్నాడు.

ఏ మొచ్చి పడింది ఈ పద్మకు ?

ఆ సాయంత్రం పద్మ అసలు విషయం బయట పెట్టింది.

"ఆయన ఫరిటీకి నన్ను పుట్టింటికి పంపరట—"

"ఎందుకని ?"

"మీరు పెళ్ళికి ముందు రేడియో కొనిస్తా నన్నారట. మాట నిలబెట్టుకోలేదని కోపం—"

"ఏమిటి ? ... నిజంగా బావేనా ఈ మాటన్నాడు ? నమ్మలేకుండా వున్నాను. ఏదో అడిగితే కాదనకూడదని, మాట వరసకు సరేనంటే అది నిజమని నమ్మటం చాలక, డిమాండు కూడా చేస్తున్నాడన్న మాట !... అది సరేకాని, రేడియో కొనివ్వాల్సింది నేను. అందుకు నన్నడగక, మధ్య నీ మీద కష్టం దుకు ? క్రిందటి నెల నేను వచ్చినప్పుడు కూడా, నిన్ను పంపిస్తానన్నాడే !"

"మీ మగాళ్ళంతా దగా మనుష్యులు. స్వార్థానికి ప్రతిబింబాలు మా కష్టాలు మీ కర్థంకావు.

ఆమె మాటలు రవణను ఎక్కడికో తీసుకుపోయాయి. జనరలైజ్ చేసి మాట్లాడుతోందే !

"అందుకే, ఆయనతో చెప్పివచ్చేశాను. నాకుమాత్రం స్వేచ్ఛలేదాయేమిటి ? నేను బానిసనుకాను మహా చేస్తే విడాకులిస్తారు. అంతేగా నేను చదువుకున్నదాన్ని. ఉద్యోగం చేసుకుని హాయిగా బతగ్గలను

"నిన్ను వెళ్ళొద్దని అతను వారించ లేదా ?

"చెప్పిచూశారు. తన అనుమతి లేకుండా, బయటకాలు పెడితే మరి తిరిగిరావటం కల్లన్నారు... సరేనని తెగించాను."

రమణకు వళ్లు మండింది. బావ ఏమనుకుంటున్నాడేవిటి ? బెదిరింపులకు జడిసే రకం తను కాదు. విడాకులిస్తాడట విడాకులు !

ఒక్కగానొక్క చెల్లాయి. ఆమెను పోషించలేడా యేవిటి ?... ఎంత చదువుకుని ఏంలాభం ? ఈ చిన్న కోరికకు అడ్డం పడుతున్నాడు. పద్మ ఎంతగారాబంగా పెరిగింది ! తల్లి దండ్రులు పోయినప్పట్నించి అత్తయ్య పువ్వులా కాపాడి పెంచి పెద్దచేసింది. ఆ ముద్దు మురిపెం, అతనికేం తెలుసు ?

"చెల్లాయి... మంచిపని చేశావు. కమల, నువ్వు కలిసి వెళ్ళొచ్చు. వాడికి బుద్ధివచ్చి స్వయంగా తల్లి పిల్లను తీసికెడతాడు. అధైర్యపడకు. నీ మనసు నాకు తెలుసు."

పద్మముఖం వికసించింది. ఆ ఇంటికివచ్చాక మొదటి సారిగా నవ్వింది.

"నువ్వుండగా నాకేం భయం అన్నయ్యా !

సరే ! ఇంం అదింతా మర్చిపో పద ఓ ఆట చదరంగంవేద్దాం ఈ ... ఎంటుయుంది.

పద్మ ఉత్సాహంతో సరేనంది ఇద్దరూ ఆటలోమునిగిపోయారు

"అదిసరేకాని అన్నయ్యా ! ... ఓ మాట అడుగులాను. ఏపీ అ ... కోపు కదా ?"

"ఈ ఉపోద్ఘాతం ఎందుక్కాని అడుగు."

"నేను పుట్టింటికి పుట్టింటికి రావటం సమంజసమని ఒప్పు కున్నావు. అందుకు భర్తను ధిక్క రించటంలో తప్పు లేదన్నావు.. ఈ న్యాయం వదినకు మాత్రం వర్తించదా ?... ఇద్దరం ఒకే స్థితిలో వున్నాం."

రమణ మనసు చివుక్కుమంది... పద్మ ఇలా నిలదీసి అడుగుతుందని అతనెన్నడూ వూహించలేదు. ఏం జవాబు చెప్పాలో చటుక్కున తోచలేదు. పద్మతో తర్కబద్ధంగా మాట్లాడాలి.

"నీ మాటల్లో నిజం లేకపోలేదు కాని, కమల తండ్రి నన్ను ఎలా మోసం చేశాడో నీకు తెలుసుగా !

"మరి, నువ్వు బావను మోసం చేయటం ?..."

"రెంటికీ, చాలా తేడా వుంది.

సం ... న ... తోచింపచ్చాను నువ్వు కూడా ఆల చించు

ఈ సంభాషణంతా విన్న కమల నిట్టూర్చింది

● ● ●

రవణ కూరగాయలు కొనేందుకు బయటకు వెళ్ళాడు.

ఇంట్లో పద్మ, కమల కబుర్లు చెప్పుకుంటున్నారు.

"అది సరే కాని వదినా!... నువ్వెంతో తెలివైనదానివని, చిన్నవయసులో ఎన్నో విషయాలు అవగాహన చేసుకున్నావని, ఎంతో గర్వపడ్డాను. ఇంత చిన్న విషయానికి భర్తతో పోట్లాడిరావటం తప్పు... నీ ఫీలింగ్ నాకు తెలుసు. నీలాగే నాకూ కోరికలున్నాయి. కానీ వాటిని లోలోన అణచుకుని, భర్త కనుగుణంగా నడచుకుంటున్నాను. మంచిగా మనసు మార్చేందుకు ప్రయత్నించాలి కాని, తెంపుకు రాకూడదు. మనసు వుల్లిపొర కాగితం లాంటిది. దాన్ని జాగ్రత్తగా కాపాడుకురావాలి. అంచేత నువ్వు రేపుదయమే ఆయన దగ్గరకు వెళ్ళు. నేనిలా అంటున్నాను కనక, నువ్వు ఇక్కడుండటం నా కిష్టం లేదని అపార్థం చేసుకోకు. మా అన్నయ్య వట్టి కోపిష్టి మనిషి - మా ఆయన్ను ఛెడామడా తిడుతూ వుత్తరం రాయగలరు."

పర్సు తీసుకోటం మరచిన రవణ తిరిగివచ్చి, వారి సంభాషణంతా విని, కనపడకుండా ఓమూల నిలబడ్డాడు.

పద్మ విరగబడి నవ్వింది. నవ్వగా నవ్వగా కళ్ళల్లోంచి నీళ్ళుకూడా తొంగి చూశాయి. కమల కొద్దిగా కంగారు పడింది– మతి చలించిందేమోనని... వదిన భుజంమీద చెయి వేసి, ఆమె తలకు తల ఆన్చి మరింత నవ్వింది.


"వదినా!... నువ్వు అమాయకురాలివి! అందుకే అన్నయ్య నిన్నిలా

ఏడాది పిల్లాడు హాల్లో అటూ ఇటూ పరుగులు తీస్తున్నాడు. తల్లి మురిసిపోతూ పక్కింటావిడతో అంది:

"చూశారా? మా అబ్బాయి ఎనిమిదో నెలనుంచీ నడవటం మొదలుపెట్టాడు."

"అలాగా. నాలుగు నెల్లనించీ నడుస్తున్నా మీ అబ్బాయి అలసిపోలేదు, ఆశ్చర్యమే" అంది పక్కింటావిడ.

సన్‌లైట్ వల్ల ప్రతిమాటూ మీ బట్టలు అతికాంతిగా ఉతుకబడును



లింటాస్. ఎ. 62 77 TL (R)

హిందుస్తాన్ లీవర్ ఉత్పత్తి

ఆడిగన్నాడు భర్తకు దాసోహమంటూ భయపడే రోజులు పోయాయి."

రమణ మనసు అప్పటికే కొంత మారింది. పద్మమాటల్లో నిజం అతను పూర్తిగా అర్థం చేసుకున్నాడు. కమలకు ఈ ఒక్కవరం ఇచ్చినంత మాత్రాన మామగారితో నేస్తం కలిసినట్టవదు... కమలంటే తనకు కొండంత ప్రేమ వున్నప్పుడు ఆమె కోసం ఈ చిన్నత్యాగం చేసినా ఫరవాలేదనిపించింది.

"సరే! అక్కడేదన్నా మహిళా సమాజంలో ప్రెసిడెంటుగా వుంటున్నావా ఏమిటి?"

"అలాంటిదేమీ లేదుగాని, నువ్వు నాకు వారం రోజులక్రితం రాసిన వుత్తరం సంగతి జ్ఞాపకంవుందా?... అన్నయ్య నిన్ను పుట్టింటికి పంపనంటున్నాడని ఏడుస్తూ రాశావు!"

"అవును... ఇప్పుడు మాత్రం నవ్వుతున్నానా ఏమిటి?..."

"అందుకే అన్నయ్యను సన్మార్గంలోకి తీసుకురావాలని ఈ ఎత్తు వేశాను... ఆయనకూ నాకూ మధ్య తగాదా ఏమిటి? నేను కూర్చోమంటే కూర్చుంటారు నిలబడమంటే నిలబడతారు చన్నపిల్లాడిదగ్గర అది ముల్లురా!... గుచ్చుకుంటుంది అంటే ఏం తెలుస్తుంది? నిజంగా ముల్లుతో పొడిస్తే బాధ తెలిసి కెవ్వుమంటాడు. అలాగే అన్నయ్యకు తన అనుంగు సోదరి అభిమతం నెరవేరలేదని తెలిస్తేనేకాని నీమనసు తెలుసుకోలేడు... అంతేకాదు. అత్తయ్యకూడా వుత్తరం రాసి కాకీకి పొమ్మన్నాను... అదికూడా ఈ నాటకంలో ఓ అంతర్భాగం అత్తయ్య వుత్తరం రాసిందా?."

"ఆ... నిన్ననే వచ్చింది నిన్న.. నిన్న.." అంటూ మాటలు రాక కమల పద్మచేతులు రెండూ కృతజ్ఞతతో అందుకుంది.

చెప్పుల చప్పుడు విని ఇద్దరూ సంభాషణ చటుక్కున ఆపారు పద్మ విషాదాన్ని ముఖంమీదకు లాక్కుంది.

"అన్నయ్యా. నా ఈ ప్రవర్తన నీకు బాధ కలిగిస్తే క్షమించు కాని, ఆయన స్వయంగా వచ్చి క్షమాపణ చెప్పుకుంటేనేకాని, నేనక్కడకు వెళ్ళను. అడదాని మనసు కొంచెమైనా అర్థంచేసుకోలేని అనాగరికుడు" అంటూ కళ్ళు ఒత్తుకుంది.

"అలా అనకూడదు పద్మా. అంటూ కమల ఏదో అనబోయింది

రవణ చెల్లాయి కేసి ఓ క్షణం పరీక్షగా చూసి, ఛటుక్కున చెవి మెలి వేశాడు.

ఇంత అబద్ధం ఆడనని, అన్నయ్యను మోసగించనని వాగ్దానం చెయ్యి. అంతే కాదు, లెంపలు కూడా వేసుకో. మీ సంభాషణంతా చాటుగా విన్నాను. నాకు కనువిప్పైంది. నేను కమల కోసం కమలను చేసుకున్నాను కానీ, మరెవరి కోసమూ కాదు. ఆమె ఆనందమే నాకు సర్వం–" అన్నాడు.

పద్మ బాధ నటిస్తూ "బాబోయ్ అమ్మోయ్!" అని గంతులేసి, చెవి విడిపించుకుని, "అన్నయ్యనెప్పుడూ మోసగించను" అని లెంపలేసుకుంది.

"అతిత్వరలో కమల వాళ్ళింటికి– నువ్వు అత్తయ్యింటికి – అఫ్‌కోర్స్– బావ అనుమతితో –" అని ప్రకటించాడు రవణ.

"భలే!... భలే!... అని ఇద్దరూ చప్పట్లు చరచారు.

◻◻◻

పజిల్ పేజీ

(1) తమాషా చిలుకలు

ఒక చెట్టుమీద కొన్ని, మరొక చెట్టుమీద కొన్ని చిలకలున్నాయి. మొదటి చెట్టుమీద చిలకలలో ఒకటి రెండవ చెట్టుమీద వాటితో చేరింది. అప్పుడు రెండవ చెట్టు చిలకలు మొదటి చెట్టుమీద వాటికంటె రెట్టింపు అయ్యాయి.

అలా కాకుండా, రెండవ చెట్టుమీద చిలకలలో ఒకటి మొదటి చెట్టుమీద వాటితో కలిస్తే, రెండు చెట్లమీద చిలకలు సమానంగా వుంటాయి. మొదట్లో ఏ చెట్టుమీద ఎన్ని చిలకలున్నట్టు ?

సి. హెచ్. వేణుగోపాలం, రావులపాలెం, (తూ. గో. జిల్లా)

(2) పువ్వుల లెక్క

ఒక తోటలో అయిదు వేరువేరు రంగులలో గులాబీ పువ్వులు పూశాయి. అన్నీ బాగానే వున్నాయి. అన్నీ కోసుకోవాలనిపించింది. కాని, వాటిలో ఏరంగువైనా సరే, కనీసం మూడు పువ్వులైనా వుండేట్టుగా చూసి కోసుకుంటే బావుంటుం దనుకున్నాను.

అయితే మరీ బోల్లు కోసుకోడానికి వీల్లేదు. అందుకని, అధమం ఎన్ని పువ్వులు కోసుకుంటే, అందులో ఒక రంగువి కనీసం మూడు వుంటాయి ?

ఎన్. కె. ప్రసాద్, బొంబాయి

---

(1) మొదటి చెట్టుమీద 5. రెండవ చెట్టుమీద 7

(2) కనీసం పదకొండు కొయ్యాలి.

అంగారపతికి ఆగ్రహం వచ్చింది. విజయవాడమీద విరుచుకు పడ్డాడు.

రక్త వర్ణంలోవున్న ఆయన నాలుకలు ఎర్రటి మంటల రూపంలో మధ్యాహ్నం పదకొండు గంటల నుంచీ పట్టణంలో ఒక మూలగా వున్న కృష్ణలంకలో ప్రళయనృత్యం చేయటం మొదలు పెట్టినయ్...

దుకాణాలకు తాళాలు బిగించి వ్యాపారస్థులు రిక్షాల్లో బయలుదేరారు.

"అదిగో అక్కడ లేచాయి మంటలు... ఇదుగో ఇటువేపు అంటుకొంది..." అంటూ కేకలు వేసుకొంటూ జనం పరిగెత్తుతున్నారు...

విజయవసంతవిహార్‌లో ఏనిమిదో నెంబరుగదిలో గాఢసుషుప్తిలో వున్న

మూగఘోషిరికి

ఇంతలో బాపిసుపాలెంలో మంటలు లేచాయి ... అంతలో సూర్యారావుపేటలో అగ్నిదేవుడు విలయతాండవం మొదలు పెట్టాడు...

మే నెలలో ఒకరోజు మిట్ట మధ్యాహ్నం...

పట్టణంలోని మూడు పేటలూ దాదాపు ఒక్కసారిగా అంటుకోవటం చూసి ప్రజలు పిచ్చివాళ్ళలాగా రోడ్లమీద పరుగులెత్తడం మొదలు పెట్టారు.

ఎక్కడివక్కడ పారేసి ఆఫీసులోంచి గుమాస్తాలు సైకిళ్ళమీద ఇళ్ళకు పరిగెత్తుతున్నారు.

వామనమూర్తికి ఈ బీభత్సం సంగతి ఈషణ్మాత్రమైనా తెలీదు.

విశాఖపట్టణం నుంచి సెకండ్ క్లాస్‌లో రాత్రల్లా ప్రయాణం చేసినా వామనమూర్తి పట్టుమని పదినిమిషాలు నిద్రపోలేదు. నిద్రసంగతి అటుంచి అసలు వీపు ఆన్చి కూర్చునేందుకైనా అతడికి చోటు దొరకలేదు. బెర్త్ అంచుమీద కాస్త చోటు చేసుకుని రాత్రల్లా కూర్చుని ప్రయాణం చేశాడు.

విజయవాడలో రైలు దిగగానే రిక్షాలో విజయ వసంత విహార్ కొచ్చి గబగబా మొహం కడుక్కొని చకచకా నాలుగు ఇడీలు

వేమూరి సుబ్రహ్మణ్యం

ఒకకప్పు కాఫీ స్టౌవ్ చేసి రూము లోకొచ్చి బెడ్ మీద పడుకోగానే వామనమూర్తిని నిద్రా దేవత గాఢంగా ఆవహించింది.

మధ్యాహ్నం పన్నెండయినా, ఒంటిగంటయినా అతనికి మెళుకువ రాలేదు.

వామనమూర్తి గది ముందున్న వరండాలో సర్వర్లు నలుగురు చేరారు.

"ఇవ్వాళ్టితో సూర్యారావుపేట ఆఖరేరా..."

"ఒరే ఒరే అటు చూడు. ఏదో పెట్రోలు బంకు అంటుకున్నట్టుం దిరా. మంటలు చూడు..."

"అంతేరా, ఇయ్యాళ ఆసూర్యా రావుపేటను బ్రహ్మకూడ రచ్చించ లేడు..."

ఆఖరి మాటలు... 'సూర్యారావు పేటను బ్రహ్మ కూడ రచ్చించ లేడు...' సరాసరివెళ్ళి వామన మూర్తి మెదడును తొలిచినాయ్.

అంత నిద్రా ఒక్కసారిగా పటా పంచలై పోయింది. వామనమూర్తి తపిమని లేచి కూర్చున్నాడు. ఒక్క ఉదుటున తలుపు తెరుచుకుని బయటికొచ్చాడు.

విజయవసంత విహార్ కు, సూర్యారావుపేటకు అట్టే దూరం లేదు అక్కడి మంటలు ఇక్కడికి భీకరంగా కనిపిస్తున్నాయి.

తన కంపెనీ పనిమీద వామన మూర్తి అనేకసార్లు విజయవాడ వచ్చాడు. వచ్చినప్పుడల్లా రెండు మూడు రోజులున్నాడు. ఈ పట్ట ణంలో అతడిపని ఎవరో కొందరు హోల్ సేల్ వ్యాపారస్థులతో మాట్లాడి వెళ్ళటమే. అందువల్లనే సూర్యారావుపేట ఎక్కడుందో ఎట్లా వుంటుందో ఏమిటో అతడి కేమీ తెలియదు.

"ఏమోయ్ సూర్యా రావుపేట అదేనా ?" అని ఒక సర్వర్ను అడిగాడు వామన మూర్తి.

సర్వర్ ఇటు తిరిగి చూడనైనా చూడకుండా "ఆఁ అదేనండీ" అన్నాడు.

వామనమూర్తి ఆ మాటలు వినటంతోనే కంపించి పోయ్యాడు. "అమ్మో అంతంత మంటలు! లలిత వాళ్ళేమయ్యారో ..." వామన మూర్తి గిరుక్కున వెనక్కి తిరిగి గదిలోకొచ్చి సబ్బు,టవల్ తీసుకుని బాత్ రూములోకి పరిగెత్తాడు.

నెల రోజుల క్రితం వరకు లలితా వాళ్ళ కుటుంబం విశాఖ పట్టణంలో వామనమూర్తి అద్దె కుంటున్న ఇంటి పక్క వాటాలో కాపురం వుండేది

అప్పుడు వామనమూర్తి లలితను గాఢంగా ప్రేమించాడు లలితా అంతే

● ● ●

వాళ్ళది మూగప్రేమ వాళ్ళ ప్రేమాయణం ఆరు నెలలలోనూ ఒక్కసారైనా వాళ్ళు మాట్లాడుకోలేదు.

అటు వామనమూర్తి కుటుంబం అద్దెకుంటున్న భాగానికి, ఇటు లలితావాళ్ళు అద్దెకుంటున్న భాగానికి ప్రహారీగోడ ఒక్కటే అడ్డం.

లలిత ఏదో కూనిరాగం తీస్తూ మల్లెపూలు కోసుకొంటుంటే ఇటు పక్క వామనమూర్తి తమ పెరట్లో నిల్చుని తల్లి నాటిన గోంగూర, తోటకూర, పచ్చిమెరప, మెంతికూర మొక్కలను పరిశీలిస్తుండేవాడు.

పొట్టిగా వున్న ప్రహారీగోడ మీది నుంచి లలితా, వామనమూర్తి ఒకరి కొకరు కనబడుతుండేవారు. మధ్య మధ్య కళ్ళూ కళ్ళూ కలుసుకొన్నప్పుడు యిద్దరూ చిరునవ్వు నవ్వుకొంటుండేవారు.

అతడు తనను పలుకరిస్తాడేమోననే ఆశతో లలిత ఎన్నోసార్లు ఏదో పని వున్నట్టుగా గోడ దగ్గర కొచ్చి నిల్చునేది!...

తమను ఎవరన్నా చూస్తున్నారేమోనని వామనమూర్తి హడలెత్తిపోయేవాడు

వామనమూర్తి డ్రస్ చేసుకుని ఆఫీసుకు బయలుదేరినప్పుడు లలిత వొచ్చి తమ గుమ్మంముందు నిల్చునేది. సాయంత్రం ఆఫీసు నుంచి అతడు తిరిగొచ్చినప్పుడు ఆమె చిరునవ్వుతో గుమ్మం ముందు హాజరు.

పచ్చటి పసిడిరంగుతో సన్నగ లతలాగా వుండి మధురంగా కూని రాగాలు తీసే ఆ అమ్మాయిని చూస్తుంటే వామనమూర్తి హృదయం గంతులు వేసేది. లలితకు ముందు పళ్ళలో ఒకటి ఎత్తు అయితేనేం? ఎప్పుడూ చిరునవ్వుతో వుండే ఆమె ముఖానికి అదీ ఒక శోభ చేకూర్చేది.

రాత్రి పూట భోజనం కాగానే వామనమూర్తి కావాలని ఆ వీధిలో వున్న కిళ్ళీకొట్టు దగ్గరికెళ్ళి కిళ్ళీ నములుతూ అరగంటసేపు నిల్చునేవాడు. అంతసేపూ లలిత ఏదో నెపతో తమ గుమ్మంలో కొచ్చి నిల్చునేది.

ఈ విధంగా సాగుతున్న వాళ్ళ మూగ ప్రేమాధ్యాయంలో లలిత అన్నయ్య కామేశ్వరరావు విలన్‌లాగా వొచ్చి పడ్డాడు.

ఆ రోజు లలిత అటువేపు నిల్చుని "అందాలా రాడూ యింవర



శ్యాముడూ...' అంటూ మధురంగా కూని రాగం తీస్తూ మల్లెపూలు కోస్తోంది.

ఇటువేపు వామనమూర్తి యథా ప్రకారం తోటకూర మొక్క మీద రిసెర్చి సాగిస్తున్నాడు.

ఇంతలో కామేశ్వరరావు పెరట్లోకొచ్చాడు. అటు వామనమూర్తినీ, ఇటు చెల్లెల్నీ చూశాడు. అతడికి పట్టలేని కోపం వచ్చింది. 'లలితా, బుద్ధిలేదూ? ఏమిటా పాటలు?

సిగ్గులేదూ? ఇంట్లోకి పోవేం?' అంటూ కసిరాడు

ఆ అమ్మాయి పేరు లలిత అని యిప్పటికి తెలిసింది వామన మూర్తికి

లలిత కిక్కురు మనకుండా యింట్లో కెళ్ళింది. వామనమూర్తి తవరిసెర్చి చాలించి గదిలో కొచ్చి పడ్డాడు.

ఒక్కసారి లలితతో మాట్లాడాలనీ తన ప్రేమను గురించి తలితో చెప్పాలనీ, లలిత తండ్రిదగ్గర కెళ్ళి 'తమ సంగతి' మాట్లాడాలనీ ఎన్నెన్ని రకాలుగానో ఎన్నెన్ని సార్లో అనుకొనేవాడు. కాని అతడి లోని పిరికితనం ఏదీ చేయకుండా ఎప్పుడూ అతడిని కాపాడుతుండేది.

ఆర్నెల్ల పాటు మాటా పలుకూ లేకుండా సాగిన వారిప్రేమ ఒక్క రోజు హఠాత్తుగా అంతమైంది. ఆ రోజు పొద్దునే లలిత తండ్రి గోపాల రావు, అన్నయ్య కామేశ్వరరావు కలిసి ఇంట్లో సామానులను బంగీలు కట్టిస్తున్నారు. ఒక లారీవొచ్చి ఇంటి ముందు నిల్చున్నది.

ఇల్లు మారుతున్నారో, ట్రాన్స్ఫరే అయిందో' అనుకొంటూ పొద్దుటినుంచీ వామనమూర్తి మథన పడుతున్నాడు. ఒకటి రెండుసార్లు గోడపైనుంచి లలిత ముఖంలోకి చూశాడు ఆమె ముఖంలోని విచారం మనస్సును వికలం చేసేటట్లు కనబడుతోంది. ఆమె కళ్ళు ఏవో సైగలు చేశాయి. అవి వామన మూర్తికి అర్థంకాలేదు.

వామనమూర్తి ఆ రోజు ఆఫీసుకు సెలవు పెట్టేశాడు.

అవతల లలిత ఇంట్లో సామానం తటినీ లారీలోకి ఎక్కించి పంపే శారు. మధ్యాహ్నం భోజనం చేసిన తరువాత వామనమూర్తి ఎట్లాగైనా సరే ఒక్కసారి లలితతో మాట్లాడా లని గోడదగ్గర కొచ్చినిల్చున్నాడు తోటకూర మొక్కను సవరిస్తూ రెండుసార్లు గట్టిగా దగ్గాడు.

ఈ అవకాశం కోసమే కాచు కుని వున్నట్టుగా లలిత మరుక్షణమే గోడదగ్గరికొచ్చి నిల్చుంది. వామన మూర్తి ఆమె వేపు ఆత్రుతతో చూశాడు. అతడి నోటిలోంచి మాట పెగల్లేదు. గొంతు తడారిపోయింది

"నాన్నగారికి విజయవాడ ట్రాన్స్ఫర్ అయింది. వెళ్ళిపోతు న్నాం. అక్కడ సూర్యారావుపేట లోనటు ఇల్లు తీసుకొన్నారు సాయంత్రం వెడుతున్నాం" అనేసి లలిత చరచరా ఇంట్లోకి వెళ్ళింది.

"సూర్యారావుపేట" అన్న పేరును జన్మలో మర్చిపోలేనంతగా అతడు మనసులో మననం చేసుకొన్నాడు

లలిత వెళ్ళిపోయిన తరువాత నెల రోజుల్లోనూ అతడుపడ్డ

'ఏమంటది! మీ ఆవిడని ఆస్పత్రి నించి తీసుకొచ్చారా? అబ్బాయా అమ్మాయా?

చెప్పకోండి చూద్దాం'

అబ్బాయి!'

'కాదు

అమ్మాయి!'

'అరె కనుక్కున్నారే? ఎవరో మీకు చెప్పి వుంటారు

మనోవ్యథ దుర్భరం తాను కొంచెం చొరవ చూపించి వుంటే లలిత శాశ్వతంగా తన దయ్యేదేమో? లలిత పొటి చొరవ తాను చూపలేక పోయ్యాడు. తన పిరికితనాన్ని మనస్సులో తిట్టుకొన్నాడు... అసహ్యించుకొన్నాడు.

నెలరోజులకుగాని విజయవాడ వెళ్ళే అవకాశం లభించలేదతడికి. ఈతడవ ఎలాగైనాసరే సూర్యారావు పేటలోని లలిత ఇల్లు కనుక్కొని ధైర్యంచేసి వాళ్ళనాన్నగారిని కలుసుకొని "అడిగెయ్యాలని" శపధం చేసి మరీ రైలెక్కాడు వామనమూర్తి...

● ● ●

"వామనమూర్తి" అని అతడి తండ్రి కొడుక్కి తాతయ్య పేరు పెట్టినా, ఇతడు మటుకు అరడుగుల ఎత్తుతో, ఎత్తుకు తగిన లావుగా వుంటాడు. చేసేది రిప్రెజెంటెటివ్ వుద్యోగంగాబట్టి ఎప్పుడూ నీటుగా డ్రస్ చేసుకొంటూ ట్రిమ్‌గా వుంటాడు.

టకప్ చేసి బూట్లు వేసుకుని, గడికి తాళం పెట్టి రోడ్డుమీది కొచ్చాడు వామనమూర్తి. ఎదురుగా వెళుతున్న ఖాళీ రిక్షాను ఆపి ఎక్కి కూర్చుని 'సూర్యారావుపేట పోనీయ్' అన్నాడు.

రిక్షా 'జుంయ్' మంటూ సాగిపోయి విజయాటాకీసు దగ్గరికొచ్చి తపీమని ఆగిపోయింది. అక్కడికి ఓ రెండువందల గజాల అవతల అగ్నిదేవుడు ప్రళయ నృత్యంచేస్తున్నాడు. విజయాటాకీసు నుంచి నడిచి వెళ్ళటమే అసంభవంగా వుంది. జనం ఒకళ్ళమీద ఒకళ్లుపడుతూ అటూ ఇటూ పరిగెత్తుతున్నారు.

అరుపులు, గోల, కేకలూ, ఏడుపులూ, పెడబొబ్బలతో, పొగతో కప్పబడిపోయిన ఆకాశంతో, మంటల్లో పేలిపోతున్న పెంకులూ, పగిలిపోతున్న వెదురు బొంగుల

శబ్దంతో ఆ ప్రాంతం అంతా నా నా బీభత్సంగా వుంది

రిక్షాదిగి, రిక్షావాడి చేతిలో పావలాకాసుపెట్టి ముందుకు సాగి చాడు వామనమూర్తి.

చుట్టూ అలుముకున్న బీభత్సాన్ని రెండు నిమిషాలసేపు నిర్ఘాంతపోతూ చూస్తూ నిల్చున్నాడు. అంతే. అంతలో "లలిత, లలిత" అంటూ అంతరాత్మ గోలచేయటం మొదలు పెట్టింది.

ఎటు పోవాలో వామనమూర్తికి తెలీదు.

"ఆఁ! ఒక రోజంతా సూర్యారావుపేట గాలిస్తే లలితా వాళ్ళ ఇల్లు దొరక్కపోతుందా?" అని రైల్లో తనకుతాను ధైర్యం చెప్పుకొన్నాడు.

ఎదురుగా కన్పించిన రోడ్డు వెంట నడక సాగించాడు. జనాన్ని తోసుకుంటూ, తప్పుకుంటూ, నడుస్తూ రోడ్డుకు కుడి ఎడమ వేపుల వున్న చిన్న చిన్న సందుల్లోకి తేరిపార చూస్తూ వెడుతున్నాడు వామనమూర్తి. ఇంత బీభత్సం జరుగుతుంటే లలిత వాకిట్లోకివచ్చి నిల్చోక పోతుందా అని అతడి ధీమా! (ఆమె యిల్లు ఈ ప్రాంతంలో వుంటే సంగతి.)

తంతే బూరెల గంపలో పడిన సామెతగా అతడికి అదృష్టం కలిసొచ్చింది. ఒక సందులో డాబా

ముందు రోడ్డుమీద సామానులూ, వాటి పక్కన లలిత కనిపించింది

పెంకుటిళ్లలో వున్నా, డాబాలలో వున్నా ప్రతివాళ్లూ తమ తమ సామానులను తెచ్చి రోడ్డుమీద పడేస్తున్నారు. పూరిళ్లయితే తాటాకులు తీసి కింద పడేస్తున్నారు. పెంకుటిళ్ల పైకి ఎక్కి నీళ్లు గుమ్మరిస్తున్నారు.

లలిత కనిపించగానే బ్రేకులు వేసినట్లు వామనమూర్తి ఆగిపోయ్యాడు. అకస్మాత్తుగా కలిగిన సంతోషంలో ఏమి చేయటానికీ తోచక రెండు నిమిషాలు ఆమెవేపే పిచ్చిగా చూస్తూ నిల్చున్నాడు. ఆ స్తబ్ధత రెండునిమిషాలే. అంతలోనే తేరుకున్నాడు. ఆవీధిలోకినడిచాడు. లలితవాళ్ళ ఇంటికి కొద్దిగా ఇవతల వున్న చిల్లరకొట్టుముందు నిల్చున్నాడు.

వామనమూర్తిని చూడగానే లలితకళ్లు సంతోషంతో, ఆశ్చర్యంతో మిలమిలలాడాయి. ముఖం వికసించింది.

సంతోషంతో ఏదో అనబోయి తమాయించుకొన్నది.

ఏదో ఆవేశంతో వామనమూర్తి లలిత వైపు నాలుగు అడుగులు వేశాడు ..

ఇంతలో దురదృష్టం ఎదురురానే వచ్చింది.

అటువేపునుంచి కామేశ్వర్రావు వచ్చాడు. వస్తూనే వామనమూర్తిని చూశాడు. తెల్లబోయ్యాడు. ఆ తర్వాత మనస్సులోనేమండిపడ్డాడు. వామనమూర్తికి పదిగజాల అవతల నిల్చుని మరో నడివయస్కుడితో "అగ్ని ప్రమాదాలు కావుగానండి, అడ్డమైన వాళ్ళంతా ఇక్కడే చేరుతున్నారండీ" అన్నాడు గట్టిగా.

"నిజమేనండీ, ఇళ్లు తగలబడుతుంటే చోద్యం చూడటానికని వొచ్చినట్టే వొచ్చి చేతికందినవి పట్టుకుపోతుంటారు."

"అందుకేనండీ, కొత్త వాళ్లెవరినీ ఈ వీధిలోకి రానీయకుండా వుంతేసరి. అనుమానం వున్న వాళ్లను పోలీసులకు అప్పచెబితే సరిపోతుంది" అన్నాడు కామేశ్వర్రావు తీక్షణంగా.

వామనమూర్తి కాళ్ళలో వొణుకు పుట్టింది. ఒళ్లంతా చెమట పట్టింది. ఈ విలన్‌గాడు తనను పోలీసులకు అప్ప జెప్పినా చెబుతాడు!

వామనమూర్తి అక్కడి నుంచి కదిలి లలిత పక్కనుంచే చకచకా వెళ్లిపోయ్యాడు

ఆ సాయంత్రం అయిదు గంటలకు వామనమూర్తి ఆ వీధి కొచ్చి ఓ పావుగంటసేపు అటూ యిటూ తారట్లాడాడు. లలిత కనబడలేదు.

విశతోరా హోటలుకు తిరిగొచ్చాడు.

రాత్రి ఎనిమిదిన్నరకు వామనమూర్తి భోజనం చేశాడు. గదిలోకి వచ్చి కూర్చున్నాడే కాని అతడి మనస్సు మాత్రం లలిత చుట్టూ తిరుగుతోంది. లలితా లలితా అని ఆక్రోశిస్తోంది.

'విశాఖపట్టణంలోలాగే ఇప్పుడు గూడ లలిత తాను వొస్తాడని గుమ్మంలో ఎదురు చూస్తూ నిల్చుంటుందేమో?' అన్న ఆలోచన అతడికి కలిగింది. అంతే. వామనమూర్తి చటుక్కున కుర్చీలోంచి లేచాడు. అట్లాగే నైట్ డ్రెస్‌లో, భుజంమీద ఓ టర్కీటవల్ వేసుకుని జేబులో ఇంత చిల్లర వేసుకొని గదికి తాళంపెట్టి బయటికొచ్చాడు వామనమూర్తి.

కొన్ని ఆశలకు, భావాలకు, ఆలోచనలకు బలమైన ఆధారాలు వుండనక్కరలేదు. అవి యథార్థం అయి తీరుతాయని మనస్సుకు గట్టిగా నమ్మకం ఏర్పడుతుంది!...

వామనమూర్తి రోడ్డు మీదికి వొచ్చాడు. రిక్షా వేసుకొన్నాడు. ఆ తర్వాత పక్కనే వెడుతున్న రిక్షాను ఆపి ఎక్కి కూర్చున్నాడు. 'విజయాటాకీస్ దగ్గరకు పోనీయ్' అన్నాడు.

● ● ●

విజయవాడలో సంభవిస్తున్న ఈ అగ్నిప్రమాదాలు కాకతాళీయంగా జరుగుతున్న వికావనీ, ఎవరో కావాలనిచేస్తున్న పనేననిపట్టణంలో అందరూ అనుకోవటం మొదలు పెట్టారు. 1964లో లాగా మళ్లా ఘోరాలు జరుగుతాయేమోనని ప్రతివాళ్లూ వొణికిపోతున్నారు.

పగలు పరవాలేదు. అందరూ మెళకువతోనే వుంటారు. రాత్రుళ్లు నిద్రాదేవి వొడిలో ప్రతివాళ్లు గాఢ సుషుప్తిలో మునిగి వుండగా ఎవరన్నా ఏ అఘాయిత్యానైనా తల పెడితే? పైగా పట్టణంలో ఎక రకాల వదంతులు వ్యాపించి వున్నాయి.

ఈ రాత్రికి సత్యనారాయణపురం ఖాళీ... రేపు రాత్రికి బావాజీపేట అఖరు... గాంధీనగర్ పని ఆ తరువాత... అంటూ గోడలమీద రాస్తున్నారట... కరపత్రాలు పంచిపెడుతున్నారట... ఎవరి దగ్గరో అదేదో పౌడర్ దొరికిందట...ఇలావున్నాయి వదంతులు.

పట్టణంలోవున్న పోలీసులకు తోడుగా పరాయి ప్రాంతాలనుంచి పోలీసులు వ్యాన్‌లలో వొచ్చారు. అప్పటికీ ప్రజలకు సంతృప్తి కలుగలేదు. ఏ వీధిలోనివాళ్లు ఆ వీధిలో సంఘాలుగా ఏర్పడి కాపలా కాస్తున్నారు కర్రలు పుచ్చుకుని రాత్రల్లా

"హారాహుషార్ పీలా హుషార్" అంటూ వలంటీర్లు తిరుగుతున్నారు.

రాత్రి పదిమీద దాటితే చాలు, ప్రతివాళ్ళనూ నిలవేసి ఎక్కడినుంచి వస్తున్నారో, ఎక్కడికెళుతున్నారో ఆరాతీసిన తరువాతగాని పోనీయటం లేదు. సైకిల్ మీద వెళుతున్నా సరే, కార్లలో పోతున్నా సరే, జీపులలో ప్రయాణం చేస్తున్నా సరే ఈ వలంటీర్లు ఆపి ఆరా తీస్తున్నారు.

> జడ్జి :- సూర్యకాంతంగారూ, తమరు దొంగను పట్టినందుకు ప్రభుత్వంవారు బహుమతి ఇవ్వవలసిందే. కానీ అతన్ని మళ్ళీ ఎందుకూ పనికి రాకుండా చితక్కొట్టేశారు. అందుకు మీకు జరిమానా వెయ్యవలసివస్తోంది. ఈ విషయంలో మీరు చెప్పుకోనేదేమైనా ఉందా?
>
> సూర్య :- చిత్తం. అంతలా కొట్టక పోదును గానండి; మా ఆయనే కాబోలని ధైర్యంగా...

సత్యనారాయణపురం, గాంధీనగర్, బాషాజీపేటలలో కాపలా కాస్తున్న వలంటీర్లకు రాత్రిళ్లు ఉత్సాహం యివ్వటానికి, వాళ్ళు రాత్రంతా మేలుకొని వుండేట్టు చేయటానికి సత్యనారాయణపురం రైల్వేస్టేషన్ దగ్గర ఒక డాబాలో మైక్ ఏర్పాటు చేశారు. అక్కడ నిరంతరం సినిమా రికార్డులు వేస్తున్నారు. మధ్య మధ్య "హారాహుషార్ ... బాషాజీపేట పౌరులారా, సత్యనారాయణపురం ప్రజలారా, గాంధీనగర్ నివాసులారా, వలంటీర్లూ హారాహుషార్ ... నిద్రపోకండి. మేలుకుని వుండండి.. కాపలా కాయండి...పగలు జరిగిన [illegible] [illegible] రానివ్వకండి. ప్రతివాళ్ళనీ ఆపి పరిశోధించి, ప్రశ్నలు వేసి, మీకు సంతృప్తి కలిగితేనే వదలండి. ఏ మాత్రం అనుమానం కలిగినా వాళ్ళను తీసుకువెళ్లి పోలీసులకు అప్పచెప్పండి..." అంటూ ఒక కంఠం మైకులో ఉద్బోధిస్తోంది.

ఈ హంగామా చూసి వాసుమూర్తి జంకాడు. కొద్దిగా భయపడ్డాడు. అయితేనేం? [illegible] రూపం అతడి మనస్సులో స్థిర నివాసం ఏర్పరుచుకుని తక్కిన భయాలన్నిటిని పారదోలింది.

విజయాటాకీస్ దగ్గర రిక్షాదిగి

వామనమూర్తి లలిత వాళ్ళిల్లున్న వీధి వేపుగా మెల్లిగా బయలుదేరాడు. జేబులోంచి సిగరెట్ పెట్టెతీసి సిగరెట్ వెలిగించాడు. పెట్టెలో సిగరెట్లన్నీ అయిపోవటంచేత పెట్టె అవతల పారేశాడు.

వామనమూర్తి మెయిన్ రోడ్డు మీదనుండి సందులోకి తిరగటం వీధి లాంతరుస్తంభందగ్గర నిల్చున్న అరడజను మంది వలంటీర్లు చూశారు.

"ఒరే అతడెవరో మళ్ళా వస్తున్నాడురా. మధ్యాహ్నం వచ్చాడు. సాయంత్రం వచ్చాడు. పొద్దుగంతా అటూఇటూ తిరిగాడురా. మళ్ళా ఇప్పుడు..." అన్నాడు వాళ్ళలో ఒకడైన వెంకటేశ్వర్లు. అతడు రెవిన్యూ డిపార్టుమెంటులో అటెండరు.

"అవున్రా నేనూ చూసినాను. ఇయ్యాళ ఇంటికాడనే వుండాను గా. సాలాసార్లు యీదిలో తచ్చాడుతూ కనిపించాడు. చూస్తే ఈ ప్రాంతాలకు చెందినవాడులా అగపడలేదు" అన్నాడు కోదండపాణి. అతడు ప్రెస్ లో కంపోజిటరు.

ఈ వలంటీర్ల జట్టులో రామేశ్వర్రావు కూడ వున్నాడు. అతడు వామనమూర్తిని చూశాడు. "రాస్కెల్. విశాఖలోనే వీడు నా చెల్లెలి మీద కన్నేశాడు. మళ్ళా ఇక్కడా దాపురించాడు" అని అతడు మనస్సులోనే పళ్ళు కొరికాడు. "ఇన్నిసార్లు పరాయివాడు మన వీధిలో ఎందుకు తిరుగుతాడు? ఇందులో ఏదో మోసం వుంది. వాడిని తీసికెళ్ళి పోలీసులకు అప్పచెబితే సరి" అన్నా డతడు కోపంతో.

ఇంకేముంది? "పదండి, పదండి"

అంటూ వలంటీర్లు ముందుకు నడిచారు.

ఆ వాలకం దూరంనుంచే చూశాడు వామనమూర్తి. 'అసలే పిచ్చి పిచ్చి మంటున్న అతడి గుండెలో బండరాళ్లు పడ్డాయి. అటుపక్కనుంచి మైకులో "వలంటీర్లూ పారాహుషార్ ... కొత్త వాళ్లను వదలిపెట్టకండి ... అనుమానం వున్నవాళ్లను పోలీసులకు అప్పచెప్పండి ...' అన్న హెచ్చరికలు అతడికి భయంకరంగా వినిపిస్తున్నాయి ...

అతడి కాళ్లలో వణుకు పుట్టింది. వెనక్కు తిరిగి వెళ్లిపోదామా అని కూడ అనుకొన్నాడు. "ఓయ్ దేవుడా లలితను చూడాలనే బుద్ధి యిప్పుడెందుకు పుట్టించావయ్యా!" అని దైవాన్ని తిట్టుకొన్నాడు.

ఇంతలో వలంటీర్ల బృందం అతడి దగ్గరకు రానే వచ్చింది. "ఏయ్ మిస్టర్. ఎవరు నువ్వు? ఎవరి కోసరం?" అంటూ గద్దించాడు కోదండపాణి.

వామనమూర్తిని చుట్టుముట్టి అరుపూ విచ్చున్నారు. అతడి నోటి వెంట మాట పెగలేదు. "ఈ వీధిలో మా బంధువులు వుండాలి... ..." అన్నాడు. నూతిలోంచి వచ్చినట్టుగా వున్నాయి అతడి మాటలు. కొంతసేపు నిస్సహాయంగా కామేశ్వ్రావు చెప్పి [illegible]డు.

"బంధువులా? ఎవరూ?" అన్నాడు కామేశ్వ్రావు కర్కశంగా.

"అసలు మీదేవూరు?" అని అడిగాడు వెంకటేశ్వర్లు.

"విశాఖపట్నం."

"విశాఖపట్నమా! బందుగులుంటే ఈడకొచ్చినావా? లుంగి బనీనూ యీటితోనే బందుగులను సూడ్డానికి వచ్చినావా? పోలీసు స్టేషనుకు పద. అడనే తేలిపోద్ది' అన్నాడు కోదండపాణి కోపంతో.

ఉదయం సంభవించిన అగ్ని ప్రమాదం ఎవరో విద్రోహుల చర్యేనని అక్కడివారి గుండెలు మండి పోతున్నాయి. ఏ కాస్త అనుమానం వున్న వ్యక్తి కనబడ్డా మండిపడుతున్నారు.

"పోలీసులు" అన్నమాట చెవిని పడగానే వామనమూర్తికి హితాహిత జ్ఞానం నశించింది. తనచుట్టూ ప్రపంచం గిర్రున తిరుగుతున్నట్టుగ వుంది!

గిర్రున వెనక్కు తిరిగి గబగబా అంగలు వేసుకొంటూ బయలుదేరాడు.

"ఏయ్ మిస్టర్ ఆగు" అంటూ వలంటీర్లు వెంటపడ్డారు.

వామనమూర్తి పరుగు మొదలెట్టాడు!

"పట్టుకోండి, పట్టుకోండి" అంటూ వెనకాల వలంటీర్లు వెంటపడ్డారు

వామనమూర్తికి జ్ఞానేంద్రియాల

లని కేరటం మాశాయి. పిచ్చివాడిలాగా శక్తికొద్దీ పరిగెత్తుకున్నాడు. ఇంతలో ఎదురుగా వస్తున్న బీటుపోలీసు పరిగెత్తుతున్న వామనమూర్తిని, వెనక తరుముకు వస్తున్న వలంటీర్లను చూశాడు.

పరిగెత్తుతున్న వామనమూర్తి చొక్కా అందిపుచ్చుకుని "ఆగు" అన్నాడు.

గర్జనలాంటి ఆ అరుపువిని ఆరడుగుల వామనమూర్తి తక్షమని నిల్చిపోయ్యాడు

ఎదురుగా పోలీసు కానిస్టేబులు.

వామనమూర్తికి చుట్టూ వున్న మనుషులు, మేడలు, లైట్లూ, వాహనాలు ఏవీ కనిపించటంలేదు. అంతా అలుక్కుపోయినట్టుగా వుంది.

ఇంకా నిద్రపోని ప్రపంచం చేస్తున్న రొద వినిపించటం లేదు.

పంచేంద్రియాలూ పనిచేయటం లేదు.

జీవచ్ఛవంలాగా పోలీసు చేతిలో చిక్కి నోటమాట లేకుండా నిల్చుండిపోయ్యాడు...

□□□

పనికిరాని పరిజ్ఞానం

ఆకాశం నిర్మలంగా వున్నప్పుడు 'మిల్కీవే' – పాలపుంత – అనేది కనిపిస్తుంది చూడండి. అది బ్రహ్మాండమైన నక్షత్ర మండలం. దాని పొడుగు లక్షకాంతి సంవత్సరాలు. (సెకండుకి 1, 86, 000 మైళ్ళ చొప్పున కాంతి ఏడాదికి ప్రయాణించేసే దూరాన్ని కాంతి సంవత్సరం అంటారు.)

●

మన భూమి, గ్రహాలు, సూర్యుడు పాలపుంతలో భాగాలే. మన సూర్యుడిలాంటి నక్షత్రాలు పాలపుంతలో ఇరవైవేలకోట్లు వున్నాయట. మరి అటువంటి పాలపుంతలు బ్రహ్మాండంలో ఎన్ని కోట్లు వున్నాయో.

●

మనం పీల్చే ప్రతి ఘనపు సెంటీమీటరు గాలిలోను వున్న వాయు కణాల సంఖ్య : 27 తరవాత పద్దెనిమిది సున్నాలు పెట్టండి

●

మూడు లీటర్ల రక్తంలో వున్న ఎర్రకణాల సంఖ్య: 15 తరవాత పన్నెండు సున్నాలు పెట్టండి. ఒ చిన్న నెత్తుటి చుక్కలోనే ఎ కణాలు 50 లక్షలుంటాయి.

●

వానర జాతినుంచి నరజ వేరుపడిపోయి కనీసం కో సంవత్సరాలైందని బ్రిటిష్ ఆ యాలజిస్టు ఎల్. ఎస్. బి. లీకీ అ ఆయన ఈమధ్య సిద్ధాంతం చేశా

●

అసలు భూమిమీద జీవపదా ప్రారంభమై సుమారు 150 క సంవత్సరాలైందని కెనెడియ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ జె. ఉక్లో సిద్ధాంతం.

●

జ్యోతి జూలై సంచికలో ఒ శీర్షికలో 1, 11, 11, 111 ను అ సంఖ్యతో హెచ్చిస్తే 123456787 4321 వస్తుందని రాశారు.

దాన్ని ఇంకా పొడిగిస్తే 11, 11, 11, 111 ను అదే సంఖ్య హెచ్చిస్తే 12345678987654 వస్తుందని కాకినాడను శ్రీ కందర్ప విశ్వనాథం వ్రాశా థాంక్యూ సార్.

— బా

□ □

కిశోర ప్రాయం

విజయలక్ష్మి రామకృష్ణన్

(గత సంచిక తరువాయి)

కమల 'పగలంతా నేను వుంటాను రాత్రిళ్ళు మందులు కృష్ణుడిస్తున్నాడు. చెల్లెలు పడక వేసిన తర్వాత సెకండ్ షోకి హాలుకు వెళ్ళడమే లేదు. వాళ్ళ నాన్నగారే వెళ్తున్నారు' అంది.

జానకి, అనంతకు పక్కలు వేయించింది. అనంతకు రాత్రంతా నిద్రపట్టలేదు. మర్నాడు తెల్లవారే కృష్ణమోహన్ స్నానానికి వెళ్ళనే తడవుగా అనంత మోహిని గదిలోకి వెళ్ళింది. కళ్ళు తెరుస్తూనే అనంతను చూచిన మోహిని ముఖం సంతోషంతో విప్పారింది.

అనంత మోహిని చెయ్యి నిమురుతూ 'మోనీ! ఏమయింది నీకు? త్వరలో బాగవుతుంది. భయపడకు, నీకు బాగయ్యేవరకు నీ దగ్గరే వుంటాను నేను. నాకు ఇప్పుడు సెలవలేగా" అంది; ఆవేదనా, ఆదరణా మాటల్లో కురిపించడం తెలియలేదు ఆమెకు.

మోహిని 'అనంతా, నిన్ను చూస్తాననుకోలేదు, కాని నువ్వు

వచ్చావు ఎంతో సంతోషంగా వుంది నాకు అన్నది.

తల్లి వచ్చి సాయం చెయ్యగా ఆనుకునివున్న బాత్‌రూమ్‌కు నడిచి ఒళ్ళు తుడుచుకుని, పౌడరు రాసుకుని బట్టలు మార్చుకు వచ్చింది మోహిని. పనిమనిషి దుప్పటి, దిండు కవరు మార్చి మోహినిపక్క సరిచేశాడు. అనంత ఫ్లవర్ వాజులో పూలు మార్చింది. మోహిని మల్లెపువ్వులాంటి జరీ అంచు వెంకటగిరి చీర కట్టుకుంది. అనంత ఆ చీరగుర్తు పట్టింది. తన పుట్టిన రోజుకు తనతో పాటు మోహినికి కూడా జానకి ఇచ్చిన చీర అది. జానకి వచ్చి "నువ్వెళ్ళి స్నానం చేసిరా వదినా, మోహినికి నేను తల దువ్వుతాలే" అంది. కమల వెళ్ళింది.

జానకి నెమ్మదిగా మోహినికురులకు నూనె రాసి పడుకోడానికి సుఖంగా వుండేటట్టు మధ్య ఎడముంచి రెండు జడలు అల్లింది. "మోహినికి బొట్టుపెట్టు అనంతా" అంది జానకి. "నొప్పి లేకుండా జడవేశావు అత్తయ్యా రోజూ అమ్మవేస్తే, ఒకే నొప్పి" అంది మోహిని. అనంత మోహినికి బొట్టుపెట్టింది. మోహిని పడుకుంది. తెల్లని చీర ఏకుకో, మేకుకో చుట్టినట్టుగా పడుకునివుంది మోహిని. కామెర్లతో ఆమె అరికాళ్ళు, అరిచేతులుకూడా పచ్చపడి పోయినాయి. కాళ్ళుమాత్రం మెరు

జరిగిన కథ

నారాయణరావు, రాఘవరావు బాల్య స్నేహితులు. నారాయణరావు కొడుకు వాసు. రాఘవరావు కూతుళ్ళు వసంత, అనంత. తల్లి పోయినప్పటినుంచి అనంత బందరులో నారాయణరావు భార్య జానకి పెంపకంలో పెరిగి పెద్దవుతుంది గుంటూరులో జానకి అన్నగారికొడుకు కృష్ణమోహన్‌ను అనంత ప్రేమిస్తుంది కృష్ణమోహన్ చెల్లెలు జగన్మోహిని వాసును ప్రేమిస్తుంది. వసంతకు ఎన్ని సంబంధాలు వచ్చినా పెళ్ళి కుదరదు. అనంతను కృష్ణమోహన్ కివ్వడం నారాయణరావు కిష్టంలేదు. కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేయలేకపోయానే అనే దిగులుతో రాఘవరావు చనిపోతాడు. తర్వాత కొన్నాళ్ళకి గుంటూరులో జగన్మోహినికిబాగా జబ్బుచేసిందని, వెంటనే రమ్మని ఉత్తరం వస్తుంది. జానకి, అనంత గుంటూరు వెడతారు.

పూసే ప్రస్తాయి డాక్టరువచ్చి చూసి ఇంజెక్షన్ ఇచ్చి వెళ్ళాడు.

అనంత స్నానం చేసి వచ్చి మోహిని మంచం దగ్గరకు కుర్చీ లాక్కొని కూర్చుంది. మోహిని "అనంతా, నా వీణ తెస్తావా ఒకసారి" అంది.

"వద్దు మోహినీ, కూర్చోలేవు నువ్వు, నొప్పి అవుతుంది" అంది అనంత.

"కాదనంతా, నాకు బెంగగా వుంది. కూర్చోనులే. పడుకునే వాయిస్తాను" అంది మోహిని. అనంత వెళ్ళి వీణ తుడిచి శ్రుతిచేసి తెచ్చి పడుకునివున్న మోహిని మీద అడ్డంగా, బరువు తాకకుండా అమర్చింది.

మోహిని ఆశగా పది వ్రేళ్ళతోనూ తీగలన్నీ స్పృశించింది. ప్రియుడు ప్రియురాలి ముంగురులు సవరించినట్టుగా పరవశించింది. నెమ్మదిగా మీటడం మొదలు పెట్టింది. "క్షీరసాగరశయనా, నను చింతలు పెట్టవలెనా రామా" అంటున్నాయి వీణతంత్రులు. ఆమె హృదయానికి శ్రుతులైన అనుపల్లవి ముగించకుండానే చేతులు నొప్పి పెట్టాయి.

సీరియల్

"అబ్బా!" అన్నది బాధగా. అనంత చప్పున మోహిని చేతుల మీది చేతులు వేసి "నా మాట విను మోహినీ, ఇంక చాలమ్మా" అంది.

మోహిని కళ్ళనీళ్ళు తిరగ "చూశావా, అనంతా. వీణ వాయించుకోవాలని కూడా ఓపిక లేకుండా పోయింది. ఇంకెన్నాళ్ళో వుంటాను నేను" అంది. అనంత ఆమె నోరు మూస్తూ "ఛీ, అటువంటి మాటలంటే వెళ్ళిపోతాను నేను. నీకు చక్కగా, త్వరగా బాగవుతుంది. ఆశ తీరగా పాడుకుందువుగాని, వీణ వాయించుకుందువుగాని, బొమ్మలు గీసుకుందువుగాని" అన్నది.

మోహిని "అనంతా, వీణ తీసుకో నువ్వు. పూర్తి చెయ్యి కీర్తన" అంది. చాప తెచ్చి వేసుకుని చరణం వాయించింది అనంత. "కొంచెం పాడుదూ" అని కోరింది మోహిని. "పంకజాక్షికై నీరధి దాటిన నీ కీర్తిని విన్నానురా, తారకనామా త్యాగరాజనుతా, దయతో నేలుకోరా రామా" అని ముగించేసరికి అనంత కన్నులు కూడా చెమ్మగిల్లాయి. మోహిని కళ్ళనీళ్ళు కణతల మీదుగా కారి జడలు రెండు తడిసిపోయాయి. నెమ్మదిగా వీణ పక్కలో పెట్టి వచ్చి మోహినికి దగ్గరగా కూర్చుంది అనంత.

"అనంతా నీకు అరవం రాదు, అందుకు చెప్తున్నాను. తమిళంలో



"తిరుప్పావై" అని ఓ పుస్తకం వుంది. కృష్ణదేవరాయలు వ్రాసిన ఆముక్త మాల్యద చదివారా? చదవక పోయినా వినేవుంటారు. దాంట్లోని విష్ణుచిత్తుడు గొప్ప వైష్ణవ భక్తుడు. ఆయన్నే 'పెరియాళ్వారు' అంటారు. ఆయన కూతురు ఆండాళ్ శ్రీరంగ నాథునే ప్రేమించింది. స్వామితో తనకు పరిణయమైనట్లు రోజూ కలలు కంటూ, ఆ స్వప్నాలు పాటలుగా పొందుకుంది. అదే తిరుప్పావై. ఎంత మధురంగా వుంటాయి పాటలు!

ఏరుడు నాన్న పనిమీద మద్రాసుకు వెళ్తుంటే, నేను వెళ్ళాను. అప్పుడే లలితకళా ఎకాడమీ వాళ్ళ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. వైజయంతిమాల "ఆండాళ్ కళ్యాణం" వుంది ఒకరోజు. ఆరోజు రాత్రి మెయిల్ కే తిరుగు ప్రయాణానికి టికెట్లు బుక్ చేశారు నాన్న. బలవంతంగా ఆ టిక్కెట్లు క్యాన్సిల్ చేయించి, భరతనాట్యం ప్రోగ్రాముకు టిక్కెట్లు కొనిపించాను. నాన్న విసుక్కున్నారు. కాని, విన్నారు నామాట. "సినిమాలో నటించే వైజయంతేనా, ఆండాళ్ గా జీవించి ప్రేక్షకులను పారవశ్యంలో ముంచింది" అనిపించింది. వెయిపడగలు చదివావు కదా! గిరికకు మాత్రమే ఆండాళ్ అయివుంటుంది. వాళ్ళు పవిత్రులు మాత్రమే కాదు, అదృష్టవంతులు కూడా" అన్నది మోహిని.

అమితమైన బాధ ధ్వనించిందామె కంఠంలో. అలసటతో కళ్ళు మూసుకుంది మోహిని. అనంతలక్ష్మి కెండేళ్ళ క్రిందట ఎవరో సంపన్నుల ఇంట్లో వివాహ సందర్భంలో చూసిన యామినీ కృష్ణమూర్తి – భామ కలాపం' గుర్తుకువచ్చింది. యామిని నృత్యాన్నైనా ఏనాటికైనా మర్చిపోగలనేమో కాని ఆమె చెల్లెలు జ్యోతిష్మతి మధురగానం ఏనాటికీ మరువలేను. శృంగార ఘంటా స్వరంతో 'సంపె "యదువంశ సుధాంబుధి నీ-మా, స్వామి రారా శతకోటి మన్మథాకారా, రాజరాజా' అనిపిలిస్తే ఆ దేవుడు కనుక రాలేడు, మనిషైతే రాకుండా వుండగలడా?" అనుకుంది అనంత. బలహీనంగా వున్న మోహినితో మాటలు పెంచరాదని నిగ్రహించుకుంది.

కమల ఆహారం తీసుకోడానికి కూతుర్ని లేపింది. వెన్న రాయని రొట్టెముక్క, క్రీము వెయ్యని టొమేటో సూప్ తీసుకుంటూ అనంతను చూసి నవ్వింది మోహిని. "ఏం నవ్వుతున్నావు" అనడిగింది అనంత.

"నువ్వు భోంచేసిరా, నీకో రహస్యం చెప్తాను" అంది మోహిని. మధ్యాహ్నం ఎవరూ దగ్గర లేకుండా చూసి "ఏమిటో చెప్తానన్నావు" అనడిగింది అనంత. మోహిని ముఖం రంగు మారింది. "అనంతా నా మనసు, నా కోరిక నీకు తెలుసును. బావను పెళ్ళి చేసుకోవడం యిష్టం లేదని కబురు తెలిశాక నేనెంత క్రుంగిపోయానో నీకు తెలీదు. నేను పుట్టి పెరిగిన ఇంట్లో ఇంతవరకు ఒక్క కోరిక తీరకుండా మిగలేదు నాకు. భాషఫారం తప్పి చదువుమానేస్తానన్నా 'సరే' నని ఒప్పుకున్నారు అమ్మా నాన్నా. అటువంటి నాకు, అన్నిటికన్నా ప్రగాఢమైన కోరికే ఎప్పటికీ తీరనిదయింది. బావను నేను తప్పుపట్టడం లేదు. కాని నాకు ఇంకో దారి లేకుండా అయింది అనంత

లోకంగా నాకు జ్వరం వచ్చింది వదినె, నెలనుండి కామెర్లన్నారు. డాక్టరు చాలా పథ్యంగా వుండాలన్నారు. ఒక క్షణాన హఠాత్తుగా నాకు చచ్చిపోవడానికి దారి దొరికినట్లయింది. చచ్చిపోవాలనే కోరిక బలమైంది. ఎవరికి తెలీకుండా రిఫ్రిజిరేటరులోంచి వెన్న, మీగడ తీసుకుని అమితంగా తింటున్నాను. అందుకే మందులదారి మందులదీ, జబ్బుదారి జబ్బుదిగా అయ్యింది. డాక్టరుకు ఈసంగతెట్లా తెలుస్తుంది? నేనింక బ్రతికేది కొన్ని రోజులే అంతా" అంది. అనంత ఒక్క నిలువెల్ల భయంతో వణికిపోయింది.

"మోహినీ, ఎందుకు [illegible]టువంటిపని? జాన కకపోతే జానకు మించిన వాడు దొరికేవాడు నీకు" అంది. మోహిని నవ్వి "అనంతా నువ్వు పిచ్చి దానివి. నీకేమీ తెలియదు" అంది. సరిగ్గా అదే సమయంలో కమల ఏడుస్తూ జానకితో అంటోంది; "వదినా నాబిడ్డ ఈకాలపు పిల్లకాదు. వట్టి అమాయకురాలు. అందుకే నీచేతుల్లో అప్పగిద్దామని ఆశపడ్డాను" జానకికి నిజంగా దుఃఖం వచ్చింది. "వదినా. నన్ను నమ్ము నువ్వు. ఇందులో నేను చెయ్య [illegible]

కుండా వుండిపోయాను. తండ్రీ కొడుకులు ఒకరిని మించినవాళ్ళు ఇంకొకరు. వాళ్ళకు తోచినదే తప్ప ఇతరుల కోరికల గురించి ఆలోచించడం, సలహాలు పాటించడం ఏనాడు లేదు. నేను జీవితంలో కష్టాలేమీ పడలేదు నిజమే కాని, చూచే వాళ్ళనుకునేటట్లు, అంతులేని సుఖాలు అనుభవించలేదు. నా తర్వాత మళ్ళీ ఈ యింటి ఆడబడుచే ఆ ఇంటి కోడలవడం నేను పెద్దగా కోరుకోలేదు. నా కొడుకుని మించిన యోగ్యుడు నా మేనకోడలుకు లభించాలని, నన్ను మించిన సుఖాలది అనుభవించాలని ఆశపడ్డాను. నేను బ్రతిమాలినా వాళ్ళు వినే రకాలుకాదు వదినా" అంది జానకి. కమల కళ్ళు తుడుచుకుంటూ "ఊరుకోండి వదినా, మీ మనసు కష్టపెట్టాను. దాని జాతకం ఎట్లా వుంటే అట్లా జరుగుతుంది ఎవరి

చంద్రుడు పూర్ణబింబంగా ప్రకాశించిన మర్నాటినుంచి క్షీణించడం మొదలు పెడతాడు. పూర్తిగా క్షీణించిపోయిన మర్నాటినుంచి వృద్ధిపొందడం మొదలు పెడతాడు.

— ఒక చైనీస్ సామెత.

"అదృష్టానికి ఎవరు కర్తలు?" అన్నది.

ఆ సాయంత్రం మద్రాసు నుంచి కమల అన్నగారు, ఆయన కూతురు ఇందిరా వచ్చారు. "పిల్లలను ఒంటరిగా వదలిరాలేక మీ వదిన రాలేదు. నేను వెళ్ళగానే వస్తుంది" అన్నాడాయన చెల్లెలితో.

ఇందిరను చూచి మోహిని సంతోషించింది. అనంతను, ఇందిరను ఒకరినొకరికి పరిచయం చేసింది. "మీ క్లాసు మేటు వసంతలక్ష్మి మా అక్క" అన్నది అనంత ఇందిరతో.

ఇందిర అవతలకు వెళ్ళగానే మోహిని అనంతతో "ఇందిరకు మా అన్నయ్యంటే మహా యిష్టం. నేను చచ్చిపోకముందే అన్నయ్య నడగాలి, ఇందిరను చేసుకొమ్మని" అన్నది.

అనంత గాయపడిన హృదయానికి మళ్ళీ సమ్మెట దెబ్బ తగిలింది. "తన కోరిక తీరలేదు కనుక ఇందిర కోరిక తీర్చి తృప్తిపడాలనుకుంటున్నది మోహిని. మోహినికి నా మనసు తెలీదు. వాళ్ళ అన్నను నేను కూడా ప్రేమించానని తెలిస్తే

ఏమి చేస్తుందో" అనుకుంది అనంత. ఆ చాపల్యాన్ని నిగ్రహించుకున్నది.

[illegible] ఫ్యాక్టరీ నుంచి వచ్చాడు కృష్ణమోహన్. అతడు గదిలోకి రాగానే ఇందిరా, అనంతా లేచి బయటకు వెళ్ళారు. మోహిని "అన్నా, నేను ఇంకెన్నాళ్ళో బ్రతకను, నాకో కోరికున్నది తీరుస్తావా" అంది. మోహన్ "మా అన్నపూర్ణదేవి! అట్లా అనకమ్మా, నువ్వేది అడిగినా ఎప్పుడన్నా లేదన్నానా?" అన్నాడు.

"అన్నయ్యా, నువ్వు ఇందిరను పెళ్ళాడాలి. ఇందిరకు నువ్వంటే ఎంతో అపేక్ష" అంది. అప్పుడే ఫ్లాస్కులో పళ్ళరసం తీసుకు వస్తున్న అనంత కృష్ణమోహన్ ఏమంటాడో వినాలన్న కుతూహలంతో గడపదగ్గరే ఆగిపోయింది. మోహన్ నవ్వి "మోహినీ, ఇందిరను చేసుకోడానికి నువ్వు యింతగా కోరాలా? నాకు ఇందిరంటే ఎప్పుడూ ఇష్టమే" అన్నాడు.

అనంత చేతిలో ఫ్లాస్కు కిందపడి ముక్కలయింది. అప్పుడు [illegible] అంతా వచ్చారు. అనంత పాలిపోయిన ముఖంతో "తలుపు తగిలింది" అంది. ఫ్లాస్కు పగలడం [illegible], కలలకు [illegible] తోచింది. మోహన్ కంగారు పడుతూ "మీరు [illegible] గాజు [illegible] కుంటుంది" అని నౌకర్నిపిలిచాడు అనంత మోహన్ని చూస్తూ "చెయ్యి కోసుకున్నా, నాలుగు రోజులకు మానిపోతుంది" అన్నది. మోహన్ కు తలాతోకా అర్థంకాలేదు. ఇంకో ఫ్లాస్కు తేవడానికి బజారెళ్ళాడు అనంతకు అనుకోకుండా బాలకృష్ణన్ గుర్తుకు వచ్చాడు. "బాలూ నీ బాధ యిప్పు[illegible] నాకు" అను[illegible] మోహిని "ఇంకో ఫ్లాస్కు అవసరంలేదని అన్నయ్యకు చెప్పండి" అంది. ఇందిరను చూస్తూ "ఇందూ నువ్వు మంచి పుణ్యం చేసుకున్నావు. నీకు వచ్చిన మనిషికే నువ్వు వచ్చావు. సంతోషించలేకుండా పోతున్నాను నేను. ఇందూ, నువ్వు పెళ్ళయి మాయింటికి వచ్చేటప్పుడు నీ వీణ తీసుకురాకు. అది నీ దెగ్గర్నే ఉండనీ! నా వీణ నువ్వు తీసుకో" అంది.

ఇందిర భరించలేక "ఊరుకో మోహినీ" అంది. మంచానికి తలవైపువున్న పుస్తకాల షెల్ఫులోంచి వెంకటాద్రి అప్పారావు తెలుగు చేసిన గీతగోవిందము, దాశరథి తెలుగుచేసిన గాలిబ్ గీతాలు తీసి అనంతకిస్తూ "మర్చిపోతావా నన్ను" అంది మోహిని. అనంతకు నోట మాట రాలేదు. అలసటతో

మోహిని కళ్ళు మూతలు పడుతున్నాయి. "అదిగో సుఖము లెవ్వరనుభవించిరిరాము" అని అస్పష్టంగా పాడుకుంది మోహిని. కాళ్ళ దగ్గరవున్న దుప్పటి సరిగా కప్పి అనంతా, ఇందిరా పడుకోడానికి వెళ్ళారు. తెల్లవారుఝామున ఏడుపు విని త్రుళ్ళిపడి లేచింది అనంత. ఇందిరను లేపింది. ఇద్దరు గాభరాగా మోహిని గదిలోకి వెళ్ళారు. డాక్టరు నిల్చుని వున్నాడు. కమలా, జానకి ఏడుస్తున్నారు. కృష్ణమోహన్ పసిపిల్లవాడిలా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. డాక్టరు అతని భుజం తడుతూ, "నాన్నగారికి, అమ్మగారికి ధైర్యం చెప్పాలోయి, నువ్విట్లా ఏడవకూడదు" అంటున్నాడు. స్తంభంలాగా చలనం లేకుండా నిల్చుని వున్నాడు మోహిని తండ్రి. అనంతా, ఇందిరా "మోహినీ" అంటూ గోలుమన్నారు. కృష్ణమోహన్ మామూలుగానే రాత్రి మందు యివ్వడానికి వెళ్ళి లేపితే ఎంతకీ లేవలేదట. వెంటనే డాక్టరుకు ఫోను చేశాడట. డాక్టరు వచ్చి చూసి "గంటయింది ప్రాణం పోయి" అని చెప్పాడట!

మోహినికి స్నానం చేయించారు. కమల లోపలనుంచి చీర తెచ్చింది కట్టడానికి. మూడువందల రూపాయల బనారసు పట్టుచీర అది. మొన్న మద్రాసు వెళ్ళినప్పుడు మోహిని మనసుపడి కొనుక్కున్న చీరట. "నా తల్లికి సెంటన్నా, పువ్వులన్నా ప్రాణం. వదినా, తలనిండా పూలు పెట్టండి దానికి. బాబూ కృష్ణా! చెల్లెలికి సెంటూ పువ్వులు తీసుకురా నాయనా" అంటూ ఏడ్చింది కమల. అంత్యక్రియలు ముగిసే వరకు అక్కడ వాళ్ళంతా గుండెలు బ్రద్దలయ్యేట్లు ఏడుస్తూనే వున్నారు. ఆ రాత్రికి సొమ్మసిల్లి మైకం కమ్మినట్లు నిద్రపట్టింది అందరికీ.

మోహిని పోయిన కబురు విని గుంటూరు వచ్చిన నారాయణరావు మూడవ రోజున అనంతను తీసుకుని బందరు తిరిగి వచ్చాడు. పదిరోజులుండి తిరిగివచ్చింది జానకి. అనంత తనబల్ల మీద మోహిని ఫోటో పెట్టుకుంది. మోహిని మరణంతో అనంతకు వాసుమీద కక్షలాంటిది పెరిగింది. ఓ రోజు వాసుకు వుత్తరం వ్రాస్తూ నిగ్రహించుకోలేక "నీమూలంగానే మోహిని చచ్చిపోయింది" అని వ్రాసింది. ఆ వుత్తరం పోస్టు చేసిన తర్వాత తన తప్పు తెలుసుకుంది మోహిని. ఆత్మహత్యకు వాసు బాధ్యత ఏమున్నది? రేపొద్దున చూస్తే తను చచ్చిపోతే, మోహన్, బాలకృష్ణన్ చచ్చిపోయి వుంటే తను నేరస్థులవుతారు. తన ఆలోచన ఎంత అర్థరహితమైనదో, ఎంత హాస్యాస్పదమైనదో తెలుసుకుని అనవసరంగా వాసును

సందేహించాలనిపిస్తే ప్రశ్న పడింది. "హృదయం ఎవరికైనా విలువైన సంపద. ఎదుటివాళ్ళ మనసు తెలియకుండా ఆ హృదయాన్ని కానీ పోగొట్టుకున్న వాళ్ళు శిక్ష అనుభవించాల్సిందే" అంటుంది.

అత్తాత పదిరోజులకు వాసు బనారస్ నుండి వచ్చాడు. అందరికీ చీరలు తెచ్చాడు. వాసు అనంత బల్లపైన మోహిని ఫోటో చూశాడు. అతని మనసు చెదిపోయింది. అనంతను చూస్తూ "మోహినికి ఏమి జబ్బు, ఎట్లా పోయింది?" అనడిగాడు. అంత వరకు నిగ్రహించుకున్న అనంత బావురుమన్నది. వాసు ఆమెను పట్టుకుని అక్కడున్న మంచంపై కూర్చోబెట్టాడు. "ఏడవకు అనంతా ఏడవకు" అన్నాడు "బావా, నన్ను క్షమించండి, ఎందుకో తెలుసా, మోహిని నిన్ను ప్రేమించింది. నువ్వు వద్దన్నావని పిచ్చి చేతులారా మరణాన్ని తెచ్చుకుంది. నాకు తప్ప ఎవరికీ తెలియని సంగతి. ఆ బరువు మోయలేక నిన్ను నిందించాను" అన్నది అనంత. వాసుకు నిజంగా మతిపోయి నట్లయింది. అనంత "బావా, ఇంకో సంగతి చెప్పనా నీకు? ఒంటరిగా నుండలేక ఏమాట దాచుకోలేక పోతున్నాను. బావా, నేను, నేను—నాకు మోహన్ [illegible] పోయింది అన్నది. వాసుకు తల తిరిగిపోయింది. అనంత దుఃఖం అంత ఉధృతంగా వుండడానికి కారణం తెలిసింది. నవ్వుతూ తేరుకుని "అనంతా, ఛీ, ఏమిటీ అసహ్యంగా. ఏడవకూడదు. లే, నేను చెప్తా విను" అన్నాడు. అనంత "నన్నేమనకు బావా, కానీ ఏమనవు, చెప్పకుండా ఏడవడాని కొచ్చా? ఇన్నాళ్ళూ నా మనసు తెలియక పోయారు' అని వాసు ఒళ్ళో తల పెట్టుకుని కుమిలి కుమిలి ఏడ్చింది. వాసు అనంత జుట్టు సవరిస్తూ వుండగా వసంత వచ్చి ఆశ్చర్యంగా నిలబడి పోయింది.

వాసు వసంతతో "కొంచెం కాఫీని తీసుకు రండి" అన్నాడు. వసంత లోపలికి వెళ్ళింది. వాసు అనంత చెంపలు తుడుస్తూ "అనంతా నువ్వు పసిపిల్లవన్నా అన్యాయం. నీ మనసు నాకు తెలుసు. ఎవరినో ప్రేమించావని అంటావు. అది సఫలం కాలేదని ఏడుస్తున్నావు. నీకు చిన్నప్పటి నుంచి సౌందర్యారాధన కాస్త హెచ్చు. పవిత్రమైన సౌందర్యం అంటే మరీ ఆరాధన. నీకు మోహిని అంటేనూ ఆపేక్షే! కారణం మోహిని చక్కనిది కావడమే. అటువంటి ఇష్టమే కృష్ణమోహన్ మీద కలిగింది. దీంతో ప్రేమ ఏమిటి నీ ముఖం? ప్రథమ దృష్టి ప్రేమ సౌందర్యంలో



ఘులకుండే వ్యాధి అది భ్రమ ఖల పీత నువ్వు ప్రేమించింది కృష్ణుని క ఎ వాడి సౌందర్యాన్ని ఏమీ ఎరిగనట్లు నీ మనసును పలక తుడిచి నట్లు తుడుచుకో. ఇంకాస్త వయస య్యాక, నీ మనసు ఇంకాస్త పరిణతి చెందాక మరొక మంచి ముహూ ర్తంలో మోహన్ కన్నా ఉన్నతుడు, మే నావంతుడు నీకు తటస్థపడితే, మళ్ళీ నీ హృదయం స్పందిస్తుంది. ఆ తంలో నీకు సుఖం దొరుకు తుంది. మేమంతా సంతోషిస్తాం. జరిగింది మర్చిపో. నువ్వింకా మాన సికంగా ఎంతో పెరగాలి. లే, లేచి — ప్ప కాఫీ త్రాగు" అన్నాడు. క [illegible] తెచ్చిన వసంత వాసు మాటలు వింటూ ప్రతిమలాగ నిల బడి పోయింది.

అనంత లేస్తూ "మీ మగవాళ్ళు — టువాళ్ళు. వట్టి మెటీరియలిస్టులు. మ సమస్యలు, అందులో స్త్రీల హృదయాల సమస్యలు మీ కెప్పుడు అ ంకావు" అంది. ఏమైనా అనంతకు ఎంతో ఓదార్పు లభించింది. ఆమె మ ను ఎంతో తేలికయింది. వాసు మ తం చాల క్రుంగిపోయాడు. ఆ రాత్రి అతనికి నిద్రపట్టలేదు. మామ్ న రో కార్నర్" సగం చదివి మరి చదవలేక పోయాడు. సౌందర్యా రాధన మానవుడి సహజ ప్రవృత్తు లం ఒకటి మ [illegible] కళ సృష్టికి అదే కరణం అరాధన అరాధన గానేవుంటే మనిషికి సుఖం శాంతి లభిస్తాయి అది కాస్త [illegible] తం క్షాషాలనే కాంక్ష పుడితే అది పతనానికి కారణం అవుతుంది రావణుని వినాశనానికి అదే కారణం పురుషుని సౌందర్యం స్త్రీలలో ఎటు వంటి బలహీనతలను రెచ్చగొడుతుందో మామ్ తన సహజ ధోరణిలో చెప్పుకు పోయాడు. అనంత గాద అతనికి అపరిమితమైన జాలి కలిగింది సంస్కారం మంచిది కనుక స్వార్థం జయించలేదు. అసూయ ఏది లేక ఏదైనా వాగివుంటే బ్రతుకే నవ ల పాలు చేసుకుని వుండేది. మోహ ని చావుకు నేను కారణమయ్యానా ? మార్పు తెచ్చే కాలంతో పరిగెత లేక వెనుక చూపుతో బ్రతికేవ ళ్ళ నశించిపోక తప్పదు. రాజకుమార్తె లాగ ఎండ ముఖం ఎరక్కుండా నాలుగు గోడలమధ్య చదువుక ంటా పాడుకుంటూ, ప్రపంచమంటే తెలియక, జీవితం అంటే తెలియక ఊహలోకాల్లో పెరిగే వాళ్ళు ఈ రోజుల్లో నెగ్గలేరు అను కున్నాడు. నిద్రపట్టక, ఎంతకీ పక్క మీద మసలలేక లేచి డాబా మీదకు వెళ్ళాడు. మెట్ల చివర కెక్కే సరికి పైనుంచి ఎవరో ఏడుస్తున్న చప్పుడు విని తెల్లబోయాడు. వెన్నెలలో ఒంటరిగా ఒళ్ళో ముఖం దాచుకొని ఏడ [illegible] వసంత [illegible] రం వుంటే ఆడవాళ్ళు ఏడాక ద

మారిన మనసు

మొదటి బహుమతి (రు 30) కథ

నడుస్తున్న శేఖరం బ్రేకేసినట్లాగిపోయాడు. శేఖరం కాళ్ళు చుట్టేసి పట్టుకొని ఒక పిల్లాడేడుస్తున్నాడు. పిల్లాడెవరో శేఖరానికి తెలియదు. నాలుగేళ్ళుంటాయి. గిరజాల జుట్టు, బొద్దుగా, నీటుగా వున్నాడు. శేఖరం తన కుమారుడు కుమారైతే విసిరి కొట్టేవాడు. పిల్లాడిని చూస్తుంటే కుమార్ గుర్తువచ్చి ఎత్తుకోబుద్ధి పుట్టలేదు. కాని ఆ పిల్లాడు ఏడుపు ఆపలేదు. శేఖరం ఆ పిల్లాడి నెత్తుకొని రెండు వీధులు మలుపు తిరిగాడు. అయినా ఆ పిల్లాడు ఏడుపు మానలేదు.

"ఎందుకేడుస్తున్నావు బాబూ?" అన్నాడు.

"అమ్మ కావాలి. అమ్మ" అన్నాడు చంటి పిల్లాడు.

ఎవరి పిల్లాడో తెలియదు. తప్పిపోయాడు. అనుకున్నాడు శేఖరం.

"నీ పేరేమిటి బాబూ?"

"లామకుత్త చీనువాసు" అన్నాడు చిన్నారి శ్రీను.

"మీ నాన్నగారి పేరేమిటి?" అన్నాడు శేఖర్.

"లాజేశ్వలలావ్" అన్నాడు శ్రీను.

ఇంతలో చంక దిగడం ప్రారంభించాడు బాబు. "ఏమి బాబూ దిగుతున్నావు?" అన్నాడు శేఖర్ "మా ఇల్లు, మా ఇల్లు. అమ్మని తెలుస్తాను" అంటూ ఇంట్లోకి పరుగెత్తాడు. ఆ ఇంటి ముందు పెళ్ళి పందిరుంది. ఇల్లంతా హడావిడిగా వుంది. పందిట్లో ముగ్గురు ఆడపిల్లలు ఆడుకుంటున్నారు. వాళ్ళు మూడు నాలుగేళ్ళ ప్రాయం వాళ్ళు.

"తుత్తమ జీ బువ్వాలాటాడదాము" అంటోందొకమ్మాయి.

"నేనా ఆటాడను" అంది ఇంకొమ్మాయి బుంగ మూతిపెట్టి.

పి. సూర్యప్రభ,
పి. యు. సి.
ఆర్. బి. వి. ఆర్. ఆర్. మహిళా కళాశాల
హైదరాబాద్

"నువ్వు చెప్పే తెలదా! ఏమోడు వాసు" అంది మొదటమ్మాయి.

ఇంతలో శ్రీనివాసు "అమ్మా లావే. అలుగోనే బావాయిగారు నన్ను తీసొచ్చారే" అంటూ చీర కొంగు పట్టుకొని ఒకామెను లాక్కొస్తున్నాడు. అంతవరకు పందిట్లో పిల్లల మాటలు వింటున్న శేఖర్ ఉలిక్కిపడి చూచాడు.

ఆమె చిరునవ్వుతో శేఖర్ వైపు తిరిగి "మీ దయవల్ల మా పిల్లాడు దక్కాడండి. హడావిడిలో పిల్లాడిని చూసుకోలేదు. వాడేడుస్తూ వచ్చి రాని మాటలతో చెప్పే వరకూ ఎక్కడికెళ్లాడో కూడా తెలియదు" అంది.

"మెయిన్ రోడ్డుమీదకి వచ్చేశాడండి. అటు వస్తున్న నా కాళ్ళు చుట్టేశాడు. ఎవరి పిల్లాడోనని ఎత్తుకుని వస్తుంటే ఈ ఇల్లు రాగానే గబగబా దిగిపోయాడు" అన్నాడు శేఖర్.

"మా పుణ్యం బాగుంది. కారు క్రింద పడలేదు. బ్రదికింది. కాఫీ టిఫిన్ తీసుకెళ్ళండి, తప్పులేదు" అంది.

"వద్దండి. పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోండి" అని వెనుదిరిగిన శేఖర్‌కి "శారద, నాగమణి, రుక్మిణి లోపలికి పోండి. పెద్దవాళ్ళందరూ ఏదో పనుల్లో వుంటారు. మీరు పోయి ఏ కారు క్రింద పడినా ప్రమాదం" అన్న మాటలు వినబడ్డాయి. ఆ పిల్లల పేర్లు శారద, రుక్మిణి నాగమణి అయితే వాళ్ళు" తెలదా.

పోటీదార్లకు మనవి

"జ్యోతి" చిన్నకథలపోటీకిరచనలు పంపే విద్యార్థినీ విద్యార్థులు గమనించవలసిన నిబంధనలు :-

1. కథలు "జ్యోతి"లో రెండు, మూడు పేజీలకు మించరాదు.

2. స్వకపోల కల్పితమైన స్వతంత్ర రచనలే పంపాలి.

3. తమ పూర్తి పేరు, చదువుతున్న తరగతి, కాలేజి లేక విశ్వవిద్యాలయం పేరుతో సహా తమ పూర్తి చిరునామా జతపరచాలి.

4. ప్రతినెల 1వ తేదీ వరకు అందిన రచనలను ఆ పైనెలసంచికలో పోటీనిమిత్తం పరిగణిస్తాము.

5. బహుమతిపొందిన రచనలు త్రిప్పి పంపబడవు. అందుచేత స్టాంపులు పంపించ నక్కరలేదు. రచనల విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

6. కవరుమీద, రచన మొదటి పేజీమీద "జ్యోతి చిన్న కథల పోటీకి" అని స్పష్టంగా వ్రాయాలి.

తని లెజిస్లేషన్ వేద్దను అనుకున్నాడు వాసు. అతనికేమీ తోచలేదు. అడుగుల చప్పుడుకు కూడా తలెత్తలేదు వసంతలక్ష్మి. తన లోకంలో తాను వుంది. దగ్గరగా వెళ్ళి "వసంతా, ఎందుకు" అన్నాడు వాసు. వసంత ఉలిక్కిపడి లేచింది.

కూర్చోండి, లేవకండి, ఎందుకేడుస్తున్నారు" అన్నాడు. తండ్రి గుర్తుకు వచ్చి ఏడుస్తున్నదేమో ననుకున్నాడు. మేఘాలకు మారుత స్పర్శ అగిలినట్లయింది. వసంతలక్ష్మి ఏడుస్తూ "నాకెవ్వరు లేరు. ఎవరూ లేని ఒంటరిదాన్ని నేను. భయంగా వుంది నాకు" అంది. వాసుకేమి అర్థం కాలేదు. "ఎందుకట్లా అంటారు? అమ్మా, నాన్నా ఏమైనా అన్నారా, పొరపాటున అని వుంటారు. అనంత ఏమైనా అన్నదా? దానిది చిన్న పిల్లల తంతు, మీరు పట్టించుకో కూడదు" అన్నాడు, ప్రశ్న, జవాబు తనే చెప్పుకుంటూ. వసంత కళ్ళు తుడుచుకుంటూ 'నాన్న పోయి ఆరునెల్లయింది. ఎవరూ లేని దాన్నిగా మీ ఇంటికి వచ్చాను. అందరూ నన్ను ఆదరించారు. కాని నన్ను మనస్ఫూర్తిగా ఎవరూ స్వీకరించలేదు" అన్నది.

"అంటే?" అన్నాడు వాసు అర్థంకాక. వసంత "మీకు గుర్తుందో లేదో, ఆనాడు మామయ్య వసంతను మాట్లాడతావుంటే సరే నన్నారు కాని, షేక్స్పియర్ స్పెల్లింగ తెలియని వాడికి అనంతను ఇవ్వడానికి వీల్లేదు అన్నారు కృష్ణమోహన్ విషయంలో. ఆనాడే ఈ ఇంట్లో నా స్థానం నాకు తెలిసింది. నిరాశ్రయులను ఆదరించడం మీ కందరికీ రక్తంలో వున్న గుణం. నేనంటే ఎవరికీ అభిమానం లేదు. ఎవరికి నే నేమీ కాను" అన్నది.

వాసుకు వసంత చెప్పింది నిజమే ననిపించింది. కాని అది ఏడవాల్సిన విషయంగా కాక చాల సహజమైన విషయంగా తోచింది. తన తండ్రికి అనంతమీదవున్న మమకారం తనమీదే లేదు. వసంత మీదవుండాలనుకోవడం వెఱ్ఱి కోరిక. మనిషి మనసులో ప్రేమ మబ్బుల్లాంటిది కాదు, ఎక్కడ పడితే అక్కడ కురవడానికి! వాసు పలకక పోవడం చూసి వసంత "అదంతా భరించ గలిగాను కాని అనంత, నా చెల్లెలు, రక్తం పంచుకు పుట్టిన అనంతకూ్కడా నేనేమీ కానని ఇవాళే తెలిసింది" అంది. ఏదో జరిగిందనుకున్నాడు వాసు. "సరిగ్గా చెప్పండి, నాకేం అర్థం కావడంలేదు" అన్నాడు. వసంత ఆశ్చర్యంగా "మీరు వూహించలేరా" అన్నది. "నా బుద్ధి కాస్త మందం, మీరే చెప్పండి' అన్నాడు వాసు.

[సశేషం]

తుతకుణో అని పిలుచుకుంటున్నారు. ఆ పిల్లాడి పరేశుని అంతే లాముకుత్త చీసుకొంటు అన్నాడు. పిల్లలెంత ముద్దుగా మాట్లాడుతారు. తన కొడుకుని ఎవరైనా పేరడిగితే ముద్దుగా "తుమూల్" అంటాడు. కాని తను ఒక్కసారయినా ఎత్తుకు ముద్దాడలేదు. నేను చాల తప్పుగా ప్రవర్తిస్తున్నాను — అనుకుంటూ శేఖర్ ఆలోచిస్తూ ఇంటికి నడుస్తున్నాడు.

2

శేఖరానికి భార్యపోయి రెండేళ్ళయింది. కుమార్ని ప్రసవించేటప్పుడు ప్రసవవేదన భరించలేక పోయింది. అందుకే శేఖరానికి కుమార్ తల్లిని చంపి పుట్టాడని అసహ్యము. పెద్దల బలవంతము మీద మళ్ళా పెళ్ళి చేసుకున్నాడు. ఆమె కుమారుని చాలా ప్రేమగా చూసుకుంటుంది. ఇప్పుడు కుమార్కి మూడేళ్ళు వచ్చాయి. ముద్దు ముద్దుగా మాట్లాడుతాడు. చూడటానికి బొద్దుగా దబ్బపండు ఛాయలో వుంటాడు. అయినా శేఖరం ఛీదరించుకుంటాడు. పసిపిల్లాడికేమి తెలుసు? తండ్రి దగ్గరకి కుమార్ వస్తూనే వుంటాడు. శేఖర్ కసరడంతో అదిరి ఏడుస్తూ తల్లి దగ్గర కెళ్ళిపోతాడు. సాధారణంగా పినతల్లి సుజాత కుమార్ని తండ్రి దగ్గరకి చేరనియ్యదు ఆలోచించిన కొలది తన మూర్ఖత్వానికి శేఖరానికి బాధ కలిగింది. తల్లి లేని కుమార్ని తల్లి తండ్రీలా చూసుకోవలసింది పోయి ఇన్నాళ్ళు ఎంత అసహ్యపడ్డాడు. ఒక్కనాడు కూడా మనసారా ఎత్తుకోలేదు. సుజాత మంచిది కనుక సవితి కొడుకైనా బాగా చూసింది. లేకపోతే వాడిపాటికి ఏమయ్యేవాడో. లోకంలో ఎంతమంది పిల్ల తల్లులు క్షేమంగా లేరు. శశికి ఆయుర్దాయము లేక చచ్చిపోయింది. ఎంత పిచ్చివాడిని? ఇన్నాళ్ళు పసి పిల్లాడ్ని బాధపెట్టాను. కుమార్ నిజంగా ఎంత ముద్దుగా మాట్లాడుతాడు. దేవుడెంత కరుణామయుడు నా బిడ్డకి తల్లిని మళ్ళా ప్రసాదించాడు. సుజాత దేవత నా మనస్సు మార్చేడు." అనుకుంటూ గుమ్మం ఎక్కాడు.

"నాన్న నాన్న! లల్లికెల్దాము" అంటూ కుమార్ కాళ్ళు చుట్టేశాడు శేఖర్ కొడుకుని ఎత్తుకుని ముద్దాడి "ఎవరి పెళ్ళి బాబు" అన్నాడు "లిన్ని లెల్లని అమ్మ తెప్పింది నాన్న" అన్నాడు చిన్నారి కుమార్.

"అలాగే వెళ్దాము బాబు" అని "సుజా చూడు నీకుమారుడెంత ముద్దుగా మాట్లాడుతున్నాడో" అంటూ కుమార్ని శేఖర్ కందించాడు. సుజాతకళ్ళ వెంట ఆనంద బాష్పాలు రాలాయి.

□□□

దొంగ

రెండవ బహుమతి (రు 25) కథ

ఫస్టు తారీకు. జీతం అందుకొని ఆనందంగా, బరువైన పర్సుతో బయటపడ్డాను. ఓ హైక్లాస్ హోటల్‌కి వెళ్ళి కూచొని ఈ సాయంకాలం ఎలా గడపాలో ఆలోచించసాగాను.

ఈ రోజు రవీంద్ర భారతిలో మంజరి డాన్స్ ఉంది. ఆమెని నేను ఒకసారి చాలా దగ్గర నుంచి చూశాను. చాలా నల్లగా ఉంటుంది. పైపైన ముఖానికి మెరుగులు పెట్టుకొని నృత్యం చేస్తూంటే కళ్ళు మూసుకోవాల్సిందే.

నా ఆలోచనలకు అంతరాయంగా సర్వర్ వచ్చాడు. వేడి పెసరట్టు, కాఫీకి ఆర్డరిచ్చి టేబుల్ మీది పేపరు తీశాను. మొదటి పేజీలో ఆ రోజు విడుదలయిన సినిమా ప్రకటన కనిపించింది. ఆ సినిమా నాకు చాలా ఇష్టమైన ఒక నవల ఆధారంగా తీశారు. దానికోసం ఎన్నాళ్ళనుంచో ఎదురు చూస్తున్నాను. అది ఈ రోజే రావటం నా అదృష్టమని నాలో నేను పొంగిపోయి సర్వర్ ఇచ్చిన టిఫిన్ తినటం పూర్తిచేసి స్కూటరెక్కాను.

సినిమా మొదలెట్టటానికి పావు గంట మాత్రమే వుంది. మొదటి రోజు కాబట్టి జనం చాలామంది వచ్చారు. ఎలాగో అవస్థపడి టిక్కెట్ కొని హాల్లోపలికి వెళ్ళాను. అన్ని సీట్లు నిండిపోయాయి. నా అదృష్టమో అని ద్వారం దగ్గరే ఉన్న వరుసలో రెండో సీటు ఖాళీగా ఉంది. వెళ్ళి దాన్ని ఆక్రమించి తేలిగ్గా ఊపిరి విడిచాను.

సినిమా మంచి రక్తిలో ఉంది. ప్రేక్షకు లందరూ తమ తమ ఉనికిని మర్చిపోయి తెరకేసి చూస్తున్నాడు.

హఠాత్తుగా నా ప్యాంటు జేబు మీద ఏదో పాకుతున్నట్టు అనిపించి,

సి. విశ్వనాధరావు
పి. యు. సి. న్యూసైన్సు కాలేజి
హైదరాబాదు.

ఓరకంటితో చూశాను పక్కనుంచో కూర్చున్న అతని చెయ్యి నా పాంటు జేబులోకి పోబోతోంది. జరగబోతున్నది గ్రహించాను. నేను తల తిప్పకుండానే నా జేబులోకి వెళ్ళి పర్సుని పట్టుకొన్న చేతిని గబుక్కున పట్టుకొన్నాను. కారణం గట్టిగా అరచి హాల్లో రభస చేయటం నా కిష్టం లేకపోయింది. అతన్ని బయటికి తీసికెళ్ళి బుద్ధి చెప్పాలనుకొన్నాను. వాడు నా పర్సు వదిలేశాడు. కానీ నేను వాడి చెయ్యి వదలలేదు. అతడు తన చేతిని వదిలించుకోవాలని బ్రహ్మ ప్రయత్నం చేశాడు. క్రమంగా వాడి వేలొకటి మాత్రమే నా చేతిలో ఉంది. ఆ వేలు పట్టుకొనే అతన్ని కుర్చీ వరుసల్లోంచి ఇవతలికి తీసుకు వచ్చాను. కానీ వాడు ఆ వేలిని కూడా విదిలించుకొని "దొంగ! దొంగ!" అని అరవసాగాడు.

నేను ఆశ్చర్యంతో నోటమాట రాక నిల్చుండి పోయాను. నలుగురయిదుగురు నా చుట్టూ మూగారు.

"ఏం చేశాడయ్యా?" ఓ వ్యక్తి ప్రశ్నించాడు.

"ఇతను నా జేబులో పర్సు కొట్టేద్దామని నా జేబులో చెయ్యి పెట్టాడండి. నేను గ్రహించి వాడి చెయ్యి ప[illegible]సరికి వేలి ఉ[illegible]ం కొట్టేశాడండి. చెయ్యి గిడించుకొంటూ అన్నాడు.

నేను ఆశ్చర్యంగా గుప్పిట తెరచాను. నిజంగా నా చేతిలో ఉంగరముంది. ఇందాక జరిగిన పెనుగులాటలో ఈ ఉంగరం వాడి వేలినుండి జారి నా గుప్పిట్లోకి వచ్చివుంటుంది. అప్పటి నుంచి నా గుప్పిట అలాగే ఉంది. మరి ఈ సత్యాన్ని జనం నమ్ముతారా? చచ్చినా నమ్మరు. ఇంక అక్కడ ఒక్క నిమిషముంటేనా పరువుదక్కదు. పారిపోతే ఇంకా రభస అవుతుంది. ఇంతలో ఓ పెద్దమనిషి నా చేతిలోని ఉంగరాన్ని తీసుకొని దొరగా మారిన దొంగ కిచ్చేసి నా వైపు తిరిగి "దొంగతనం చెయ్యాలని చూశావు ఫలించలేదు. నిన్ను చితకతన్నే వాళ్ళమే. సినిమాహాలు కాబట్టి వదిలేస్తున్నాము. ఛో!" అంటూ నన్ను బయటికి తోశాడు. నయం చితకతన్ని పోలీసుల కప్పజెప్పలేదనుకున్నాను.

ఉసూరుమని ఇవతలకి వచ్చి స్కూటరెక్కాను. నాకు జరిగిన అవమానం మరీ తీవ్రం కాకుండా నా పరువూ, నా పర్సు నాకు దక్కాయి. కాళ్ళలో వణుకు గుండె దడ తగ్గేదాక ఓ హోటల్లో కూలబడి వేడివేడి కాఫీ తాగి ఇంటి ముఖం పట్టాను.

□□□

చెల్లని మంచితనం

రెండవ బహుమతి (రు. 25) కథ

చేసుకోవలసిన లెక్కలు, వ్రాసుకోవలసిన నోట్సు చాలా వుండడంతో గది వదలి ఎక్కడికీ పోలేదు. పోనీ – అలా తిరిగి వద్దామన్నా, హోరుమన వర్షం కురుస్తూంది. ఆరు గంటలకే బాగా చీకటి పడింది!

ఇంతలో, రామం పరిగెత్తుకుంటూ ఎక్కడినించో వచ్చాడు! బట్టలు తడిసి ముద్దయ్యాయి. చేతుల్లో ఓ కొబ్బరికాయ, రొట్టె తినో చిల్లర సామాన్లూ ఉన్నాయి. చలికి గజ గజ లాడుతున్నాడు!

అతడి పొదుపరితనం మీద ఈసారి చాలా చిరాకేసింది –

"అంతలా తడిసి రాకపోతే, రిక్షా కట్టించుకుని రాకూడదూ? మరీ, అంత పిసినిగొట్టువైతే ఎలా?" అన్నాను రామాన్నుద్దేశించి –

జవాబివ్వకుండా — పెన్ను, కాగితం తీసుకుని ఏవో లెక్కలు వేసుకోవడం మొదలుపెట్టాడు - తడి బట్టలతోనే –

తిరిగి, ఏం మాట్లాడకుండా నేను నా పన్లో నిమగ్నుడినయ్యాను.

● ● ●

హాస్టల్లో రూమ్ దొరకక పోవడం వల్ల రామం, నేనూ కాలేజికి దగ్గరగా ఒక గది లేక 'గా డో' అద్దెకి తీసుకుని వుంటున్నాం!

రామం విచిత్ర వ్యక్తి! ఒకొకరికి పైసా ఇవ్వడు, మరొకడి దగ్గర అర పైసా పుచ్చుకోడు! పైసా, పైసాకి పద్దు వ్రాయాల్సిందే!

టిఫిన్ కింత, ముష్టివాళ్ళ కింత

మంచి రాజు
రాజ యోగానంద మూర్తి
బి. కాం; సైనలియర్
సర్ సి. ఆర్. రెడ్డి కాలేజి
ఏలూరు.

ఎప్పుడేనా మిత్రులతో హోటల్‌కి వెళ్తే ఇంత, సినిమాలకింత - ఇలా అన్నిటికీ విడివిడిగా కొంత డబ్బు కేటాయిస్తాడు. ఆ పైన ఒక పైస కూడా ఖర్చు చేయడు!

ఉన్నప్పుడు సుష్టుగా డబ్బుఖర్చు చేసేసి, నెలాఖర్లో మనియార్డరుకోసం ఎదురుచూస్తూ - అప్పులిచ్చే వాళ్ళ కోసం అటూ ఇటూ తిరిగి, నేనవస్థ పడుతుంటే - డబ్బు గురించిన ఏ బాదరబందీ లేకుండా నిశ్చింతగా ఉండే రామాన్ని చూసి, అప్పుడప్పుడు వళ్ళు మండినా, తూఫాన్‌లో కూడా నిశ్చలంగా [illegible] అతని ఆత్మస్థైర్యం మాత్రం నాకు గౌరవం!

మనసులో అనుకున్నది అక్షరాలా ఆచరించగల వాడికి-నిమిషానికి ఒక విధంగా మారే వాళ్ళకి, పడకపోవడంలో ఆశ్చర్యంలేదు! అందుకు కారణం ఒక రకమైన ఈర్ష్య అని నా అభిప్రాయం-

"ఇది" అని అనుకున్నాడంటే, ఆ "ఇది" తప్ప మరోటి చేయడు. అందువల్ల, కాలేజీలో రామంఅంటే చాలా మందికి సరిపడదు.

● ● ●

"తడిబట్టలు మార్చుకుని ఆ పద్దేదో వేసుకోరాదూ? ఐనా - తెచ్చిన నాలుగు వస్తువులకి అంతా నిష్ఠ లెక్కలు వేస్తున్నావెందుకూ!" అన్నాను ఇంకా పద్దు వేయడంలో మునిగితేలుతున్న రామంతో.

"డబ్బు తోడా వచ్చింది. ఖర్చుకి సరిపడటంలేదు" అని "ఇప్పుడే వస్తా" అంటూ గబగబా రోడ్డు మీద వెళ్ళిపోయాడు.

పావుగంట తర్వాత తిరిగి వచ్చాడు. అప్పటికి వాన తగ్గింది.

"కనపడతాడనుకున్నా-కాని కనపళ్ళేదు" అన్నాడు తడిబట్టలు మార్చుకుంటూ-

"ఏమిటి సంగతసలు?" అన్నాను నేను [illegible]

పౌడి...బ్బలు వేసుకుని నా కుర్చీ ముందరకి ఒక స్టూలు లాక్కుని కూర్చుని చెప్పడం మొదలు పెట్టాడు.

"ఈ రోజొక వింత జరిగింది! చేతిలో సామాను చాలా వుండటంతో రిక్షాలో రాక తప్పలేదు. పైగా, హోరున వర్షం! రిక్షా పావలాకి బేరమాడాను. వాడు రంగయ్య కిళ్ళీ కొట్టుదాకా తీసుకు వచ్చి – మన వీధిలోకి రానన్నాడు! నేను 'దగ్గరే' అని చెప్పి చాలా దూరం తీసుకు వచ్చానట! రూమ్ దాకా వచ్చేందుకు ముప్పయి ఐదు పైసలవుతుందన్నాడు. చిన్న ఘర్షణ పడ్డాం!

చివరకి, నాకు చిరాకేసి – ఇరవై ఐదు పైసలూ ఇచ్చేసి అక్కణ్ణించి నడచి వచ్చాను. వచ్చేముందు వాడితో 'ఇలా చేసినందువల్ల నువ్వు బాగుపడవ్' అన్నాను. వాడు నా మాటలకి నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు!...' ఆగాడు రామం.

"డబాయించి మన రూమ్‌దాకా తీసుకు రావాల్సింది! చెబుతా వాడి పని" అన్నా, గళ్ళపంచె, నెక్ బనీనూ తొడుక్కున్న నేను ధైర్యంగా!

'[illegible] చెప్పేది పూర్తిగా విను! [illegible]డు పది [illegible]ల బిళ్ళలా ఒక ఐదు పైసలు ఇచ్చేసాను అందులో — చీకట్లో పొరబాటుగా పదిపైసల బిళ్ళనుకుని అర్థరూపాయి ఇచ్చేశాను!"

రామం డబ్బు దగ్గర పొరబాటు పడ్డాడంటే నేను నమ్మలేక పోయాను!

'నే నొకడినీ ఆశించను. అందువల్ల, నాది చిల్లు గవ్వ కూడా పోదు' అని నా దగ్గర డబ్బు వాయించే వాడివి – చూశావా! – ఎలా టోకరా తిన్నావో" అన్నాను ఎప్పుడో అతడన్న మాటలకి ఇప్పుడు జవాబుగా, ఉడికించాలనే దృష్టితో

"లేదు! – పాపం ఆ రిక్షావాడే పది పైసలు నష్టపోయాడు! ఇక్కడే వుంటే ఇచ్చేసి వద్దామని చూశాను కాని, కనపళ్ళేదు. ఇందాకా వెళ్ళిన దందుకే!"

"వాడెలా నష్టపోతాడు? నా దగ్గర కొస్తావెందుకు టోకరా తిన్నది చాలక?" అన్నాను కొంచెం అయోమయంగా.

'నిజంగానే!... ...నేను చూసుకోకుండా వాడికి ఇచ్చింది నిన్న నువ్విచ్చిన మారని అర్ధరూపాయి' అన్నాడు బాధగా రామం.

'పాపం! రిక్షావాడు!" అనుకున్నాను.

□□□

సినిమా

రంగుల రహస్యం
హంగులూ, రంగాలూ

తెలుగు సినిమా రంగంలో కొన్ని అపూర్వ కార్యాలు సాధించిన హైదరాబాద్ రంగుల రహస్యంతో మరొక మైలురాయి చేరబోతున్నది.

తెలుగు సాంఘికాలలో మొట్టమొదటి వర్ణచిత్రం అదుర్తి – సుందరలాల "తేనె మనసులు" హైదరాబాద్ సమర్పించిందే.

హైదరాబాద్‌లో రెండవ స్టుడియో వెలసి లలిత శివజ్యోతి ఆధ్వర్యానికివచ్చి వారి ఫిలిమ్స్ ఆధ్వర్యాన తయారైన "రహస్యం" ఖారీతనంలో ఒక పతాకం ఎత్తబోతున్నది. దాదాపు 30 లక్షల రూపాయలు వ్యయమై 20 వేల అడుగుల పొడవు నిడివితో తీసిన ఈచిత్రం మన తెలుగు కూచిపూడి నాట్యానికి ఒక డాక్యుమెంటరీ విలువ ఇచ్చింది కూడా. కీ॥ శే॥ మల్లాది రామకృష్ణ శాస్త్రి విరచిత "గిరిజా కళ్యాణం" కూచిపూడి సంగీత నృత్య నాటికతో ఈనాడు ఆ నృత్యకళలో ప్రసిద్ధులైన అందరి రీతులను ప్రదర్శించబోతున్నది.

అది అలా వుండగా శ్రీ ఎ. శంకర రెడ్డి నిర్మిత చిత్రం "రహస్యం తీ వొక్క 'రంగానికి' పరిమితమై వుండదు. జానపదరంగం రంగు ప్రధానంగా కన్పించినా పౌరాణిక రంగానికి తీసుకొని వెళ్ళి చారిత్రక ఆధారాలు కూడా చూపతోంది



శ్రీదేవి కంబైన్స్ వారి "పెద్దక్కయ్య" లో వాణిశ్రీ, కృష్ణకుమారి

సాంఘిక, చారిత్రక, జానపద, పౌరాణిక రంగాలు కలిసి పోయిన ఈ చిత్రం ఈస్టమన్ కలర్‌లో, హైదరాబాద్‌లో తయారైన మొట్టమొదటి భక్తి సాంఘికేతర కథ చిత్రం. వేదాంతం రాఘవయ్య దర్శకుడు.

బహుశా "రహస్యం"లో అంతటి భారీ సెట్లు మరే తెలుగు చిత్రం లోను వచ్చి వుండవు. పి. ఎల్. రాయ్ ఛాయాగ్రహణ దర్శకత్వంలో టి. వి. ఎస్. శర్మ కళా దర్శకత్వం నూతన కళలను సంతరించుకొన్నది.

ఇంద్రమండపం నుంచి సామాన్య గ్రామీణుని వరకు తొమ్మిది వివిధ రకాల భూమికలు ధరించిన నాగేశ్వరరావు భూమిక మరింత రహస్యాలు అతిరహస్యం.

"రహస్యం"లో భారీ ఎత్తున పాతాళ మందిరం సెట్టును హైదరాబాద్‌లో వేశారు. తరువాయికి మద్రాసు భరణికి తరలవలసి వచ్చింది. తరలారు. అనేక వేల రూపాయల వ్యయమయిన ఆ సెట్టును మళ్ళీ వేశారు.

పాతాళమందిరంలోనే నవశక్తి దేవాలయం వుంది. లలితా దేవి ఆలయం. మీనాక్షి, అంబ, కాంభోజి, చంద్రమౌళి, ఉమ, పార్వతి, విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్యేశ్వరుడు, అర్ధనారీ మొదలైన 12-14 అడుగుల ఎత్తు విగ్ర

శిల్పాలెన్నో అందులో వున్నాయి. ప్రధాన దేవత లలితాదేవి. అంతటి బ్రహ్మాండమైన సెట్టులో ట్రిక్ షాట్స్ అనేకం తీశారు. ఆ వొక్క సెట్ ఆంధ్రకళా చాతురికి గీటు రాయిగా పేర్కొనవచ్చు.

పోతే హైదరాబాద్ లోని కిబ్యాయ్ గార్డెన్స్‌ను మొత్తంగా కీ మోడల్ చేసి షూట్ చేశారు.

సెప్టెంబర్‌లో మద్రాసు భరణీలో తీసిన "గిరిజా కళ్యాణం" యక్షగానంలో "పద్మశ్రీ" వేదాంతం సత్యనారాయణ మన్మథుడుగా, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన కోరాడ నరసింహారావు శివుడుగా నృత్య పాత్రధారణ చేశారు.

కూచిపూడి మూల స్తంభాలలో కొందరైన వేదాంతం రాఘవయ్య (సూత్రధారుడు), వెంపటి పెద సత్యం, చిన సత్యం, వేదాంతం లక్ష్మయ్యశర్మ, భాగవతుల యజ్ఞ నారాయణ శర్మ (వంత పాటకులు) సముచిత పాత్రధారణ చేశారు. నృత్య దర్శకుడు వెంపటి పెద సత్యం.

దాదాపు ఒక రీలు వచ్చే ఈ యక్షగాన ప్రదర్శనంలో గీతాంజలి (రతీదేవి), సరోజ (పార్వతి), స్వరూపరాణి మొదలైనవారు కూడా పాల్గొన్నారు.

నిన్నటి హీరోలు 'పద్మశ్రీ' నాగయ్య, సి హెచ్ నారాయణరావు వంటి వారలు తారాగణంలో వుండడం మరొక గమనార్హమైన విషయం.

మాంత్రికునిగా నాగేశ్వరరావు, రక్తభీషణుడుగా రంగారావు, శ్రీకంఠునిగా గుమ్మడి, పథక నిర్దేశకునిగా ముదిగొండ లింగమూర్తి, నారదునిగా హరనాథ్ నటించిన ఈ చిత్రంలో సరోజాదేవి, కృష్ణకుమారి ఆకర్షకమైన, కరుణాత్మకమైన భూమికలు ధరించారు. తారాగణంలో ఇంకా కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, లంక సత్యం, జి. వరలక్ష్మి, అంజలీదేవి, జయంతి, సూర్యకాంతం, గిరిజ వున్నారు.

సాంకేతిక ప్రవీణ వర్గంలో పైన పేర్కొన్నవారు కాక సదాశివ బ్రహ్మం, సముద్రాల, డాక్టర్ సి. నారాయణ రెడ్డి, ఆరుద్ర (పాటలు), హీరాలాల్ (నృత్యం), శ్యామసుందర్ (స్టంట్స్), వేణు (ఎడిటర్), నాగరాజారావు (స్టిల్స్) వున్నారు. బొంబాయిలోని ఫిలిం సెంటర్‌లో ప్రాసెసింగ్ జరిగింది. విడుదల వాహినీ.

● ● ●

వి. సాంబశివరావు దర్శకత్వంలో జ్యోతి ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న "ముగ్గురు మరాఠీలు" జయరామ్ అనే కొత్త హాస్యనటుని పరిచయం చేస్తున్నది

రెండు రాజధానులలో 'రంగడు'

అన్నపూర్ణా వారి 'పూలరంగడు' చిత్రం ఒక మొదటి రెండు వారాలలో రెండు రాజధాని నగరాలలో ఎంత పెద్దిన వసూళ్ళను ఎదురు నిలచాడు. వాటిలో ఒకటి హైదరాబాద్. రెండవది చెన్నపట్టణం. మొదటిది ద్విభాషా రాష్ట్ర రాజధానం. రెండవది పూర్వ రాష్ట్ర రాజధానం.

మొదటి వారం సెకండ్ షోకి హైదరాబాద్ శాంతి థియేటర్ దాటి వాళ్ళ క్రింద (మినర్వా థియేటర్ కింద) కూడా పూలరంగడు ధర్మరాజు పటిమాన్ని చెందించాడు.

పైన చెప్పినట్టు ...ను తీరంలో తీసివేసిన ప్రేక్షకులను లోకి ఆకర్షించిన 'రెండు రంగ' ...

సత్య, కల్పనల క్రొత్త కథ

సత్యమూ, కల్పన చక్కగా మేళవించబడిన కథను ఎస్. వి. ఆర్ ... వీరిద్దరితో పాటు ... గ్లామర్ నటీ మణులతో ప్రారంభించబడింది.

విజయనిర్మల, జయలలిత, ..., నాగభూషణం, రామకృష్ణ, ... రాజు, అల్లు రామలింగయ్య; ఎస్. వి. రామారావు (దర్శకత్వం), ఎస్. మల్లికార్జునరావు (దర్శకుడు), ముక్కామల ... వెంకటరమణ (సంభాషణలు).



లలిత శివజ్యోతి వారి 'రహస్యం'లో
నాగేశ్వరరావు, కాంతారావు

జి. వరలక్ష్మి ఆశయ చిత్రం మూగజీవులు

జి. వరలక్ష్మి ఆల్ రౌండర్ కాబోతున్నారు. తాను పూర్తి చేస్తున్న "మూగజీవులు" గురించి ప్రస్తావిస్తూ, మామూలు పంథా చిత్రాలు కాక ఒక ఐడియలిస్టిక్ (ఆశయ పూరిత) చిత్రం తీయాలని ఎన్నాళ్ళగానో కలలు కంటున్నానని, ఇన్నాళ్ళకది సఫలమైందని అన్నారు.

కథ, మాటలు, దర్శకత్వం, నిర్మాణ బాధ్యతలు వహించడమే కాక ప్రధాన స్త్రీ పాత్ర కూడా ధరించిన మహిళగా జి. వరలక్ష్మి ఆంధ్ర సినీ చరిత్రలో పేరు సంపాదించనున్నారు.

ప్రమాదవశాత్తూ వాక్కు కోల్పోయి, బధిర సంస్థలో ఒక ఉపాధ్యాయురాలి (వరలక్ష్మి) మాతృ వాత్సల్యంతో పెరిగి, దైవికంగా వాగ్ధాటి సంపాదించి అభ్యుదయ కవిగా కీర్తనార్జించడం చంద్రశేఖరా ఫిలిమ్స్ వారి 'మూగజీవులు' ఇతివృత్త విశేషం. కథానాయిక ప్రసన్నలక్ష్మి.

"అగ్గిదొర" కొత్త దర్శకుడు శ్రీనివాస్

ఈ నెలలో "దర్శక దొరల" శ్రేణిలో చేరబోతున్నారు అగ్గిదొర బి. వి. శ్రీనివాస్.

బహుభాషా జ్ఞానం కలిగిన ఈ 22 సంవత్సరాల యువకుడు "అగ్గిపిడుగు" నుంచి నిన్నటి "ఇద్దరు మొనగాళ్ళు" వరకు నేటి "చిక్కడు-



దొరకడు" వరకు తండ్రి శ్రీ బి. విఠలాచార్య వద్ద అసోసియేట్ డైరెక్టరుగాను, నిర్మాణ వ్యవహారసారథిగాను వుండి చిత్ర నిర్మాణ శాఖలన్నింటిలోను అనుభవం గడించారు.

కాంతారావు, భారతి కొత్త కాంబినేషన్ ఇచ్చే ఈ చిత్రానికి ప్రధాన నిర్వాహకులు బి. విఠలాచార్య. రచన: జి. కృష్ణమూర్తి. సంగీతం విజయకృష్ణమూర్తి.

[illegible]

[illegible]

చలన చిత్ర వార్తలు

రామారావుకు నాగేశ్వరరావు ట్రోఫీ

మద్రాసు ఫిలింఫాన్స్ అసోసియేషన్ వారు సెప్టెంబర్ 10వ తేదీన మ్యూజిక్ అకాడమీలో 1966 ఉత్తమ చిత్ర, నట, సాంకేతిక ప్రముఖులకు బహుమతులు అందజేశారు. ఉత్తమ దర్శకునికి ఏ. నాగేశ్వరరావు ఒక రోలింగ్ ట్రోఫీని ఏర్పాటు చేసి వున్నారు. ఆ ట్రోఫీ 'శ్రీకృష్ణ పాండవీయం' దర్శకుడు ఎన్. టి. రామారావు గెలుచుకున్నారు. ఉత్తమ నటన బహుమతి (ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ రోలింగ్ ట్రోఫీ) 'నవరాత్రి' నాగేశ్వరరావు స్వీకరించారు. ఉత్తమ చిత్రంగా ఎన్నికైన అన్నపూర్ణ పిక్చర్స్ 'ఆత్మగౌరవం' (నిర్మాత డి. మధుసూదనరావు) కథకు (కె. నారాయణరావు, వై. సులోచనారాణి), సహాయనటి నటనకు (సూర్యకాంతం) కూడా బహుమతులు పొందింది. ఉత్తమనటి జమున (శ్రీకృష్ణ తులాభారం). ఉత్తమ హాస్యనటుడు పద్మనాభం (లేత మనసులు). ఉత్తమ బాలనటి పద్మిని (లేత మనసులు.) రామారావు బదులు ఆయన కుమారుడు హరికృష్ణ నాగేశ్వరరావు రోలింగ్ ట్రోఫీని స్వీకరించాడు.



'ఆడపడుచు'లో ఎన్. టి. రామారావు, చంద్రకళ

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ బహుమతులు కూడా 'శ్రీకృష్ణ పాండవీయం' దర్శకుడు ఎన్. టి. రామారావుకు, 'నవరాత్రి' నటుడు అక్కినేని నాగేశ్వరరావుకు లభించాయి.

10వ తేది ఉత్సవంలో నాగేశ్వర

కాపుమాటాడుతూ కారలమవుతున్నాయే కాక. అనేక శాఖలవారి ప్రజ్ఞాపటిమను అనుగుణించడం హర్షదాయకమన్నారు.

శ్రీ. సుశీల రాజరాజేశ్వరీదేవిపై పాడుతున్నారు: తెలుగు, తమిళ రంగాల మేటి గాయనిగా ఆమెకు రెండు అవార్డులు లభించాయి.

"గొప్పవారి గోత్రాలు" లో మూడు ఘట్టాలు

రవి ప్రొడక్షన్స్‌వారి "గొప్పవారి గోత్రాలు"లో నాయకుడు, నాయిక ప్రబోధంతో నేత్రాలు తెరచేఘట్టం, శోభనపురాత్రి నాయకుడు అరెస్టు చెయ్యబడడం, భాగ్యహాంలో ఒక సన్నివేశం చిత్రీకరించారు. అంతా కొత్త నటీనటులేవున్న ఈ చిత్రంలో నాయకుడు శేషగిరిరావు, నాయిక రాధ. దర్శకుడు ఏ. ఎల్. అప్పారావు. పర్యవేక్షణ చాణక్య. నిర్మాత; ఎమ్. రంగారావు.

అన్నదమ్ముల జానపదం

పి. ఎస్. ఆర్ పిక్చర్స్ వారి జానపదం "రణభేరి" అన్నదమ్ముల కథ. బాల్యంలో పోట్లాటకైనా ఒప్పుకోని అన్నదమ్ములు పెద్ద అయ్యాక కత్తులు దూసుకుంటారు. కారణం? తల్లి క్షోభిస్తుంది. కాని ఏమైనా చెయ్యగలదా? తొమ్మకంటి సుబ్బారావు వ్రాసిన ఈ సెంటిమెంటల్ జానపద కథలో అన్నదమ్ములు కాంతారావు, రామకృష్ణ. సెప్టెంబర్ షూటింగ్ షెడ్యూలుతో ఆరు రీళ్ళు తయారౌతుంది. స్క్రిప్టు: టి. పి. మహారథి. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: గిడుతూరి సూర్యం. నిర్మాత పింజల సుబ్బారావు.

ఎన్. టి. రామారావు, చంద్రకళలపై పాట

సుభాషిణీ ఆర్టు పిక్చర్స్‌వారి "ఆడపడుచు"లో సెప్టెంబరులో రెండు పాటలపై చిత్రీకరణ పూర్తి అయింది. ఎన్. టి. రామారావు, చంద్రకళ అన్నాచెల్లెళ్ళుగా నటిస్తున్న ఈ చిత్రంలో పికెటింగ్ నేపథ్యంలో ఒక పాట వస్తుంది. "ఇదేనా?" అంటూ ప్రశ్నలతో శ్రీశ్రీ పరవళ్ళు త్రొక్కించేపాటకు టి. చలపతిరావు స్వరకల్పన చేశారు. నాట్యకత్తెగా ఇదివరకే పేరొందిన చంద్రకళ ఇందులో అంధురాలిగా నటిస్తున్నారు. మద్రాసు ఎస్. ఐ. ఇ. టి. కాలేజిలో ఒకచెంప చదువుకొంటూ, కూచిపూడి మొదలైన నృత్యరీతులలో వేరొకచెంప ప్రావీణ్యం సంపాదించుకుంటూ తెలుగు, కన్నడ, హిందీ చిత్రాలలో కూడా ఈమె నటిస్తున్నారు.

"ఎందుకని?" (రచన: దాశరథి) అనే రెండవపాటు సుశీల, జయదేవ్‌లు



లలిత శివజ్యోతివారి "రహస్యం" చిత్రంలో బి. సరోజాదేవి

పాటగా వాణిశ్రీ, శోభన్‌బాబులపై చిత్రీకరించారు.

ప్రసాద్ స్టుడియోస్‌లో జరిగిన ముఖ్యమైన సెట్ షూటింగ్‌లో దాదాపు తారాగణమంతా పాల్గొన్నది. అంకురార్పైన చిన్న చెల్లెలు కథ వెండితెరకెక్కించడంలో ప్రధాన పాత్ర వహించిన ఇతర కళా వర్గ వివరమిది.

ఎల్. వి. ప్రసాద్ (స్క్రీన్ ప్లే), కె. ప్రత్యగాత్మ (సంభాషణలు), కె. హేమాంబరధరరావు (దర్శకుడు), ఎ. పూర్ణచంద్రరావు (నిర్మాణ సారథి), బి. ఎన్. కృష్ణ (కళ), ఎమ్. జి. సింగ్, చంద్రశేఖర్ (కెమెరా), జి. గోపాలరావు (ఎడిటింగ్), పద్మనాభం, గీతాంజలి, హరినాథ్, రాధాకుమారి, నాగభూషణం, చదలవాడ, కృష్ణకుమారి (గెస్టు).

సర్పకన్యల సంభ్రమాశ్చర్యాలు

సెప్టెంబర్ మొదటి వారంలో లక్ష్మీ ప్రసాద్ ప్రొడక్షన్స్‌వారి "నాగ సుందరి కథ"లో శివగిరి సర్పకన్యల రహస్య వృత్తాంతం మనోజ్ఞంగా చిత్రీకరించారు.

కవి పింగళి నాగేంద్రరావు కథను బట్టి యువరాజుకు (కాంతారావు) సర్పదోషం వుంది. అయినా తలిదండ్రుల, [illegible] [illegible] (చంద్రమోహన్) సాహసయాత్రకు బయలుదేరుతాడు.

కొన్ని చిత్ర విచిత్ర అనుభూతుల పిమ్మట శివగిరి చేరారు. శివగిరి ప్రదక్షిణ చేస్తూ వుండగా రెండు నాగు పాములను చూశారు.

సంగీత శృంగార కళా ప్రియుడైన యువరాజు పెద్దనాగుపామును కవ్వించాడు. నాగస్వరం ఊదాడు పాడాడు. (పాడినది, సంగీత దర్శకత్వం వహించినది ఘంటసాల). తన్మయత పొందిన నాగులు నాగకన్యలయ్యాయి (కాంచన, గీతాంజలి).

ఇద్దరు యువకుల ముందు యువ్వనం బుసకొట్టే సర్పకన్యలిద్దరు. కాటువేస్తాయా? కాటు ప్రేమ చూపిస్తాయా? యువరాజు సర్పగండం మాటేమిటి? ఈ విషయాలను చిత్ర దర్శకుడు కె. కామేశ్వరరావు అంచెలంచెలుగా ఉత్సాహజనకంగా తెలుపుతారు. కళా దర్శకుడు తోట వెంకటేశ్వరరావు. కెమెరా: అన్నయ్య. కూర్పు: జంబులింగం. అసోసియేట్ డైరెక్టర్: కృష్ణమూర్తి. చిత్రసంస్థ సారథులు: సుందరరాజ్, నాగరాజ్, నిర్మాత ఎమ్. వి. సత్యం.

[illegible] ప్రారంభోత్సవం జరిపిన ఈ నాగసుందరి [illegible]



శ్రీ విఠల్ కంబైన్స్ "అగ్గి వీరా"లో
కాంతారావు, భారతి

జానకమ్మ, సుదర్శనరావు కూడా నటిస్తున్నారు.

"వీరాంజనేయ"లో వాయు స్తంభన సన్నివేశం

శ్రీ శోభనాద్రి రామకృష్ణ శాస్త్రి యశస్విని ద్వారా నిర్మిస్తున్న "వీరాంజనేయ"లో భారీగా నటిస్తూ, కాల్పనిక శక్తులు కొన్ని ప్రత్యేకంగా చిత్రీకరించారు.

వాహిని స్టూడియోలో కాళీ గుడి సెట్‌లో చిత్రీకరణ జరిగింది. అహి మహి రావణులు (ముక్కామల, రాజా) ఆంజనేయుని ("భారత్ శ్రీ" అర్జా జనార్దనరావు) వంచించి రామ లక్ష్మణులను (కాంతారావు, [illegible]) తెచ్చారు. ఇద్దరూ కూడా రులు మైకంలో ఉన్నారు. కాళీ గుడిలో బలి ఇచ్చేందుకు రాక్షస సమూహం సన్నాహాలు జరి గాయి. సన్నాహాలు తప్పక జరి గాయి. [illegible] అయి [illegible] అయిపోయింది. [illegible] హారతులు, ఇతరులు అలా స్తంభించి పోవడానికి కారణం వాయు శక్తి [illegible] స్తంభించి పోయారు. [illegible] ఆగిపోయారు. వాయువు [illegible] స్తంభింపబడుతుంది. ఎందుకని?

కొద్ది రోజులలో మళ్ళీ వాయుప్రసారం జరిగింది. [illegible] సన్నాహాలు సాగాయి.

రామ లక్ష్మణుల శిరస్సులు ఛేదించేందుకు బలిఖడ్గాలు ఎత్తారు. ఎత్తినవారు ఆగిపోయారు. అహి మహి రావణులు గిలగిల తన్నుకొంటున్నారు. ఎందుచేత?

వాయుస్తంభన సన్నివేశాన్ని, ఆ తర్వాత ఘట్టాలను దర్శకుడు కె. కామేశ్వరరావు, ఛాయాగ్రహణ దర్శకుడు వెంకటరత్నం, నిర్మాత సి. హెచ్. ప్రకాశరావు అధ్వర్యాన ఉత్సాహభరితంగా చిత్రీకరించారు.

సెప్టెంబరులో మద్రాసు అడయారు [illegible] వద్ద జరిగిన చిత్రీకరణలో యయాతి రక్షణ సమస్యపై అంజనేయుడు రాములవారితోనే "యుద్ధానికి" తలపడ్డాడు. విశ్వామిత్రుడు (ధూళిపాళ), వశిష్ఠుడు (మానేపల్లి) వచ్చి వారించారు.

అంజనేయుని ఉద్దేశించి విల్లు గురిపెట్టిన రాముడు మల్లాదివారి మాటల్లో "సీతలకాచుకో" అన్నాడు. రామనామం చెయ్యదలచిన హనుమంతుడు "కానివాడవు నీవే" అన్నాడు.

సీతగా అంజలి, రావణాసురుడుగా ఎస్. వి. రంగారావు, ఇంద్రజిత్తుగా జగయ్య నటిస్తున్న "సీరాంజనేయ" 11 రీళ్ళు తయారైంది. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు.

గమ్మున వుండే గుమ్మడిపై కెమెరా గమ్మత్తులు

గుమ్మడి వెంకటేశ్వరరావు బి. ఆర్. ఫిలిమ్సువారి మ్యూజికల్ మిస్టరీలో తొలిసారి ద్విపాత్రాభినయం చేస్తున్నారు.

సెప్టెంబర్‌లో భరణీలో భూస్వామి సెట్టులో జరిగిన షూటింగ్‌లో భూస్వామి పరమేశంగా, పరమేశం నమ్మినబంటు మూగవాడిగా గుమ్మడి ద్విపాత్రాభినయం చిత్రీకరించారు. గమ్మున వుండే గుమ్మడి యజమాని కాళ్ళు పిసకడం, యజమానిముందు నుంచి, వెనకనుంచి సాక్షాత్తూ ప్రత్యక్షంగా వెళ్ళడం, యజమాని చుట్టను స్వయంగా వెలిగించడం వంటి ట్రిక్ షాట్‌లను చిత్రీకరించారు.

వీటిలో విశేషమేమంటే "డూప్" (మారుమనిషి) వుంటేనే తప్ప తీయ వీలుకాదనే ఘట్టాలు కూడా, డూప్ లేకుండా, "ఇద్దరు గుమ్మడు"లతో తీయడం.

ఈ అద్భుత రస ప్రధాన ఘట్టాలను, కథను, సంభాషణలను సమకూర్చింది చారిత్రక నవలా రచయిత పాలపర్తి రామప్రసాద్. కెమెరా ట్రిక్కులలో కొత్త పుంత త్రొక్కింది ఎస్. ఎస్. లాల్. ఎడిటింగ్, దర్శకత్వ బాధ్యతలు రెండిం

టిని వహిస్తున్నారు కె. శ్రీనివాస రావు.

సంస్కృత బ్రహ్మాండం రామారావు, ప్రధాన నిర్వాహకుడు 'చిత్ర' నరసింహారావు ఎస్. రాజేశ్వరరావు కుమారుడు రామలింగేశ్వరరావును సహ సంగీత దర్శకునిగా పరిచయం చేస్తున్నారు. తండ్రీ కొడుకులు చిత్ర సంగీత దర్శకులు.

మైసూటుం ఫరజీలో చిత్రీకరించారు. అదే సెట్ లో ఇంకా రాజశ్రీ, విజయనిర్మల, ప్రభాకర రెడ్డి లపై కూడా చిత్రీకరణ జరిగింది.

రాంమోహన్, రాజశ్రీ ఒక జంట. కృష్ణ, విజయనిర్మల మరొక జంట. ఇద్దరు గుమ్మడుల మధ్యా పైవారూ, వారిని మించి సస్పెన్సు, దానిని మించి ట్విస్టు హెచ్చరించి పోతూ వుంటాయి.

డిసెంబర్ షూటింగ్ తో ఎనిమిది తొమ్మిది ఎడిటెడ్ రీల్సు తయారైనవి.

గుమ్మడి రెండు పాత్రలు ధరిస్తున్న రూపాలు చాలా భిన్నమైనవి. ద్విపాత్రాభినయంలో అది ఒక కొత్త విశేషమని తెలుస్తున్నది.

రామారావు పలువిధ పాత్రలు

ఎన్. టి. రామారావును ప్రేక్షకులు త్రివిధ భూమికలలో చూడబోతున్నారు.

బాహిటీవారి 'అడపడుచు'లో



సురేష్ కంబైన్స్‌వారి
"స్త్రీ జన్మ"లో
ఎన్. టి. రామారావు

అన్నగా నటిస్తున్నారు. చెల్లెలు కోసం, సంసారం కోసం అన్నపడే పాట్లు హృదయాలను ద్రవింపజేసేట్లు ఈ చిత్రం చిత్రిస్తుంది దర్శకుడు : కె. హేమాంబరధరరావు.

విఠలాచార్య డైరెక్టు చేస్తున్న "చిక్కడు దొరకడు"లో యుక్తి సంపన్నుడైన జానపద నాయకుని భూమిక ధరిస్తున్నారు.

కమలాకర కామేశ్వరరావు డైరెక్టు చేస్తున్న "శ్రీ కృష్ణావతారం"లో పెద్ద కృష్ణుడు భూమిక రామారావుకు కొట్టిన పిండే అని అనుకొనేవారు మళ్ళీ ఆలోచించుకోవలసి వుంటుంది.

మాష్టర్ హరికృష్ణను, "మిష్టర్ ఇండియా" ఆర్టా జనార్దనరావును నిర్మాత పుండరీకాక్షయ్య ఈ చిత్రం ద్వారా పరిచయం చేస్తున్నారు.



రవి ప్రొడక్షన్స్‌వారి
"గొప్పవారి గోత్రాలు"తో
కొత్తనాయిక ఇందిర


నాగస్వర జానపదం

నాగస్వరం ప్రధాన సంగీతాంశంగా వుండే లక్ష్మీప్రసాద్ వారి "నాగసుందరి కథ" షూటింగ్ సెప్టెంబరులో వాహినీలో ప్రారంభమౌతున్నది. పింగళి నాగేంద్రరావు కథ, సంభాషణలు సమకూర్చారు. దర్శకుడు సముద్రాల కామేశ్వరరావు. నిర్మాత సత్యం. [illegible] ఈశ్వరరావు సంగీత దర్శకుడు. కాంతారావు, కాంచన, చంద్రమోహన్, గీతాంజలి, ముక్కామల తారాగణంలో కలరు.

సూర్యాపేట కళోత్సవములు

అతి త్వరలోనే — సూర్యాపేటలో "ప్రకృతి నాటక కళా పరిషత్" అనే నూతన నాటక సంస్థ ప్రముఖ నటీనటులచే ప్రారంభోత్సవం జరుపుకొనున్నది.

నాటిక, పద్యనాటకాభినయం, లలిత సంగీతం — పోటీలలో పాల్గొనదలచినవారు : — ఎం. ఏ. రషీద్, ప్రెసిడెంట్ — ప్రకృతి నాటక కళా పరిషత్, సూర్యాపేట, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు వ్రాయవచ్చును.



రవి ప్రొడక్షన్స్ 'గొప్పవారి గోత్రాలు' లో
కొత్త జంట - శోభనరావు, రూపా ఇందిర

జీవితబంధం

నవరంగా ఫిలింస్ పతాకం క్రింద శ్రీ యం. గోపి దర్శకత్వంలో నిర్మించబడుతున్న 'జీవితబంధం' సాంఘిక చిత్రం యిప్పటికి 10 రీళ్ళ వరకు పూర్తయింది. ఆగస్టు 12 నుంచి 26వ తేదీవరకు గోల్డెన్ స్టూడియోలో ప్రత్యేకంగా వేయబడిన ఒక భవనం సెట్‌లో షూటింగులు జరిగాయి. అది ఆఖరి షెడ్యూలు. మం ద ర ం గా నిర్మించబడిన ఈ చిత్రంలో - జగ్గయ్య [illegible] నాగభూషణం, శోభన్ బాబు, కాంతారావు, కృష్ణకుమారి, రాజసులోచన, విజయలలిత, నెల్లూరు కాంతారావు, వాణిశ్రీ ప్రభృతులు నటించారు. [illegible] [illegible] సంగీతం: [illegible] ఫోటోగ్రఫీ: [illegible]
సంభాషణలు: [illegible] కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: యం. గోపి; నిర్మాత: ఎస్. [illegible] రంగం.

నవజ్యోతి ఫిలింస్ తృతీయ కానుక!

తెలుగు — 'అడుగు జాడలు' 'పరువు ప్రతిష్ఠలు' చిత్రాల ద్వారా ఆంధ్ర ప్రజానీకానికి సుపరిచితులైన నవజ్యోతి ఫిలింస్ వారు మరో చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది [illegible] దానికి [illegible] —నవజ్యోతి [illegible] [illegible] తొలిసారిగా [illegible] శ్రీ [illegible] సాంఘిక చిత్రాన్ని [illegible] [illegible] [illegible] [illegible]

అదీ ఇదీ

చలన చిత్ర నిర్మాణంలో ఒకప్పుడు అగ్రస్థానం అమెరికాది. ఆ తరువాత ఆ స్థానాన్ని జపాన్ కొట్టేసింది. ఇంకా తరవాత ఇండియా కొట్టేసింది.

ఇప్పుడు ఇండియా మళ్ళీ మూడో స్థానానికి దిగిపోయింది. అగ్రస్థానం జపాన్‌ది. తరవాత హాంగ్‌కాంగ్ వస్తుంది. ఆ తరవాత ఇండియా.

ఏమైనా, చాలాకాలంగా ఇండియా చలన చిత్రాల 'బిగ్ త్రీ' లో ఒకటి.

1966లో ఆదివారాలు మినహాయిస్తే రోజుకొకటి చొప్పున ఇండియాలో కథా చలనచిత్రాలు తయారయ్యాయి. అంటే సుమారు ఏ 313 చిత్రాలో తయారైనాయన్నమాట.

అంటే ఇంకా ముఖ్యమైన అనేక విషయాల్లో ఇండియా చాలా వెనకబడివున్నా, చలన చిత్ర నిర్మాణంలో మటుకు మంచి అభివృద్ధి సాధించిందన్నమాట.

జపాన్, హాంకాంగ్ లతో పోల్చితే ఇండియా చాలా పెద్ద దేశం—జనాభాలోను, విస్తీర్ణంలోను. భాషలు మాత్రం తక్కువా? మరి ఏ దేశంలోను లేనన్ని భాషలున్నాయి. అందుచేత అన్ని భాషలలోను చిత్రాలు నిర్మించి మూడో స్థానంలో వుండడం పెద్ద విశేషం కాకపోవచ్చు. జపాన్ చిన్న దేశమై వుండి, ఒకే భాష కలిగివుండి అన్నేసి చిత్రాలు తీస్తున్నదంటే విశేషమే.

పోతే, ప్రపంచ విస్తృతంగా మార్కెట్ కలిగిన అమెరికా నాలుగో స్థానానికి పోవడం ఒక విచిత్రం. అంతే కాదు. చలన చిత్ర నిర్మాణంలో మొదటి మూడు స్థానాలు ఆసియా దేశాలకు రావడం చెప్పుకోదగింది.

చలన చిత్రాల సంఖ్యలో ఇండియా సాధించిన అభివృద్ధి చలన చిత్రాల విశిష్టతలో కూడా సాధించి వుంటే ఇంకా బావుండేది. మనకంటె చాలా తక్కువ చిత్రాలు నిర్మించే ఫ్రాన్సు, ఇటలీ, స్వీడన్, రష్యా, పోలెండ్ చెకోస్లోవాకియా, కొన్ని లాటిన్ అమెరికన్ దేశాల చిత్రాలే ఇప్పటికీ ప్రపంచ చలన చిత్రోత్సవాలలో సంచలనం కలిగిస్తున్నాయి.

● ● ●

ఈ యోగ్య భారతీ సంస్కృతి మీద పాశ్చాత్య దేశాలలో మళ్ళీ మోజు పెరుగుతోంది. రవిశంకర్ సితార్ యూరప్, అమెరికాలను దాదాపు జయించేసింది. ఇంతకు ముందు చైనీస్, జాపనీస్ సంగీతాల మీద వుండే ఆసక్తి భారతీయ సంగీతం మీద పాశ్చాత్యులకు వుండేదికాదు. కాని, రవిశంకర్‌తో ఈ ఆసక్తి అంతా భారతీయ సంగీతం మీదికి తిరిగింది. అపారంగా కీర్తిని, ధనాన్ని సంపాదిస్తున్న బీటిల్స్ గాయకులు సితార్ దీక్ష పుచ్చుకున్నారు. తమ వాద్యాలలో సితార్‌ను చేర్చుకున్నారు. దాన్ని నేర్చుకుంటున్నారు.

ఒక అయిదారేళ్ళ నుంచి బీటిల్స్ సంగీతం యూరప్, అమెరికాలను ఊపేస్తోంది. సంగీతమే కాదు, బీటిల్స్ ఏది చేస్తే అది యూరప్, అమెరికాలలో మర్నాటికి ఒక ఫ్యాషనై పోతోంది. ముఖ్యంగా వాళ్ళలాగ జుట్టు పెంచటం, వాళ్ళు ధరించిన దుస్తుల్లాంటివి ధరించటం, వాళ్ళ నడక, నవ్వు, మాట, వాళ్ళ ఆలోచనలు, వాళ్ళు చదివే పుస్తకాలు—ఒకటేమిటి వాళ్ళ జీవిత విధానమే పాశ్చాత్య యువతీ యువకుల జీవిత విధానమై కూర్చుంది.

ఇప్పుడు బీటిల్స్ భారతీయ సంగీతం, సంస్కృతి జీవిత విధానం వేదాంతంలాగ ఆసక్తి చూపిస్తుంటే అవే పాశ్చాత్యులకు కూడా ఆసక్తి కలిగిస్తున్నాయట. మన లాల్చీ, పైజామాలు, చీరలు, మన వస్త్రాల డిజైనులు ఆ దేశాలలో పాపులర్ అవుతున్నాయట.

ఈమధ్య మహా ఋషి మహేష్ యోగి అనే ఆయనను బీటిల్స్ తమ గురువుగా స్వీకరించారు. ఈ మహా ఋషికి హృషీకేశంలో ఒక బ్రహ్మాండమైన ఆశ్రమం వుంది. ఆయన పన్నెండేళ్ళపాటు ఘోరంగా తపస్సుచేసి దైవ సాక్షాత్కారానికి దగ్గిరదారి కనిపెట్టాడట. ఆయన లాగ మనం పన్నెండేళ్ళు కాదు ఏడాదికూడా తపస్సు చేయనక్కర లేదు. ఆయనదగ్గిర ఉపదేశం పొంది, ధ్యానానికి కూర్చుంటే కొద్ది సేపట్లో సమాధిలోకి వెళ్ళిపోయి, దైవదర్శనం చేసుకుని చక్కా రావచ్చు. ఉపదేశానికి మాత్రం ఏదో కొంత ఫీజు పుచ్చుకుంటారట.


బీటిల్స్ యువకులు నలుగురూ మహా ఋషి వద్ద ఉపదేశంపొంది ధ్యాన సమాధిలోకి వెళ్ళిపోయారు. దైవదర్శనం పొందారో లేదోగాని, ధ్యానంవల్ల చాలా ఉపయోగాలున్నాయని, మారిజువానా, హెరాయిన్ లాంటి ఔషధాలు, విషపానీయాలు అవసరం లేకుండా [illegible]

శాంతి పొందడానికి ధ్యానం అంత మహత్తర వస్తువు లేదని సర్టిఫికెట్ ఇచ్చారు. మహర్షి ప్రస్తుతం లండన్‌లో భారతీయ ఆధ్యాత్మిక జ్యోతిని ప్రకాశింప చేస్తున్నారు. త్వరలో ఆయన హృషీకేశం తిరిగి వచ్చి మళ్ళీ దీర్ఘ సమాధిలోకి వెళ్ళిపోతారట.

ముద్దులు - హద్దులు

వెండి తెరపై ముద్దుల్ని అనుమతించ వచ్చునా, లేదా?

మన చలన చిత్ర రంగానికి,



సమాచార శాఖమంత్రి కె. కె. షా గారికి మధ్య ఇదో సమస్య అయిపోయింది.

దేశంలో ఇంకా పెద్ద సమస్యలు చాలా వున్నాయి. ఒక పక్క చైనా, పాకిస్తాన్‌ల సమస్య, ఇంకో పక్క అతివృష్టి, అనావృష్టి, ఆహారం కొరత, నిరుద్యోగం, జనాభా పెరుగుదల, బోధన భాషల సమస్య -ఇంకా సవాలక్ష సమస్యలున్నాయి. కాని, చలన చిత్ర రంగంలోని వారి దృష్టి వెండి తెరపై ముద్దుల సమస్య మీదికిపోయింది. కె. కె. షా గారు ఈ సమస్య మీద సెమినార్ జరిపిస్తామని వాగ్దానం చేశారు.

ఇతర దేశాలనుంచి వచ్చే సినిమాలలో ముద్దుల్ని అనుమతించినప్పుడు మన చిత్రాల్లో ఎందుకు అనుమతించరాదు? వాటివల్ల చెడిపోని ప్రజలు వీటివల్ల చెడిపోతారా? ఇంగ్లీషు ముద్దులకి, ఇండియన్ ముద్దులకి తేడా ఏమిటి? మన చిత్రాల్లో ముద్దులు లేకపోవడం అసహజంగా వుండడం లేదా?

ఇవి మన నిర్మాతలు అడుగుతున్న ప్రశ్నలు. కాని, బహిరంగంగా ముద్దుపెట్టుకోవడం మన సంప్రదాయాలకి విరుద్ధమని, ప్రేక్షకులలో అవి కామ ప్రవృత్తిని ప్రకోపింప జేస్తాయని ప్రభుత్వం వారి సమాధానం.

అయితే ఒక విషయం ఆలోచించాలి. ముద్దులు లేని లోటు ఇండియన్ చిత్రాల్లో ఏ మాత్రం కనబడకుండా మన నిర్మాతలు ఇంతకాలంగా జాగ్రత్త పడుతూనే వున్నారు. అధర చుంబనం మినహాయించి, కంఠసీమ, గండసీమ, భుజ, హస్త చుంబనాలను మనం చూస్తూనే వున్నాము. ఎంత గాఢ చుంబనమైనా కలిగించలేని ఉద్రేకాన్ని కలిగించే విధంగా అవయవ ప్రదర్శనం, ఆలింగనాలు, హావభావ విలాస వీక్షణాలు, రెండేసి మూడేసి అర్థాలు కల సంభాషణలు, పాటలు, పూర్వపు ప్రబంధ వర్ణనలను తలదన్నే శృంగార సన్నివేశాలు, ఎడనెడ లెస్బియానిజమ్‌ను తలపించే దృశ్యాలు కూడా మనకు భారతీయ చిత్రాల్లో తటస్థపడుతూనే వున్నాయి.

వీటిని సెన్సార్లు ఏమీ చేయలేక గుడ్లప్పగించి అనుమతిస్తూనే వున్నారు. అయినప్పుడు కేవలం అధర చుంబనాలను అనుమతిస్తే రాగల అదనపు నష్టం ఏమీ లేకపోవచ్చు.

కాని, ఇంకో విషయం ఆలోచించాలి. అధర చుంబనాలు లేనంత మాత్రంలో మన సినిమాలు వాస్తవానికి దూరమై పోతున్నాయన్న ఫిర్యాదులో అర్థంలేదు. మన సినిమాలు అవాస్తవికంగా, అసహజంగా తయారు కావడానికి కారణాలు వేరే వున్నాయి. చుంబనాలను పెట్టినందువల్ల మన సినిమాల స్థాయి అమాంతంగా పెరిగిపోదు.

ఒకవేళ కేంద్ర ప్రభుత్వం చిత్ర నిర్మాతల ముద్దు తీర్చితే, చుంబన సన్నివేశాలను పరిమితంగా, కథకు, పాత్రలకు నిక్కచ్చిగా అవసరమైన చోట్లనే వాడుకుంటూ, కేవలం ప్రేక్షకుల్ని ఉద్రేకపరచే ఉద్దేశంతో కాక, కళాదృష్టితో ఉపయోగిస్తారని గ్యారంటీ వుందా?

ఇంతేకాదు — ఇప్పుడు సినిమా కథల్లో పెళ్ళి కాని యువతీ యువకుల మధ్య శృంగార సన్నివేశాల్ని బరితెగించి మనవాళ్ళు చిత్రిస్తున్నారు. చాలా సినిమాలు పెళ్ళితో ఆఖరవుతున్నాయి. విషాదాంత చిత్రాలకంటె వివాహాంత చిత్రాలెక్కువ. (నాటికి నేటికి తేడా లేదని మన నిర్మాతల అభిప్రాయం కావచ్చు.) అయినప్పుడు పెళ్ళి

[illegible]

[illegible]

— రాజేంద్ర



Edited and Published by V. V. Raghavaiah
and Printed by him at Jyothi Printers
Congressoffice Road, Governorpet, Vijayawada-2.


లలితాశివజ్యోతి
హాస్యం
దర్శకుడు
కరరెడ్డి M.A.B.L., * వేదాంతం రాఘవయ్య